RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:213 | హైదరాబాద్, బుధవారం, 26 ఫిబ్రవరి 2025 | పేజీలు: 12 వెల: 1.00

## తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం: సీఎం రేవంత్ రెడ్డి..





హైదరాబాద్: ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్త్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా–2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.."రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం.

దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్షరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. ప్రపంచం నలుమూలాల నుంచీ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని సీ పోర్టుకు అనుసంధానించేందుకు ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం.

బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్‌లో ఆమ్జెన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు అన్నింటినీ ఆహ్వానిస్తున్నాం. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికలోనూ తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలోనూ రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ఆశిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి.

%జర్మన్ కంపెనీ మిల్టెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదిక పైనుంచి మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాం. 25 సంవత్సరాల్లో ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా హైదరాబాద్ పేరు నిలుపుకుంది. గతేడాది ఏఐ హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాం. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖుల గొప్ప మనస్సుకు అభినందనలు. మీరందరూ తెలంగాణను అనువైన వేదికగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నా. జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్ పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని" చెప్పారు.

## ఎల్ఆర్ఎస్ ఆదాయం.. 500 కోట్లు

హైదరాబాద్ సిటీ: లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్)లో భాగంగా ప్లాట్ల క్రమబద్ధీకరణకు పురపాలక శాఖ సవరణ మార్గదర్శకాలు విడుదల చేసిన నేపథ్యంలో దరఖాస్తుల పరిశీలనపై జీహెచ్ఎంసీ దృష్టి సారించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం దరఖాస్తుల పరిశీలనను ముమ్మరం చేయాలని అధికారులు భావిస్తున్నారు. జీహెచ్ఎంసీకి 1,06,920 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 40వేల దరఖాస్తులను ఇప్పటి వరకు పరిశీలించగా, 3 వేల వరకు తిరస్కరించారు.

28 వేల మంది దరఖాస్తుదారులకు మరిన్ని ధ్రువపత్రాలు సమర్పించాలని(షార్ట్ ఫాల్), కొంత మందికి రుసుము చెల్లించాలని సందేశం పంపారు. వాటి ద్వారా సంస్థకు సుమారు రూ.450 కోట్ల నుంచి రూ.500 కోట్ల మేర ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఇది ఎంతో ఉపశమనంగా ఉంటుందని రెవెన్యూ విభాగం వర్గాలు చెబుతున్నాయి. సవరణ మార్గదర్శకాల ప్రకారం చెరువులు, కుంటల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, ప్రభుత్వ స్థలాల పక్కనున్న లే అవుట్/ప్లాట్ల విషయంలో క్షేత్రస్థాయి పరిశీలన అనంతరమే నిర్ణయం తీసుకోనున్నారు.




సర్వే నంబర్ల ఆధారంగా లే అవుట్/ప్లాట్ ఎక్కడున్నది గుర్తించి.. ఆ వివరాలు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్(సీజీజీ)కుపంపుతారు. అక్కడి నుంచి ఇరిగేషన్, రెవెన్యూ విభాగాలకు దరఖాస్తులు వెళ్తాయి. ఆయా విభాగాల అధికారుల సిఫారసు ఆధారంగా దరఖాస్తులను మునిసిపల్/ పంచాయతీరాజ్ విభాగాలు ప్రాసెస్ చేస్తాయి. ఆ రెండు కేటగిరీల్లో లేని భూములకు సంబంధించి ఆటోమేటిక్‌గా ఫీజు జనరేట్ అయి దరఖాస్తుదారుడికి సందేశం వెళ్తుంది. మార్చి 31వ తేదీలోపు 25 శాతం రాయితీతో రుసుము చెల్లించే అవకాశముంది. క్షేత్రస్థాయిలో యంత్రాంగం పరిశీలించిన అనంతరం క్రమబద్ధీకరణకు సంబంధించి ఫైనల్ ప్రొసిడింగ్స్ ఇవ్వనున్నారు. దరఖాస్తు తిరస్కరించిన పక్షంలో చెల్లించిన మొత్తం రుసుములో 10 శాతం మినహాయించుకొని, మిగతాది దరఖాస్తుదారుడి బ్యాంకు ఖాతాలో తిరిగి జమ చేస్తారు.

## 35 సార్లు ఢిల్లీ వెళ్లినా మంత్రివర్గ విస్తరణ చేయలేకపోయారు: కేటీఆర్

%హైదరాబాద్: అధికార పార్టీని వదిలిపెట్టి ప్రతిపక్ష పార్టీలో.. హస్తం నేతలు, కార్యకర్తలు చేరుతున్నారంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన నేతలు, కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గులాబీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గడచిన 48 గంటల్లో రాష్ట్రంలో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రాష్ట్రంలో వ్యవసాయ అత్యవసర పరిస్థితి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఎస్ఎల్‌బీసీ వద్ద ప్రమాదం జరిగి ఎనిమిది మంది కార్మికులు సొరంగంలో చిక్కుకున్నారని, రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితులు ఉంటే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని, గాల్లో చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు 35 సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి చేసిందేమిటి.. తాజాగా 36వ సారి వెళ్లి చేసేదేమిటని ప్రశ్నించారు. కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి, సంక్షేమ శాఖ మంత్రి లేరని ఆక్షేపించారు. భారాసకు ఓటు ఎందుకు వేయలేదా అని ప్రజలు ఇప్పుడు బాధ పడుతున్నారన్న కేటీఆర్... రేవంత్ రెడ్డిని చూసిన తర్వాతే కేసీఆర్ విలువ తెలుస్తోందని అన్నారు.




## : 2 రోజుల్లోనే రూ. 30,77,000 కోట్ల పెట్టుబడులు.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు

భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మారుస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో 2 రోజుల పాటు జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ చివరి రోజైన నేడు అమిత్ షా హాజరైన క్రమంలో పేర్కొన్నారు. ఒకప్పుడు మధ్యప్రదేశ్‌ను అనారోగ్య రాష్ట్రాలలో ఒకటిగా లెక్కించారన్న ఆయన, ఇప్పుడు విద్యుత్, రోడ్లు, నీటి పరంగా ఎంపీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. దీంతోపాటు రాష్ట్రంలో గనులు, ఖనిజాలు కూడా సమృద్ధిగా ఉన్నాయన్నారు. గత 20 ఏళ్లలో 5 లక్షల కిలోమీటర్ల రోడ్లు నిర్మించబడ్డాయని, రాష్ట్రం 25 శాతం పత్తిని కూడా ఉత్పత్తి చేస్తుందన్నారు. దీంతో మధ్యప్రదేశ్ దేశానికి పత్తి రాజధానిగా మారిందన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలు.. సీతక్క మాస్ వార్నింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 25: బీజేపీ టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ (చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా



ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు యువకులకు జవాబు చెప్పుకోక మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు.

"సూటిగా బండి సంజయ్‌ను అడుగుతున్నా... పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎంత ఉపాధి కల్పించారు? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ... దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18% జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారు. బండి సంజయ్.. పాకిస్తాన్‌తో పోల్చి భారతదేశం గొప్పతనాన్ని తగ్గించొద్దు. పాకిస్తాన్‌తో పోల్చి దేశాన్ని కించపరచడం తప్ప మీరు దేశానికి చేసింది లేదు. దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన ఎన్నికల్లోకి రండి" అంటూ సవాల్ విసిరారు.

ట్రైబల్ యూనివర్సిటీ పనులు కూడా మొదలుపెట్టలేనీ అసమర్థ కేంద్ర ప్రభుత్వం అంటూ విమర్శించారు. బండి సంజయ్‌కు చెప్పుకోవడానికి ఏం లేదని.. మాట్లాడడానికి రెండు మాటలు రావన్నారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేయాలనుకుంటే.. భారత సరిహద్దుల్లో ఉన్న సైనికుల మాదిరిగా యుద్ధంలో పాల్గొనాలని ఉచిత సలహా ఇచ్చారు. ఆకలి చావులు అంతర్గత సమస్యలతో దివాలా తీసిన పాకిస్తాన్‌తో పోల్చి.. దేశాన్ని అవమానపర్చవద్దన్నారు. పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని బండి సంజయ్ తగ్గిస్తున్నారని.. దేశ గౌరవాన్ని తగ్గిస్తున్న బండి సంజయ్‌ను బీజేపీ పెద్దలు నియంత్రించాలని డిమాండ్ చేశారు.

"భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన భారతీయులంతా నా సోదరులే అన్న మీరు భారత రాజ్యాంగాన్ని కాపాడతానని చెప్పిన మీరు.. అధికారం కోసం విద్వేష ప్రసంగాల అవసరమా. మీరు చేసింది శూన్యం. పట్టభద్రులారా ఆలోచించండి విద్యా వేత్త నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి. సంవత్సరకాలంలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నరేందర్ రెడ్డిని గెలిపించి పనిచేసే ప్రభుత్వాన్ని సపోర్ట్ చేయండి. భావోద్వేగాలతో రాజకీయాలు చేసే బండి సంజయ్‌కు, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పండి'' అంటూ పిలుపునిచ్చారుయువతను మత కొట్లాట వైపు మళ్లించి కేసులు నమోదు చేయించడమే బీజేపీ రాజకీయం చేస్తోందన్నారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## మళ్లీ తెరపైకి త్రిభాషా సూత్రం.. ఉద్యమం

కేంద్ర ప్రభుత్వం బలవంతంగా త్రిభాషా సూత్రం కింద హిందీ భాషను అమలులోకి తీసుకురావాలన్న ప్రయత్నాలను దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడులో అమలు చేయడానికి ప్రయత్నించడాన్ని మొదటినుంచి ఆ రాష్ట్రం వ్యతిరేకిస్తున్న చరిత్ర ఉంది. హిందీ వ్యతిరేక ఉద్యమాల్లో ఎందరో ప్రాణాలు కోల్పోయారు. కొన్ని వేలమంది అరెస్టు అయ్యారు. ఇప్పుడు మళ్లీ ఈ వివాదం తెరపైకి వచ్చింది. హిందీని అంగీకరించే రాష్ట్రాలు తమ మాతృభాషను కోల్పోతాయని, అవసరమైతే తమ రాష్ట్రం భాషా యుద్ధానికి సిద్ధంగా ఉందని తమిళనాడు డిఎంకె ప్రభుత్వం స్పష్టం చేయడం కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వివాదం రాజుకుంటోంది. జాతీయ విద్యా విధానాన్ని పూర్తిగా స్వీకరించకపోతే, ప్రస్తుతం అమలవుతున్న సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఎ) కింద రాష్ట్రానికి దాదాపు రూ. 2400 కోట్ల నిధులు కేటాయించడం కుదరదని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెగేసి చెప్పడం మళ్లీ హిందీ వ్యతిరేక ఉద్యమానికి సన్నాహాలు ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తీవ్రంగా స్పందించి కేంద్ర ప్రభుత్వానికి ఘాటుగా సమాధానం ఇచ్చారు.ఇది మీ సొంతడబ్బు కాదని, పన్నుల వికేంద్రీకరణనుండి తమ రాష్ట్రానికి రావలసిన డబ్బు వాటా మాత్రమే డిమాండ్ చేస్తున్నామని ఎత్తిచూపారు. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ మీరు (బిజెపి) మమ్మల్ని బెదిరించాలని అనుకుంటే అది తమిళనాడులో ఎప్పటికీ జరగదు" అని చెన్నైలో డిఎంకె సారథ్యంలో జరిగిన నిరసన ర్యాలీలో స్టాలిన్ హెచ్చరించారు. ఇది ద్రావిడ భూమి, పెరియార్ భూమి? అని బిజెపికి గుర్తు చేస్తూ.. గతసారి మీరు తమిళ ప్రజల హక్కులను హరించడానికి ప్రయత్నించినప్పుడు వారు 'గోబ్యాక్ మోడీ' అని ఉద్యమించారు. మీరు మళ్లీ ప్రయత్నిస్తే ఈసారి 'గో అవుట్ మోడీ' అన్న నిరసనలతో మిమ్మల్ని వెనక్కు పంపడానికి భారీ ఎత్తున ఆందోళన లేవడం తథ్యం' అని హెచ్చరించారు. ఉదయనిధి స్టాలిన్ హిందీని అంగీకరించడంపై ఎదురయ్యే అనర్థాలను తెలియజేస్తూ అనేక రాష్ట్రాలు తమ మాతృభాషలను కోల్పోతున్నాయని ఉదాహరణగా భోజ్‌పురి, బీహార్, హర్యానీ భాషలు హిందీ చొరబాటుతో దాదాపు అంతరించాయని వివరించారు.త్రిభాషా సూత్రంపై దక్షిణాది రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య చాలా కాలంగా వివాదం ఉంటోంది. ఐదేళ్ల క్రితం కేంద్రం కొత్త విద్యావిధానాన్ని ప్రకటించింది. అప్పటినుంచి ఈ వివాదం మరింత వైరుధ్యంగా పెరిగింది. ఈ కొత్త విద్యావిధానం కింద విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలను నేర్చుకోవలసి వస్తుంది. వీటిలో హిందీ ఒకటి. గత వారం వారణాసిలో కేంద్ర విద్యామంత్రి ప్రధాన్ తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రత్యేకించి రాజకీయ ప్రయోజనాల కారణంగా ఈ విధానాన్ని అంగీకరించడం లేదని ఆరోపించారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని హిందీభాష చిచ్చును రగిలించి తమిళనాడును రాజకీయంగా చీలికలు తెచ్చి తమ పబ్బం గడుపుకోవాలన్నది బిజెపి ఎత్తుగడ. చారిత్రకంగా చూస్తే తమిళ ఓటర్లు బిజెపికి దూరంగానే ఉంటున్నారు. 2016లో మొత్తం 234 సీట్లలో బిజెపి పోటీచేసినా ఒక్కస్థానం కూడా దక్కలేదు. 2021లో కేవలం 20 స్థానాల్లో మాత్రమే పోటీ చేసినా, నాలుగు మాత్రమే గెల్చుకుంది. లోక్‌సభ ఎన్నికల రికార్డు చూసినా అధ్వానమే. 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా సున్నాయే వచ్చింది.తమిళనాడు చారిత్రాత్మకంగా 'ద్విభాషా' విధానాన్ని కలిగి ఉంది. అంటే తమిళం, ఆంగ్ల భాషలను బోధిస్తుంది. 20వ శతాబ్దం ప్రారంభం నుంచి దక్షిణ భారత రాష్ట్రం తమిళనాడులో (గతంలో మద్రాస్ రాష్ట్రం, మద్రాస్ ప్రెసెడెన్సీలో భాగం) హిందీ వ్యతిరేక ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. 1937లో సి. రాజగోపాలాచారి నేతృత్వంలోని మొదటి భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సి) ప్రభుత్వం మద్రాస్ ప్రెసిడెన్సీ పాఠశాలల్లో హిందీబోధన తప్పనిసరి చేయాలని ప్రయత్నించింది. దీనికి పెరియార్ ఇవి రామస్వామి, సోమసుందర భారతీయార్, ప్రతిపక్ష జస్టిస్ పార్టీనుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మూడేళ్ల పాటు సాగిన ఉద్యమాలలో 1198 మంది అరెస్టు కాగా, ఇద్దరు మరణించారు. 1940లో తప్పనిసరి హిందీ విద్యాబోధనను ఉపసంహరించుకున్నారు. దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, 1950 జనవరి 25న కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత అనేక హిందీయేతర రాష్ట్రాలు హిందీని ఏకైక అధికార భాష గా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించాయి.అప్పటి మద్రాస్ రాష్ట్రంలో డిఎంకె (ద్రవిడ మున్నేట్ర కజగం) నేతృత్వంలో హిందీ వ్యతిరేక ఉద్యమం సాగింది. 1965 జనవరిలో విద్యార్థుల మద్దతుతో హిందీ వ్యతిరేక ఉద్యమం హింసాత్మక సంఘటనలతో రెండు నెలల పాటు సాగింది. పారా మిలిటరీ ప్రమేయంతో ఇద్దరు పోలీసులతో సహా 70 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి హిందీయేతర రాష్ట్రాలు కోరుకున్నంత కాలం ఇంగ్లీష్ అధికారిక భాషగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. దీంతో అల్లర్లు, విద్యార్థుల ఆందోళనలు సద్దు మణిగాయి. 1967లో ఇందిరా గాంధీ ప్రభుత్వం అధికారిక భాషల చట్టాన్ని సవరించింది. ద్విభాషా విధానాన్ని నిర్ధారించింది. 1968, 1986లో కూడా హిందీ వ్యతిరేక ఉద్యమాలు జరిగాయి. హిందీ భాష తప్పనిసరి అని కేంద్ర ప్రకటిస్తున్నప్పుడెల్లా దాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడులో ఉద్యమాలు సాగుతుండడం పరిపాటి అవుతోంది. దీనిపై లేనిపోని రాద్ధాంతాలకు పోకుండా దక్షిణాది రాష్ట్రాల అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం ఫెడరల్ స్ఫూర్తిని గౌరవించినట్టు అవుతుంది.

# పార్టీకి జీవీరెడ్డి షాక్...

విజయవాడ, ఫిబ్రవరి 25,

తెలుగుదేశం పార్టీ యువనేత, ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఫైబర్ నెట్ చైర్మన్ పదవికి కూడా రాజీనామా చేశారు. ఈ విషయాన్ని తన సోషల్ మీడియా హ్యాండిల్ లో ప్రకటించారు. తాను ఇక ఏ రాజకీయ పార్టీలో చేరబోనని లాయర్ గా తన వృత్తిని కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు. నెట్ చైర్మన్ గా ఆయన కొద్ది కాలం కిందటే బాధ్యతలు తీసుకున్నారు. అప్పటి నుంచి ఆయన ఫైబర్ నెట్ లో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను బయటకు తీసేందుకు ప్రయత్నించారు. రామ్ గోపాల్ వర్మకు పెద్ద ఎత్తున డబ్బులు చెల్లించిన వైనాన్ని జీవీ రెడ్డి బయట పెట్టి ఆయనకు నోటీసులు జారీ చేశారు. పదిహేను రోజుల్లోగా డబ్బులు చెల్లించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆ మధ్య 410 మంది ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లుగా కూడా ప్రకటించారు.వారం రోజుల కిందట ఆయన ప్రెస్ మీట్ పెట్టి నేరుగా ఫైబర్‌నెట్ ఎండీ, ఐఏఎస్ దినేష్ పై ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలను బయటకు రాకుండా కాపాడుతున్నారని మండిపడ్డారు. 410 మంది ఉద్యోగుల్ని తీసేయమని చెప్పినా ఇంకా జీతాలిస్తున్నారని.. ఆ డబ్బుల్ని దినేష్ దగ్గర నుంచి వసూలు చేయాలన్నారు. దినేష్ పేషీలో పని చేస్తున్న ముగ్గురు అధికారుల్ని విధుల్నించి తొలగిస్తున్నట్లుగా ప్రకటించారు. ఫైబర్ నెట్ ను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు.జీవీ రెడ్డి చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఆయన చేసిన ఆరోపణలపై ఐఏఎస్ అధికారుల సంఘం కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లింది. దీంతో సంబంధిత శాఖకు మంత్రి అయిన బీసీ జనార్ధన్ రెడ్డి ఈ వ్యవహారంపై అటు ఫైబర్ నెట్ ఎండీ దినేష్ తో పాటు ఇటు ఆరోపణలు చేసిన ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డిని పిలిచి మాట్లాడారు. జీవీ రెడ్డి చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని అడిగినట్లుగా తెలుస్తోంది. ఆయన తన వద్ద ఉన్న సమాచారం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఇంతలో ఏమయిందో కానీ.. జీవీ రెడ్డి హఠాత్తుగా రాజీనామా చేశారు. గతంలో వైసీపీలో పని చేసిన జీవీరెడ్డి అక్కడ సరైన గౌరవం లభించకపోవడంతో టీడీపీలో చేరారు. ఆయనకు మంచి వాగ్దాటి ఉండటంతో అధికార ప్రతినిది హోదా ఇచ్చారు. టీవీ చర్చల్లో ధాటిగా టీడీపీని సమర్థించేవారు. వైసీపీ తీరును ఎండగట్టే వారు. జీవీ రెడ్డి వ్యవహారంపై టీడీపీ క్యాడర్ లో సానుభూతి ఉంది. ఆయనకు మద్దతుగా టీడీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

దినేష్ రెడ్డి బదిలీ

టీడీపీకి జీవీ రెడ్డి రాజీనామా చేయడంతో ప్రభుత్వం స్పందించింది. వెంటనే ఏపీ ఫైబర్ నెట్ ఎండీని దినేష్‌ను బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు ఐఏఎస్ దినేష్ ఫైబర్ నెంట్ ఎండీతో పాటు ఆర్టీజీఎస్, గ్యాస్, డ్రోన్ కార్పొరేషన్ల బాధ్యతలు కూడా చూస్తున్నారు. అన్ని బాధ్యతల నుంచి ఆయనను ప్రభుత్వం తప్పించింది. జీఏడీకి రిపోర్టు చేయమని ఆదేశించింది. అంటే ఆయనకు పోస్టింగ్ లేదని అర్థం . .గ్రూప్2 వివాదం తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో మరో వివాదం చెలరేగింది. ఫైబర్ నెట్‌లో జరుగుతున్న లుకలుకలు తారా స్థాయికి చేరాయి. ఏపీ ఫైబర్ నెట్‌లో ఉన్న ఉన్నతాధికారులు మాట వినడం లేదని ఆ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి ఆరోపించారు. నాడు టీడీపీని, కూటమి పార్టీలను తిట్టిన వారందరికీ నేడు కూడా జీతాలు ఇస్తున్నారని వాపోయారు. అలాంటి వారిని కొనసాగించడం వెనుక ఉద్దేశం ఏంటని ప్రశ్నించారు. నాడు వైసీపీలో పెత్తనం చెలాయించిన వారే ఇప్పుడు కూడా సంస్థలో ఉన్నత స్థాయిలో ఉన్నందునే ఇలాంటివి జరుగుతున్నాయని ఆయన ఓపెన్ గాని చెప్పారు. ప్రెస్‌మీట్ పెట్టి ఇలా ఓపెన్‌గా అధికారులను తిట్టడం వైరల్‌గా మారింది. దీనికి టీడీపీ కార్యకర్తలు కూడా వంత పాడారు. అయితే ప్రభుత్వ పెద్దలు దీని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఈ వివాదంలో అసలేం జరిగిందో కానీ.. మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. జీవీరెడ్డితో రాజీనామా చేయించడంతో ఆయన పార్టీ కి కూడా రాజీనామా చేశారు. ఫైబర్ నెట్ వ్యవహారం మొదటి నుంచి వివాదాస్పదంగా ఉంది. జీవీ రెడ్డి చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత పలు అక్రమాలను వెలుగులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించారు. వైసీపీ హయాంలో చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టించేందుకు చేసిన ప్రయత్నాలకు సంబంధించి ఫైళ్లను కూడా బయటకు తీసి.. పలు ఆరోపణలు చేశారు. అయితే ఎక్కడ గ్యాప్ వచ్చిందో కానీ.. దినేష్ కుమార్ తో ఆయనకు సరిపడలేదు. దాంతో వివాదం ప్రారంభమయింది.

## విద్యుత్ షాక్ తో నలుగురు మృతి

గుంటూరు

పెదకాకాని కాళీ గార్డెన్స్ లోని గోశాల సంపులో ప్రమాదం జరిగింది.పూడికతీత పనుల్లో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి నలుగురు మృతి చెందారు.

పెదకాకాని లోని శ్రీ కాళీ వనాశ్రమ గోశాల వద్ద దారుణం జరిగింది.గోశాల సంపులో పూడికతీత పనుల్లో పాల్గొన్న ముగ్గురు కూలీలు,ఒక రైతు విద్యుత్ షాక్ తో మృతి చెందారు.ఈ సంఘటనతో మృతుల కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించటం స్తానికులను కదిలించింది.ఘటనాస్తలానికి చేరుకుని ఎస్పీ సతీష్ కుమార్ విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గోశాలలోని సంపును క్లీన్ చేయటం అనేది రెగ్యులర్గా జరుగుతుందని తెలిపారు.కానీ మోటారు రిపేరు రావటంతో సంపులోకి దిగిన యువకుడికి షాక్ తగలటంతో ఒకరిని కాపాడేందుకు ఒక్కొక్కరుగా షాక్ తగిలి చనిపోయారని వివరించారు.ఈ మృతుల్లో ముగ్గురు తెనాలికి చెందిన వారని,ఒకరు సత్తెనపల్లి కి చెందిన వ్యక్తని తెలిపారు.

# చకచకా అమరావతి పనులు

విజయవాడ, ఫిబ్రవరి 25



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మార్చి 15వ తేదీ నుంచి అమరావతి పనులు ప్రారంభం కానున్నాయి. అమరావతిలో వివిధ రకాల పనులు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా పనుల్లో జాప్యమైంది. ఎన్నికల సంఘం ఆదేశాలతో టెండర్ల ఖరారులో ఆలస్యం జరిగింది. తాజాగా టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా టెండర్లను ఖరారు చేయెుద్దని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించి ఇప్పటి వరకు 62 పనులకు అధికారులు టెండర్లు పిలిచారు. రూ.42 వేల కోట్ల విలువైన పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. త్వరలోనే మరో 11 పనులకు కూడా టెండర్లు పిలవనున్నట్లు సమాచారం. టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వటంతో త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. మార్చి 15 నుంచి అమరావతిలో పనులు ప్రారంభం కానుండగా.. ఏప్రిల్ నుంచి జోరందుకోనున్నాయి. ఏప్రిల్ మొదటి వారం నుంచి 30 వేల మంది కార్మికులతో అమరావతిలో పనులు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. జంగిల్ క్లియరెన్స్ పనులు కూడా ఇప్పటికే పూర్తి అయిన నేపథ్యంలో నిర్మాణ పనులు వేగంగా జరుగుతాయని అధికారులు చెప్తున్నారు.మరోవైపు తెలుగుదేశం పార్టీ 2014-19 మధ్యన అధికారంలో ఉన్న సమయంలో రాజధాని అమరావతిలో ఎన్ఆర్‌టీ ఐకానిక్ భవనం నిర్మాణం తలపెట్టిన సంగతి తెలిసిందే. అప్పట్లోనే దీనికి శంకుస్థాపన జరిగింది. అయితే 2019 ఎన్నికల్లో గెలిచి వైసీపీ అధికారంలోకి రావటంతో ఎన్ఆర్‌టీ ఐకానిక్ భవనం నిర్మాణం అటకెక్కింది. ప్రస్తుతం కూటమి సర్కారు అధికారంలోకి రావటంతో ఎన్ఆర్‌టీ ఐకాన్ భవనం నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం నిర్మాణ కమిటీని నియమించింది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ సీఈవో మెంబర్ కన్వీనర్‌గా, టర్నర్ ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ నుంచి ఒక సాంకేతిక సభ్యుడు, ఐదుగురు సభ్యులు ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు

## ఏనుగుల దాడిలో ఐదుగురు మృతి మరో ఇద్దరి పరిస్థితి విషమం

### గుండాల కోనలో ఏనుగుల బీభత్సం

అన్నమయ్య ఫిబ్రవరి 25,

అన్నమయ్య జిల్లాలో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. ఓబులవారిపల్లె మండలం గుండాలకోన అటవీ ప్రాంతంలో భక్తులపై ఏడుగులు దాడి చేశాయి. ఈ దాడిలో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా పలువురు భక్తులు శేషాచలం అడవుల గుండా తలకోనకు నడిచివెళ్తున్నారు. అయితే అటుగా వచ్చిన ఏనుగుల గుంపు భక్తుల చూసి రెచ్చిపోయింది. భక్తులపైకి దూసుకెళ్లేందుకు ఏనుగులు ప్రయత్నించగా వారంతా వాటిని భయపెట్టేందుకు గట్టిగట్టిగా కేకలు వేశారు. అయినప్పటికీ వారందరినీ చుట్టుముట్టేందుకు యత్నించాయి. దీంతో భక్తులంతా పరుగులు పెట్టారు. అయినా వదిలిపెట్టకుండా వెంటపడి మరీ దాడి చేసి నలుగురిని చంపేశాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అటవీశాఖ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను రైల్వేకోడూరు ఆస్పత్రికి తరలించగా.. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తీసుకెళ్లారు. అందులో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. మృతుల్లో ఇద్దరిని కన్నెగుంట ఎస్టీ కాలనీకి చెందిన మణెమ్మ, చెంగల్ రాయుడుగా పోలీసులు గుర్తించారు. మరో ఇద్దరి వివరాలు తెలియాలి

# మార్చి నెల టెన్షన్...

విజయవాడ ఫిబ్రవరి 25,

మార్చి నెల ఇంకో నాలుగు రోజుల్లో వచ్చేస్తుంది. మార్చి నెల వస్తుందంటే ఆంధ్రప్రదేశ్ లో కొందరు మంత్రులు భయపడిపోతున్నారు. ఎందుకంటే మార్చి నెల గంగడం పొంచి ఉందని ప్రచారం జరుగుతుండటమే అందుకు కారణం. మార్చి నెలలో బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని చెబుతున్నారు. బడ్జెట్ సమావేశాల తర్వాత జనసేన నేత నాగబాబును మంత్రివర్గంలోకి చేర్చుకోనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా వస్తుంటంతో కొత్త వారికి అవకాశమిస్తారని జోరుగా టీడీపీలో ప్రచారం జరుగుతుంది. కూటమి ప్రభుత్వంలోని జనసేన, బీజేపీలకు చెందిన మంత్రులకు పెద్దగా భయం లేదు కానీ టీడీపీకి చెందిన మంత్రులే భయపడిపోతున్నారు.అయితే మంత్రి వర్గం ఏర్పడి కేవలం తొమ్మిది నెలలవుతున్నప్పటికీ ఇప్పటికీ అనేక మంది మంత్రులు పనితీరులో వెనకబడి ఉండటమే కారణం. సామజికవర్గంతో పాటు వివిధ అంశాలను ప్రాతిపదికగా చేసుకుని కొత్తగా ఎన్నికయిన వారు అంటే మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికయిన వారికి కూడా చంద్రబాబు తన మంత్రివర్గంలో చోటు కల్పించారు. యువకులయితే మరింత బాగా పనిచేస్తారని, తమకు కేటాయించిన శాఖలపై పట్టుసాధించడమే కాకుండా, తమకు అప్పగించిన జిల్లాలకు సంబంధించి కూటమి నేతల మధ్య సయోధ్య కుదురుస్తారని ఆయన గట్టిగా నమ్మారు. మరొక వైపు తనతో పాటు యువకులైతేనే పాలనలో పరుగులు పెడతారని నమ్మారు. కానీ ఊహించని దానికి విరుద్ధంగా జరుగుతుంది.ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలోనూ మంత్రులకు ర్యాంకులు కేటాయించారు. కనీసం ఫైళ్ల క్లియరెన్స్ లోనూ కొందరు మంత్రులు వెనకబడి ఉన్నారు. మరికొందరు మంత్రులు కేవలం బుగ్గకారులోనే తిరుగుతూ విపక్షం చేసే విమర్శలకు కూడా స్పందించడం లేదు. తన పేషీలపై కూడా పట్టులేకుండా కొందరు మంత్రుల వ్యవహరిస్తుండటాన్ని చంద్రబాబు గమనించారు. ఆయన ఎప్పటికప్పుడు మంత్రుల పనితీరుపై నివేదికలను తెప్పించుకుంటున్నారు. ఈ ప్రకారం చూస్తూ నాగబాబుతో పాటు నలుగురైదుగురు మంత్రులపై వేటు పడే అవకాశముందని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. వారి స్థానంలో సమర్థులైన వారిని నియమిస్తూ మరింతగా పాలన గాడిన పడుతుందని చంద్రబాబు విశ్వసిస్తున్నారు. కొందరు మంత్రులు ఇప్పుడిప్పుడే ఆకస్మిక తనిఖీలు, విపక్ష నేతపై విమర్శలు వంటివి చేస్తున్నారు. జగన్ ను తిడితే తమ పదవి పదిలంగా ఉంటుందని భావించి కొందరు అలా మాట్లాడుతున్నారు. కానీ చంద్రబాబుకు అన్నీ తెలుసు. ఏ మంత్రి పనితీరు ఎలా ఉందో? ఇప్పటి వరకూ జిల్లాల్లో వారు చేసిన పనులతో పాటు శాఖల్లో తీసుకున్న నిర్ణయాలను కూడా ప్రత్యేకించి నివేదిక తెప్పించుకున్న చంద్రబాబు అందుకు తగినట్లు చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పుడే వేటు వేయకపోతే ఇక భవిష్యత్ లో పార్టీతో పాటు ప్రభుత్వం కూడా ప్రజల్లో కూడా చులకన అయ్యే ప్రమాదం ఉందని భావించినచంద్రబాబు ఈ మేరకు కఠిన నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి.

# మరో ఇన్నర్ రింగ్ రోడ్డు

తిరుపతి, ఫిబ్రవరి 25,

ఆంధ్రప్రదేశ్‌లో మరో రింగ్ రోడ్డుకు సంబంధించి ప్రతిపాదనలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో పెద్దఎత్తున రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. రూ.506 కోట్ల అంచనా వ్యయంతో కుప్పానికి రింగు రోడ్డు, అంతర్రాష్ట్ర రహదారుల అభివృద్ధికి, వంతెనలకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ రింగ్ రోడ్డు, మిగిలిన పనులకు సంబంధించి ఆర్అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు. కుప్పం పట్టణానికి ఇన్నర్ రింగు రోడ్డును పూర్తి చేసేందుకు రూ.54 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు అధికారులు. ప్రస్తుతం ఉన్న రోడ్లని మరో 5 కిలోమీటర్లు నిర్మించి రోడ్డును పూర్తి చేస్తారు.కుప్పం నియోజకవర్గంలో 11 బ్రిడ్జిలను నిర్మించేందుకు 16వ ఆర్థిక సంఘం నిధులు రూ.38.50 కోట్లతో ప్రతిపాదనలు పంపించినట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే నియోజకవర్గంలో 89 కిలోమీటర్ల రోడ్లను రూ.41.15 కోట్ల నాబార్డు నిధులతో అభివృద్ధి చేయనున్నారు. 67 కిలోమీటర్లున్న 8 రోడ్లను సీఆర్ఎఫ్ నిధులు రూ.134 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదించారు అధికారులు. కుప్పం ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతంగా ఉంది.. అందుకే అంతర్రాష్ట్ర రహదారుల కనెక్టివిటీ పెంచేందుకు రూ.178.51 కోట్లతో ప్రతిపాదనలు పంపించామంటన్నారు అధికారులు. 43 కిలోమీటర్ల రోడ్లను కూడా 5 పనులుగా మంజూరుకు ప్రతిపాదించారు అధికారులు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక రెండుసార్లు కుప్పంలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆయనే స్వయంగా ప్రజల నుంచి పలు అర్జీలు స్వీకరించారు. 27 కిలోమీటర్లున్న 5 రోడ్లను అభివృద్ధి చేయాలని ప్రజలు అర్జీల్లో కోరారు. సానుకూలంగా చంద్రబాబు సానుకూలంగా స్పందించగా.. ఆ రోడ్లకు రూ.58 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు దాన్ని కూడా తాజా ప్రతిపాదనల్లో పెట్టారు అధికారులు. అంతేకాదు కుప్పంలో అభివృద్ధి పనుల కోసం నిధుల్ని కూడా కేటాయిస్తున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గంలో పనులపై స్పెషల్‌గా ఫోకస్ పెట్టారు.. ఇటీవల నిధులు కేడా కేటాయించారు. తాజాగా రోడ్ల అంశంపై ఫోకస్ పెట్టారు. . మిగిలిన పనుల్ని చేపట్టారు.

# ఒబేసిటీ నియంత్రణ కోసం 10 మంది నామినేట్ చేసిన ప్రధాని

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25, ఒబేసిటీ(ఊబకాయం, స్థూలకాయం) పెద్ద ఆరోగ్య సమస్యగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. 2022లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 250 కోట్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నట్లు డబ్ల్యూహెచ్ఓ(వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) నివేదికలు చెబుతున్నాయని వివరించారు. అలాగే ఇండియాలో కూడా ఎనిమిది మందిలో ఒకరు అధిక బరువుతో బాధపడుతున్నారని, ఈ సమస్య నుంచి అధిగమించాలని ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. తినే ఆహారంలో నూనె వాడకాన్ని తగ్గించడంపై కూడా మోదీ మాట్లాడారు. దీన్ని ఒక ఉద్యమంలా కొనసాగించేందుకు ఓ 10 మంది ప్రముఖులను నామినేట్ చేశారు.అధిక బరువు సమస్యను నివారించడం, ఆహారంలో నూనె వాడకం తగ్గించడంపై అవగాహన కల్పించడమే కాకుండా, దానికి అసరమైన జాగ్రత్త చర్యలు తీసుకునేంటూ ఈ మూమెంట్‌ను మరింత ముందు తీసుకెళ్లేందుకు ప్రధాని పది మందిని నామినేట్ చేస్తూ ఎక్స్ వీడియో పోస్ట్ చేశారు. "నిన్నటి మన్‌కీ బాత్‌లో చెప్పినట్లుగా.. ఊబకాయంపై పోరాటాన్ని బలోపేతం చేయడానికి, ఆహారంలో నూనె వినియోగాన్ని తగ్గించడంపై అవగాహన కల్పించడానికి నేను ఈ వ్యక్తులను నామినేట్ చేయాలనుకుంటున్నాను. మన ఈ ఉద్యమం మరింత పెద్దదిగా మారేందుకు ఒక్కొక్కరు మరో పది మందిని నామినేట్ చేయాలని కూడా కోరుతున్నాను" ప్రధాని మోదీ ట్వీట్‌చేశారు. అయితే మోదీ నామినేట్ చేసిన వారిలో మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర, భోజ్‌పురి నటుడు, గాయకుడు, బీజేపీ నేత నిరహువా(దినేష్ లాల్ యాదవ్), అథ్లెట్ మనూ భాకర్, వెయిట్‌లిఫ్టర్ మీరాబాయ్ చాను, మలయాళ నటుడు మోహన్‌లాల్, ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నందన్ నీలెకని, జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, నటుడు మాధవన్, సింగర్ శ్రేయా ఘోషల్, సుధా మూర్తి ఉన్నారు.ఎందుకు మోదీ ఈ ఉద్యమం మొదలుపెట్టారంటే.. ఊబకాయం తెలియకుండానే అనేక మంది జీవితాలను క్లిష్టం చేస్తుంది. ఊబకాయం శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోవడం, మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటుతో పాటు మరికొన్ని రకాల క్యాన్సర్ల వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలు, ఫాస్ట్ ఫుడ్ వంటి ఆహార పదార్థాలు బరువు పెరగడానికి కారణం అవుతున్నాయి. అలాగే అధిక నూనె వినియోగం ఊబకాయానికి ప్రధాన కారణం, ఎందుకంటే నూనెలు కేలరీలు అధికంగా ఉంటాయి, ఒక టేబుల్ స్పూన్ నూనె దాదాపు 120 కేలరీలు కలిగి ఉంటుంది. ఎక్కువ శుద్ధి చేసిన నూనెలను తీసుకోవడం, ముఖ్యంగా ట్రాన్స్ ఫ్యాట్స్, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉన్న నూనెను వాడటం వల్ల కొవ్వు అధికంగా పేరుకుపోయేలా చేస్తాయి. ఇది బరువు పెరగడానికి కారణం అవుతుంది. కాలక్రమేణా, అధిక నూనె వినియోగం జీవక్రియకు అంతరాయం కలిగిస్తుంది, చెడు కొలెస్ట్రాల్‌ను పెంచి, ఇన్సులిన్ నిరోధకతకు దోహదం చేస్తుంది. అందుకే ఊబకాయంపై పోరాటం గురించి ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్‌లో ప్రస్తావించడమే కాకుండా.. ప్రజలకు అవగాహన కల్పించాలని ఓ పది మంది ప్రముఖలను నామినేట్ చేశారు. చూడాలి మరి ఆ పది మంది ఎవరిని నామినేట్ చేస్తారో.

# పవన్ రాజకీయాలకు పనికిరాడు

## వైకాపా ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి: కే ఏ పాల్

విజయవాడ ఫిబ్రవరి 25,

అసెంబ్లీ కి జగన్మోహన్ రెడ్డి వెళ్లి 11 నిమిషాలు ఉండటం చాలా విచారం.వైసీపీ 11 మంది ఎమ్మెల్యే లు రాజీనామా చేయాలని ప్రజాశాంతి పార్టీ కే ఏ పాల్ అన్నారు. ప్రజలకోసం వైసీపీ నాయకులు అసెంబ్లీ కి వెళ్లి పోరాడాలి. ప్రజాశాంతి పార్టీ కి ఒక్క ఎమ్మెల్యే సీట్లు లేకపోయినా ప్రజల సమస్యల పై నిరంతరం పోరాడుతున్నా. ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు మిస్సింగ్ అని అన్నారు. ఇప్పుడు వారి గురించి ఎందుకు మాట్లాడటం లేదు. పవన్ కళ్యాణ్ కి సమస్యలు తప్ప పరిష్కారం చేయడం చేతకాదు. పవన్ రాజకీయాలకు పనికిరాడు. కూటమి ప్రభుత్వం కోట్ల అప్పులతో రాష్ట్రం సార్వనాశనం అవుతుంది. రాష్ట్రా అభివృద్ధి కేవలం ప్రజాశాంతి పార్టీ తోనే సాధ్యం. తెలుగు రాష్ట్రాలలో ఉన్న అన్ని పార్టీలు మోదీ కి తొత్తులు. రాష్ట్రా సమస్యలను కేవలం 1 ఏడాది లొనే పరిష్కరిస్తానని అన్నారు.

# పవన్ మాటలు హాస్యాస్పదం

విజయవాడ ఫిబ్రవరి 25,

హుందాతనం గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడటం హాస్యాస్పదమని వైయస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి ఆర్కే రోజా మండిపడ్డారు. ఏ ఎండకాగొడుగు పడుతూ తన స్వలాభాన్ని చూసుకునే పవన్ ప్రజలను గాలికొదిలేశాడు. రాష్ట్ర ప్రజలకు కానీ, ఆయన పార్టీ నేతలకు కానీ, ఆయన కులానికి కానీ పవన్ ఏం చేశాడు? రౌడీలా అరిచిన పవన్ ఇప్పుడు నీతులు చెబుతున్నారని ఆరోపించారు.

# పంటపొలం లో 20 లక్షలు

నల్గొండ నల్గొండ జిల్లా దామచర్ల మండలం బొత్తలపాలెం గ్రామంలో పొలానికి వెళ్లిన ఓ రైతుకు రూ.20 లక్షల విలువైన 500 నోట్ల కట్టలు కనిపించాయి. నోట్లపై చిల్డ్రన్స్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ముద్రించి ఉండటంతో ఇది దొంగ నోట్లు ముద్రించే వారి పనే అయి ఉంటుందని భావించి పోలీసులకు ఫిర్యాదు చేసారు. నకిలీ నోట్లు ముద్రించిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

==========================

# జగన్ ఎందుకిలా...



విజయవాడ, ఫిబ్రవరి 25, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఎందుకంటే ఆయన తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానని ఖచ్చితంగా చెబుతున్నారు. ఆయనతో పాటు పది మంది ఎమ్మెల్యేలు కూడా సభకు హాజరు అయ్యే ఛాన్స్ లేదు. గెలిచిన పదకొండు మంది ఎమ్మెల్యేల్లో కొత్తగా గెలిచిన వారు కూడా ఉన్నారు. వారికి కూడా తాము సభకు వెళ్లి తమ నియోజకవర్గ సమస్యలపై ప్రశ్నించాలని ఉంటుంది. జగన్ హుకుం కారణంగా వారు అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. పార్టీ అధినేతగా ఆయన సభకు దూరంగా ఉండవచ్చు. అంతే తప్ప మొత్తం వైసీపీ ఎమ్మెల్యేలను ఆపే హక్కు ఎక్కడిది అని కొందరు నేతలు ప్రశ్నిస్తున్నారు. అయితే నెంబరు వల్లనే తాము ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని అధికార పార్టీ నేతలు స్పష్టంగా చెబుతున్నప్పటికీ దానిని పట్టుకుని వేలాడితే ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నిస్తున్నారు. సభకు వెళ్లాలి. అవమానాలు భరించాలి. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు దాదాపు మూడున్నరేళ్ల పాటు సభకు రాలేదా? అని ప్రశ్నిస్తున్నారు. అవమానాలు భరించాలని, అప్పుడే మరింత సానుభూతి పెరుగుతుందని చెబుతున్నప్పటికీ జగన్ తన చెవులకు ఎక్కించుకోవడం లేదని వైసీపీ నేతలే చెబుతున్నారు. అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ శాసనమండలి విషయంలో మాత్రం అలాంటి షరతులు ఉంచలేదు. అక్కడ తమ పార్టీ బలం ఎక్కువగా ఉండటంతో ఎమ్మెల్సీలు సభకు హాజరవుతున్నారు. అవమానకరమైన మాటలు వినాల్సి వస్తుంది. సెటైర్లు చెవిన పడతాయి. జగన్ కు మాట్లాడే అవకాశం స్పీకర్ ఇవ్వాల్సి ఉంటుంది. ఆ ఇచ్చిన సమయంలో ప్రజా సమస్యలను ప్రస్తావించవచ్చు. అదే సమయంలో అధికార పార్టీపై కూడా విమర్శలు చేయవచ్చు. అంతే తప్ప తనకు అధికారం ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేస్తే ఎవరికి నష్టం అని నిలదీస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లినా సభలో వేసే ప్రశ్నలు రికార్డవుతాయి. అవి పదికాలం పాటు గుర్తిండిపోతాయి. సభకు వెళ్లినంత మాత్రాన జగన్ గౌరవానికి భంగం కలిగించేందుకు ఎవరూ ప్రయత్నించరు. ఒకవేళ ప్రయత్నించినా వారిని ప్రజలు చీత్కరించుకుంటారు. గత శాసనసభలో అలా వ్యవహరించిన వారిని ప్రజలు ఓడించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలి. అందులోనూ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. టీడీపీ కూటమి ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చింది. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు వంటి కీలక అంశాలున్నాయి. వీటిపై అధికార పక్షాన్ని నిలదీసేందుకు వచ్చిన అవకాశాన్ని చేజేతులా జగన్ చేజార్చుకుంటున్నారని సొంత పార్టీ నేతలే చెబుతున్నారు. బయట ఎంత మొత్తుకున్నా, మీడియా సమావేశాలు పెట్టి విమర్శలు చేసినా ఫలితం లేదు. ప్రజా సమస్యలకు రెస్పాన్స్ రావాలంటే సభకు వెళ్లాలని పలువురు వైసీపీ సీనియర్ నేతలు కూడా చెబుతున్నప్పటికీ జగన్ మాత్రం పట్టించుకోవడం లేదు. బెంగళూరులో కూర్చుని శాసనసభ సమావేశాలు ప్రత్యక్ష ప్రసారాలను చూస్తారేమో. మరి జగన్ ఇకనైనా ఆలోచనను మార్చుకుని సభకు రావాలని వైసీపీ క్యాడర్ కూడా కోరుతుంది.

మండలి సెంట్రిక్ గా రాజకీ?యం

సమావేశాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హాజరుపై ఫుల్ క్లారిటీ వచ్చింది. ఈరోజు సభకు హాజరయ్యారు జగన్మోహన్ రెడ్డి. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి శాసనసభకు వచ్చారు. అప్పటికే గవర్నర్ ప్రసంగం కొనసాగుతోంది. ఈ క్రమంలో అక్కడికి దూసుకొచ్చే ప్రయత్నం చేశారు. గవర్నర్ ప్రసంగాన్ని సైతం బహిష్కరించి బయటికి వచ్చేశారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేవరకు సభలో అడుగు పెట్టమని తెలిసి చెప్పారు. అయితే బడ్జెట్ ప్రవేశ పెట్టే రోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు హాజరవుతారని అంతా భావించారు. దానిపై కూడా ఫుల్ క్లారిటీ ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. కూటమి ప్రభుత్వానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇచ్చే ఆలోచన లేదని.. అందుకే శాశ్వతంగా శాసనసభ సమావేశాలను బహిష్కరిద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు జగన్. 2029 ఎన్నికల వరకు బయట జనాల్లో సమస్యలపై పోరాటం చేద్దామని చెప్పుకొచ్చారు.అయితే శాసనమండలిలో వైసిపి సభ్యులు హాజరవుతారని ప్రకటించారు జగన్మోహన్ రెడ్డి. వాస్తవానికి ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత శాసనసభకు వచ్చారు జగన్. పులివెందుల శాసనసభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. తరువాత ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్న సాకుతో సభకు హాజరు కాలేదు. ఈరోజు మాత్రం బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో హాజరవుతారని అంతా భావించారు. అందరూ భావించినట్టే జగన్ శాసనసభ సమావేశాలకు వచ్చారు. కానీ గవర్నర్ ప్రసంగాన్ని బహిష్కరించి బయటకు వెళ్ళిపోయారు. ఇకనుంచి ఎమ్మెల్యేలు ఎవరు శాసనసభ సమావేశాలకు హాజరు కారని.. ఎమ్మెల్సీలు మాత్రం శాసనమండలి సమావేశాలకు హాజరవుతారని ఫుల్ క్లారిటీ ఇచ్చారు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓ 30 మంది వరకు ఎమ్మెల్సీలు ఉన్నారు. మండలిలో ఆ పార్టీ దే ఎక్కువ బలం. వాస్తవానికి 45 మంది వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీలు ఉండేవారు. ఎన్నికల కు ముందు ఓ నలుగురు పార్టీకి దూరమయ్యారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఓ ఆరేడుగురు పార్టీకి గుడ్ బై చెప్పారు. ఎమ్మెల్సీ పదవులకు సైతం రాజీనామా చేశారు. కానీ వారి రాజీనామాలు ఆమోదానికి నోచుకోలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మోసేన్ రాజు మండలి చైర్మన్ గా ఉండడంతో ఆయన ఈ రాజీనామాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదు. అయితే మండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉండడంతో దానిని వేదికగా చేసుకుని రాజకీయాలు చేయాలని జగన్ భావిస్తున్నారు.బొత్స సారథ్యంలో.. శాసనమండలిలో వైసిపి పక్ష నేతగా సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఉన్నారు. మండలిలో ఆయనకు విపక్ష నేత హోదా ఉంది. అది క్యాబినెట్ తో సమానం. మరోవైపు శాసనమండలి చైర్మన్ కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి. దీంతో శాసనమండలి సమావేశాలకు వైసీపీ సభ్యులు హాజరుకావాలని జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు. బొత్స నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించాలని ఎమ్మెల్సీలకు ఆదేశించారు జగన్మోహన్ రెడ్డి. మొత్తానికి అయితే తాను తప్పుకొని ఆ బాధ్యతలను బొత్సకు అప్పగించారు. బయట ఉండి ప్రభుత్వంపై యుద్ధం చేస్తానని.. కానీ మండలి వేదికగా చేసుకుని ప్రభుత్వంపై యుద్ధం చేసే బాధ్యతను బొత్సకు అప్పగించారు జగన్మోహన్ రెడ్డి.

# టార్గెట్ కమ్మ సామాజిక వర్గం

గుంటూరు, ఫిబ్రవరి 25,

ఏపీలో రాజకీయాలు అంటేనే సామాజిక సమీకరణలపై ఆధారపడి ఉంటాయి. ఇక్కడ సామాజిక వర్గాలు రాజకీయాలను శాసిస్తుంటాయి. ఫలానా కులం ఫలానా పార్టీ అని చాలా సులువుగా చెప్పవచ్చు. కమ్మ సామాజిక వర్గం అయితే తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే రెడ్డి సామాజిక వర్గం.. కాపులంటే జనసేన.. ఇలా రకరకాలుగా విశ్లేషించుకోవచ్చు. అయితే ఒక రాజకీయ పార్టీకి బలమైన మద్దతుదారులుగా సామాజిక వర్గాలు ఉంటాయి. ఇవి సహజం కూడా. అయితే కొన్ని సామాజిక వర్గాలు కొన్ని పార్టీలను విపరీతంగా ద్వేషిస్తుంటాయి. 2019లో రెడ్డి సామాజిక వర్గం టిడిపిని ద్వేషించింది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కమ్మ సామాజిక వర్గం ద్వేషించింది. అయితే రాజకీయ పార్టీలకు సామాజిక వర్గాల మద్దతు మాట అటుంచితే.. శత్రువులుగా మారిపోవడం ఇటీవల పరిపాటిగా మారింది. అందుకే పార్టీలు ఇప్పుడు సామాజిక వర్గాల వ్యతిరేకి అనే ముద్ర పోగొట్టుకునేందుకు ఎక్కువ ప్రయత్నాలు చేస్తుంటాయి. ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారు వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి.ఈ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బలంగా పనిచేసింది కమ్మ సామాజిక వర్గం. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన కమ్మ సామాజిక వర్గం వ్యక్తులు ఏకతాటిపైకి వచ్చారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. దీనికి కారణం లేకపోలేదు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కమ్మ సామాజిక వర్గం ఒక రకమైన దాడి జరిగింది. వారి ఆర్థిక మూలాలపై దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ సామాజిక వర్గానికి చెందిన వారి పరిశ్రమలను వెళ్ళగొట్టారు. వీటన్నింటికీ తోడు చంద్రబాబును జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారన్న కసితో కమ్మ సామాజిక వర్గం ఒకే తాటి పైకి వచ్చింది. అయితే 2019లో రెడ్డి సామాజిక వర్గం చేసిన ఫైట్.. 2024 ఎన్నికల్లో కనిపించలేదు. అది జగన్మోహన్ రెడ్డికి మైనస్ గా మారింది.

వాస్తవానికి ఏ సామాజిక వర్గాన్ని దూరం చేసుకోవాలని వ్యూహం ఉండదు ఏ రాజకీయ పార్టీకి. అందుకే జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లుగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఆ సామాజిక వర్గానికి చెందిన కొడాలి నానికి మంత్రి పదవి ఇచ్చారు. కానీ విస్తరణలో భాగంగా తీసేసారు. వల్లభనేని వంశీ మోహన్ లాంటి నేతలు వైసీపీలోకి ఫిరాయించారు. కరణం బలరాం వంటి సీనియర్ను ప్రలోభ పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. దేవినేని అవినాష్ వంటి నేతకు ప్రోత్సహించారు. అయితే అదే సమయంలో కమ్మ సామాజిక వర్గం మూలాలపై దెబ్బ తగలడంతో వారు వీటిని పరిగణలోకి తీసుకోలేదు. ఒకరిద్దరు నాయకుల తప్ప కమ్మ సామాజిక వర్గాన్ని తొక్కేసారన్న ఆరోపణలను మూటగట్టుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డికి దీని పర్యవసానాలు తెలిసాయి. అందుకే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.వల్లభనేని వంశీని పరామర్శించడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చాలామందికి నచ్చలేదు. కొంతమంది సీనియర్లకు కూడా ఇది మింగుడు పడలేదు. గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెంచడానికి వల్లభనేని వంశీ లాంటి నేతలు కారణం. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపడంతో పాటు కమ్మ సామాజిక వర్గానికి అండగా నిలిచారన్న అంశం ముఖ్యం. దానిని గుర్తించిన జగన్మోహన్ రెడ్డి వల్లభనేని వంశీని పరామర్శించారు. అటు తన వెంట కొడాలి నానితో పాటు దేవినేని అవినాష్ ను పెట్టుకున్నారు. చంద్రబాబు,తన కుమారుడు ఎదగాలన్న కోణంలోనే ఆలోచిస్తున్నారని.. కమ్మ సామాజిక వర్గంలో ఇతర నేతల ఎదుగుదల వారికి ఇష్టం లేదని వ్యాఖ్యానించారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఇదంతా కమ్మ సామాజిక వర్గం మద్దతు కోసమేనని ప్రచారం నడుస్తోంది. మద్దతు తెలపక పోయినా పర్వాలేదు కానీ.. కమ్మ సామాజిక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని శత్రువుగా చూడకుండా చేయాలన్నదే జగన్ ప్లాన్ గా తెలుస్తోంది. మరి ఆ ప్రయత్నం ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

# వల్లభనేని వంశీ పై భూ కబ్జా కేసు

గన్నవరం ఫిబ్రవరి 25,

మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పై భూకబ్జా కేసు నమోదయింది. గన్నవరం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. గన్నవరం లో గాంధీ బొమ్మ సెంటర్ లో 10 కోట్లు విలువైన స్థలం కబ్జా పై కేసు నమోదు అయింది. హైకోర్ట్ న్యాయవాది సతీమణి సుంకర సీతామహాలక్ష్మి పేరిట ఉన్న స్థలం కబ్జా చేసినట్టు ఫిర్యాదు అందింది. వ్యవస్థీకృత నేరం క్రింద కేసు నమోదు చేయాలి అని ఫిర్యాదు అందింది. హైకోర్ట్ న్యాయవాది సతీమణి సీతా మహాలక్ష్మి వల్లభనేని వంశీ తో పాటు మరో 15 మంది పై ఫిర్యాదు చేసింది. ఆ రోజు స్థలం కబ్జా పై ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదని ఫిర్యాదు లో పేర్కొంది.

# కేసీఆర్ వ్యాఖ్యాలు వెనక్కి తీసుకోవాలి

మేడ్చల్మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి కందికంటి అశోక్ కుమార్ అన్నారు.మంగళవారం ఉప్పల్ లోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కూటమి జతకట్టి తెలంగాణ కు వస్తాడు అని అంటూ తెలంగాణ ప్రజలను మరోసారి కేసీఆర్ మోసం చేసే ప్రయత్నం చేసి తెలంగాణ లో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ రగల్చాలని చూస్తున్నాడు.దీన్ని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరు.తెలంగాణ సెంటిమెంట్ ను ఉపయోగించి ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రం గా చేసిన ఘనత కేసీఆర్ ది అని ఎద్దేవా చేశారు.కుటుంబ పాలనతో వారి కుటుంబ సభ్యులు తెలంగాణ కు 7 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారని అన్నారు.కేసీఆర్ ఎన్ని మాయ మాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరు. కచ్చితంగా వచ్చే మున్సిపల్ ఎన్నికలలో,స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రతి డివిజన్ నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పోటీలో ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా ప్రతి నాయకుడు కృషి చేస్తాడని అన్నారు.

# క్యూ ఆర్ కోడ్ తో రేషన్

కాకినాడ, ఫిబ్రవరి 25,

కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. వచ్చే నెల నుంచి కొత్త కార్డుల జారీకి రంగం సిద్ధమవుతోంది. వీటిని క్యూ. వాస్తవానికి ఏపీలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతూ వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది ఈ కొత్త రేషన్ కార్డుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. గత తొమ్మిది నెలలుగా అదిగో ఇదిగో అంటూ ప్రకటనలు చేస్తూ వస్తున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మార్చి నుంచి కొత్త కార్డుల జారీకి రంగం సిద్ధమవుతోంది.అధికారంలోకి వస్తే కొత్త రేషన్ కార్డులుజారీ చేస్తామని చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏటా రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టారు. అయితే అది తొలి నాలుగేళ్లకు మాత్రమే పరిమితం అయింది. గత ఏడాదిన్నరగా కొత్త కార్డుల జారీ అనేది లేకుండా పోయింది. వాస్తవానికి సంక్రాంతి నాటికి కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం సన్నాహాలు చేసింది. కార్డులను క్యూఆర్ కోడ్ తో ఉండేలా.. ప్రత్యేక రంగుతో రూపొందించింది. కానీ అదిగో ఇదిగో అంటూ కాలయాపన తప్ప జారీ ప్రక్రియ మాత్రం ప్రారంభం కాలేదు. దీనిపై విమర్శలు వస్తున్న క్రమంలో ప్రభుత్వం మార్చి నుంచి ఎట్టి పరిస్థితుల్లో రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.తాజాగా రేషన్ కార్డుల జారీ పై మాట్లాడారు మంత్రి నాదెండ్ల మనోహర్. మార్చి నుంచి క్యూఆర్ కోడ్ తో కూడిన కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని చెప్పారు. మార్పులకు, చేర్పులకు కూడా అవకాశం కల్పిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో ఈ ప్రక్రియ అందుబాటులో ఉంటుందని చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటన నేపథ్యంలో వచ్చేనెల నుంచి ఏపీలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పట్టాలెక్కే అవకాశం ఉంది. అయితే ఇది వరకే మంత్రి నారా లోకేష్ స్పందించారు. క్యూఆర్ కోడ్ తోనే రేషన్ పొందే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన ప్రకటించారు.రాష్ట్రవ్యాప్తంగా కోటి 48 లక్షల తెల్ల రేషన్ కార్డులుఉన్నాయి. వీటిలో 90 లక్షల కార్డులు కేంద్ర ప్రభుత్వ జాతీయ ఆహార భద్రత చట్టం కింద జారీ చేసినవి. ఈ కార్డులకు మాత్రమే కేంద్రం ఉచితంగా బియ్యం, తక్కువ ధరకు కందిపప్పు, పంచదారతో పాటు ఇతర సరుకులు అందిస్తోంది. మిగిలిన కార్డులను రాష్ట్ర ప్రభుత్వం రాసన్ సరుకులు అందిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. కోడ్ ముగిసిన వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం కనిపిస్తోంది.

## చివరి దశకు కుంభమేళ

లక్నో, ఫిబ్రవరి 25

ప్రయాగ్ రాజ్ కుంభమేళ ప్రస్తుతం భక్తజన సంద్రంగా మారింది. ప్రతి రోజు ఫిబ్రవరి 26న మహా శివరాత్రి వేళ చివరి షాహిస్నానం ఉండనుంది. ఈ క్రమంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అంతేకాకుండా.. త్రివేణి సంగమం పుణ్యస్నానాలకు వస్తున్న భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా యూపీ సర్కారు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. 144 ఏళ్ల తర్వాత ఏర్పడిన కుంభమేళ కావడంతో భక్తులు ఎలాగైన పుణ్యస్నానాలు ఆచరించాలని ఆసక్తి చూపిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం కుంభమేళ చివరి దశకు చేరుకుంది. కుంభమేళకు ఇప్పటి వరకు దేశజనాభాలో సగం మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సర్కారు ప్రకటించింది. అంతే కాకుండా.. ఈసారి కుంభమేళ దాదాపుగా.. 60 కోట్ల మంది దాటి పోయేందుకు కూడా ఆస్కారం ఉందని అధికారులు చెబుతున్నారుఈ క్రమంలో ప్రస్తుతం ప్రయాగ్ రాజ్ కు కుంభమేళకు ఎలాగైన వెళ్లి దర్శనం చేసుకొవాలని భక్తులు భావిస్తున్నారు. దీనికోసం ఇండియన్ రైల్వేస్ కోసం ప్రత్యేకంగా కుంభమేళకు రైళ్లను నడిపిస్తుంది. అంతే కాకుండా.. కుంభమేళ చివరి రెండు రోజుల్లో కూడా భారీగా రైళ్లను నడుపనున్నట్లు తెలిపింది. మరొవైపు.. కుంభమళలో ఇతర రైళ్లను నిలిపివేసినట్లు ఇండియన్ రైల్వేస్ ఒక ప్రకటన విడుదల చేసింది. మొత్తంగా భక్తులు ఎక్కడ కూడా ఇబ్బందులు పడకుండా.. అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. మొత్తండా ప్రయాగ్ రాజ్ కుంభమేళకు ఇప్పటి వరకు.. రాజకీయ ప్రముఖులతో పాటు, సెలబ్రీటీలు కూడా దర్శనాలకు పొటేత్తారు. మొత్తంగా కుంభమేళ షాహి స్నానాలకు మరో రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో భారీగా భక్తులు తరలి వస్తున్నారు.

## ఏనుగుల దాడి ఘటన మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం

విజయవాడ ఫిబ్రవరి 25

అన్నమయ్య జిల్లాలో భక్తులపై ఏనుగుల దాడి ఘటనలో మృతుల కుటుంబాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు.. క్షతగాత్రుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం..

మడకశిర ఫిబ్రవరి 25

సత్యసాయి జిల్లా మడకశిర పట్టణ పరిధిలోని పావగడ రోడ్డు నందు గల పెట్రోల్ పంపు సమీపాన కర్ణాటక రాష్ట్రమైన బళ్లారి నుండి హిందూపురం కు లోడ్ తో వెళ్తున్న లారీ అదుపుతప్పి లారీ మొత్తం డివైడర్ పైకి వెళ్లడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో లారీ మొత్తం పూర్తిగా డామేజ్ జరిగినది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. మరిన్ని పూర్తిగా వివరాలు తెలియాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదం లో తల్లికూతుర్లు మృతి

గుంటూరు ఫిబ్రవరి 25

గుంటూరు నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి కూతురు మృతి చెందారు. గుంటూరు గోరంట్ల చిల్లిస్ రెస్టారెంట్ వద్ద ఘటన జరిగింది. రోడ్డు క్రాస్ చేస్తున్న వాహనాన్నిలారీ ఢీ కొట్టింది. ప్రమాదంలో సంఘటన స్థలంలోనే తల్లి కూతురు చెందారు. నల్లపాడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతులు వింజమూరు నాగలక్ష్మి (38), కుమార్తె చరణ్య (14) గుంటూరు అడవి తక్కేలా పాడు టిడ్కో అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్నట్లు గుర్తుంచారు. మృతదేహాలను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

## యువకుడి దారుణ హత్య

అదిలాబాద్ ఫిబ్రవరి 25

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ యువకుడు దారుణ హత్య కు గురయ్యాడు. మార్కెట్ యార్డ్ వెనకాల ఇందిరా నగర్ లో రవితేజ (30) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు క్లూస్ టీమ్స్, డాగ్ స్క్వాడ్ బృందాల తో ఆధారాలు సేకరిస్తున్నారు. సంఘటన స్థలాన్ని డిఎస్పీ జీవన్ రెడ్డి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ కు తరలించారు. మృతుడు క్రాంతి నగర్ వాసిగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## టిప్పర్ బోల్తా..ఇద్దరు మృతి

యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 25

ఆలేరు మండలం, శ్రీనివాసపురం శివారులోని స్టోన్ క్రషర్ క్వారీలో బండరాళ్ల లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ పల్టీ కొట్టింది. ఘటనలో బీహార్ కు చెందిన ఇద్దరు కూలీలు మృతి చెందారు. మరొకరికి పరిస్థితి విషమంగా వుంది. హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ..

## ఎక్స్ సర్వీస్ మెన్ ఇంటిలో చోరీ

తిరుపతి ఫిబ్రవరి 25

తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ పురం పంచాయతీ మిలిటరీ కాలనీలో ఒక మాజీ సైనికుడి ఇంట్లో చోరీ జరిగింది. 8 గ్రాముల బంగారం,850 గ్రాముల వెండి నగలు అపహరించారు. బాధితుడు జగదీష్ నాయుడు మూడు రోజుల క్రితం చిత్తూరు లో బంధువుల వేడుక కు వెళ్లింది. సోమవారం రాత్రి ఇంటికి రాగా తలుపులు బద్దలు కొట్టి ఉండటంతో చోరీ జరిగినట్లు పోలీసులకు సమాచారం అందించారు.

# జనసేన గూటికి దువ్వాడ వాణి

విజయనగరం, ఫిబ్రవరి 25, (

దువ్వాడ శ్రీనివాస్ భార్య వాణి జనసేనలో చేరతారా? ఆ ప్రయత్నాల్లో ఉన్నారా? జనసేన అగ్ర నేతలతో టచ్ లోకి వెళ్లారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. దీనిపైనే పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. దువ్వాడ వాణి ప్రస్తుతం టెక్కలి జడ్పిటిసిగా ఉన్నారు. ఆ పార్టీ మహిళా నేతగా కొనసాగుతున్నారు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆమె జనసేనలోకి వెళ్తారని పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. గత కొంతకాలంగా దువ్వాడ శ్రీనివాస్ వ్యవహార శైలి హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. గత కొద్ది నెలల కిందట దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ వ్యవహారం రచ్చకు దారితీసింది. భార్య వాణి తో పాటు పిల్లలు దువ్వాడ ఇంటివద్ద ఆందోళనకు దిగారు. కొత్త ఇంటిని తమ పేరున రాయాలని డిమాండ్ చేశారు. అదో సీరియల్ ఎపిసోడ్ లా నడిచింది. అయితే చివరకు దువ్వాడ శ్రీనివాస్ తన సన్నిహితురాలు మాధురికి ఆ ఇంటిని రిజిస్ట్రేషన్ చేశారు. దీంతో ఈ ఎపిసోడ్ ముగిసింది. ప్రస్తుతం దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి వ్యాపార రంగంలో అడుగు పెట్టాలని భావిస్తున్నారు. మరోవైపు రాజకీయ రంగంలో కూడా కొనసాగుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ బలమైన వాయిస్ వినిపిస్తున్నారు. అయితే దువ్వాడ శ్రీనివాసులు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని దువ్వాడ వాణి కోరుతూ వచ్చారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం వినలేదు. దానికి సమ్మతించలేదు. అందుకే దువ్వాడ వాణి జనసేనలో చేరేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. ఆమెకు బలమైన రాజకీయ నేపథ్యం ఉంది. ఆమె తండ్రి సంపతి రావు రాఘవరావు ఎంపీపీగా వ్యవహరించారు. ఆయన అల్లుడిగా రాజకీయాల్లోకి వచ్చారు దువ్వాడ శ్రీనివాస్. గతంలో దువ్వాడ వాణి టెక్కలి ఎంపీపీగా, జడ్పిటిసి గా కూడా వ్యవహరించారు. సమకాలిన రాజకీయ అంశాలపై మంచి అవగాహన ఉంది. అందుకే ఆమె జనసేన లో చేరతారని తెలుస్తోంది. 2024 ఎన్నికలకు ముందు దువ్వాడ వాణిని)టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించారు జగన్మోహన్ రెడ్డి. కుటుంబంలో తలెత్తిన వివాదాల నేపథ్యంలో దువ్వాడ శ్రీనివాస్ అప్పట్లో తప్పుకున్నారు. అతని బదులు భార్య వాణికి ఇన్చార్జ్ పోస్ట్ ఇచ్చారు. కానీ సరిగ్గా ఎన్నికలకు ముందు టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దువ్వాడ శ్రీనివాస్ పేరును ప్రకటించారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యారు దువ్వాడ వాణి. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు కలుగజేసుకోవడంతో శాంతించారు. అయితే మొన్న భర్తతో జరిగిన వివాదం నేపథ్యంలో దువ్వాడ వాణి ఎన్నికల్లో టిడిపికి మద్దతు తెలిపారని శ్రీనివాస్ ఆరోపించారు. ఇప్పటికీ దువ్వెల మాధురి అదే మాట చెబుతున్నారు. టెక్కలిలో దువ్వాడ వాణి తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో దువ్వాడ శ్రీనివాస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ అయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే దువ్వాడ వాణికి అవకాశం లేకుండా పోతుంది. దువ్వాడ శ్రీనివాస్ తో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలంటే దువ్వాడ వాణి జనసేన లో చేరాలని డిసైడ్ అయ్యారని తెలుస్తోంది. అటు బలమైన సామాజిక వర్గం, ఆపై రాజకీయ అనుభవం ఉండడంతో వాణిని జనసేనలోకి తీసుకునేందుకు నాయకత్వం సైతం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అయితే త్వరలో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అప్పట్లో దువ్వాడ శ్రీనివాస్ ప్రజారాజ్యం పార్టీలో పనిచేశారు. అప్పట్లో భర్త వెంట దువ్వాడ వాణి కూడా పిఆర్పి లో చేరారు. మెగా కుటుంబంతో ఉన్న సంబంధాల దృష్ట్యా జనసేనలో చేరడమే మేలని వాణి సైతం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాడుతా - టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్

పెద్దపల్లి ప్రతినిధి: , ఫిబ్రవరి 25, (

గత 36 ఏళ్లుగా ఉపాధ్యాయు ల సమస్యలపై పోరాడానని, తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసన మండలిలో ఉపాధ్యాయుల గొంతుకనై ప్రశ్నిస్తానని కరీంనగర్, నిజామాబాద్, మెదక్,




ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీతో మన హక్కుల కోసం పోరాడుతున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే సిపిఎస్ రద్దుకు కృషి చేస్తానని, కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేసేలా ప్రభుత్వంతో పోరాడుతానని హామీ ఇచ్చారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లింపు, హెల్త్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ వసతి గృహ భవనాల నిర్మాణాలు, తదితర సమస్యల పరిష్కారంలో ముందుంటానని హామీ ఇచ్చారు. శాసన మండలిలో ఉపాధ్యాయుల పక్షాన పోరాడే అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాంపెల్లి లక్ష్మన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి అశోక్ కుమార్ గెలుపుకు సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు ఓటేయాలని కోరారు. కార్పొరేట్ సంస్థలకు చెందిన వ్యక్తులు గెలిస్తే ప్రభుత్వ విధ్య నిర్వీర్యం చేస్తారని, ప్రభుత్వ పాఠశాలలో పని చేసే గెజిటెడ్ హెచ్ఎం, నిరంతర పోరాట నాయకులు అశోక్ కుమార్ అభ్యర్థిత్వాన్ని బలపరచి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ పోచయ్య, పర్శరాములు గౌడ్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు జీవన్ రాజు, సీనియర్ ఉపాధ్యాయులు కోల రాజమల్లు, విశ్రాంత ఎంఈఓ డానియల్, సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులు దేవదానం, సీనియర్ విశ్రాంత హెచ్ఎం నేదునూరి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాశ్చాత్య వైద్యంలో పట్టాపొందిన మొట్టమొదటి భారతీయ మహిళా వైద్యురాలు ఆనందీ గోపాల్ జోషి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

పాశ్చాత్య వైద్యంలో పట్టాపొందిన మొట్టమొదటి భారతీయ మహిళా వైద్యురాలు ఆనందీ గోపాల్ జోషి లేదా ఆనందీబాయి జోషి. (కాదంబిని గంగూలీ కూడా అదే సంవత్సరం అనగా 1886 లో ఆనందీబాయి తర్వాత పట్టాపొందారు.) ఈ గుర్తింపు పొందిన మొదటి హిందూ మహిళ కూడా ఈమే. అమెరికాలో అడుగుపెట్టిన తొలి హిందూ మహిళ కూడా ఈమేనని భావించబడుతున్నది. ఈమె జన్మదినాన్ని పురస్కరించుకొని 2018 లో గూగుల్ తన డూడుల్ ని పెట్టింది .ఆనందీబాయి పూణే (మహారాష్ట్ర) లోని సనాతన సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఈమెకు తల్లితండ్రులు యమున అని పేరు పెట్టారు. 9 సంవత్సరాల వయసులో దాదాపు ఇరవై సంవత్సరాలు పెద్దయిన గోపాల్ రావు జోషిని వివాహం చేసుకుంది. వివాహం తరువాత, ఆమె భర్త ఆమెకు ఆనందీబాయి అని పేరు పెట్టాడు." సెరంపోర్ కాలేజ్" హాలులో ఆనందీబాయి ఉపన్యసించిన సమయంలో తాను వైద్యవిద్యను అభ్యసించడానికి అమెరికా ఎందుకు వెళ్ళాలనుకుంటుందో వెల్లడించింది. అనందీబాయి ఆమెభర్త అనుభవించిన హింస గురించి తన ఉపన్యాసంలో వివరించింది. భారతదేశంలో హిందూ మహిళావైద్యురాళ్ల అవసరం గురించి వివరించింది. అలాగే ఆమె భారతదేశంలో మహిళా వైద్య కళాశాల ప్రారంభించడం తన లక్ష్యమని వివరించింది. అయితే తాను క్రైస్తవమతాన్ని స్వీకరించనని మాత్రం వత్తిపలికింది. ఆమె ఉపన్యాసం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. భారతదేశం నలుమూలల నుండి ఆర్థికసహాయం చేస్తామని సందేశాలు అందుకున్నది. ఆమె విద్యకు సహాయంగా అప్పటి భారత వైస్రాయి కూడా 200 రుపాయల ఆర్థికసాయం పంపాడు. భర్తకు అమెరికాలో ఉద్యోగం లభించని కారణంగా అనందీబాయి మాత్రం ఒంటరిగా ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికా వెళ్ళింది. విపరీతమైన వ్యతిరేకతల నడుమ ఆమె 1883 జూన్ మాసంలో వైద్యవిద్యాభ్యాసానికి అమెరికాలో కాలు పెట్టిందిఆమె తీవ్ర ఆరోగ్యసమస్యలతో మూడు సంవత్సరాల ఉన్నతవిద్యాభ్యాసం పూర్తిచేసి ఫైనల్ ఎగ్జాంస్ వ్రాసింది. 1886 మార్చి 11 న ఆమె వైద్య విద్యలో డాక్టరేట్ సాధించింది. భారతదేశానికి తిరుగుప్రయాణం చేసే సమయంలో ఆనందీబాయి ఆరోగ్యం మరింత దిగజారింది. నౌకాలో ప్రయాణం చేసే సమయంలో ఆమెకు చికిత్స చేయడానికి వైద్యులు నిరాకరించారు. వైద్యులు చికిత్సచేడానికి నిరాకరించడానికి కారణం ఆమె " బ్రౌన్ వుమన్ " (సాధారణంగా భారతీయులను బ్రౌన్ ప్రజలు అంటారు ) కావడమే. 1886 చివరిభాగంలో, ఆనందిబాయి భారతదేశానికి తిరిగివచ్చారు. దేశం ఆమెకు ఘనంగా స్వాగతం పలికింది. ఆమెను కొల్హాపూర్ సంస్థానానికి చెందిన వైద్యురాలిగా నియమించింది. అల్బర్ట్ ఎడ్వర్డ్ వైద్యశాలలోని మహిళా వార్డుకు అధికారిణిగా బాధ్యతలను అప్పగించిందికలకత్తా చేరిన తరువాత ఆనందీభాయి బలహీనత, నిరంతర తలనొప్పి, తరచూ జ్వరం, ఆయాసాలతో బాధపడింది. థియోడిసియా ఆమెకు అమెరికా నుండి ఔషధాలను పంపింది. తరువాత ఆమె ఆయుర్వేద చికిత్స కొరకు కజిన్ ఇంట్లో బసచేసింది. ఆయుర్వేద వైద్యనిపుణుడు ఆమె నౌకాయానం చేసి విదేశాలకు వెళ్ళి సంప్రదాయ సరిహద్దులు దాటినందుకు ఆమెకు చికిత్సచేయడానికి నిరాకరించాడు. భారతదేశానికి తిరిగివచ్చిన ఒక్క సంవత్సరంలోపుగానే ఆమె ఫిబ్రవరి 26, 1887 తేదీన 22 సంవత్సరాల చిరు.ప్రాయంలో అకాలమరణం చెందారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి,ని భారీ మెజార్టీతో గెలిపించండి...

జమ్మికుంట , ఫిబ్రవరి 25, ( కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీజారిటీతో గెలిపించాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, పట్టపద్రులకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు ట్యూషన్ చెప్పుకునే స్థాయి నుండి విద్యా వ్యవస్థ స్థాపించి అనేకమంది విద్యార్థులను ప్రయోజకులను చేసి ఉన్నత స్థాయిలో నిలబెట్టడంలో నరేందర్ రెడ్డి కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇచ్చిన అనేక హామీలను ఒకటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ప్రజలను మభ్యపెట్టి 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నారని ఎద్దేవా చేశారు.

# ఏడాది ముందే నుంచి ఎన్నికల హడావిడి

చెన్నై, ఫిబ్రవరి 25, తమిళనాట ఎన్నికలకు ఏడాది సమయం ఉంది.. అయితే అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారాయి.. ముగ్గురు బడా సినీ హీరోల వైఖరి ఇందుకు ప్రధాన కారణం.. సూపర్ స్టార్ రజనీకాంత్, విభిన్న కథానాయకుడు కమల్ హసన్, మాస్ హీరో విజయ్? ఈ ముగ్గురు ఒక్కో దారిలో ఉండడం ఇప్పుడు అక్కడ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్ గా మారడానికి కారణం అయ్యాయన్న టాక్ వినిపిస్తోంది. తమిళనాట రాజకీయాలను సినీ పరిశ్రమను వేరు చేసి చూడలేం. దశాబ్దాలుగా అక్కడ రుజువైన అనుభవాలెన్నో? డీఎంకే ని దశాబ్దాలుగా బలమైన పార్టీగా నడిపిన శక్తిగా చెప్పబడే దివంగత కరుణానిధి మొదలు.. అంతటి కరుణానిధి తో విభేదించి సొంత పార్టీని స్థాపించి సక్సెస్ కొట్టిన అప్పటి సంచలన హీరో ఎం.జి.రామచంద్రన్.. కీలక బాధ్యతలు చేపట్టిన జయలలిత ఎంజీఆర్ మరణానంతరం పార్టీని లీడ్ చేసి దశాబ్దాన్నరకి పైగా పార్టీని సక్సెస్ చేయగలిగారు.. ఆ తర్వాత నటుడు విజయ్ కాంత్ కూడా పార్టీని స్థాపించి కొంతమేర తన ప్రభావం చూపగలిగారు.. అయితే దశాబ్దాలుగా సూపర్ స్టార్ రజినీకాంత్ కూడా నేరుగా రాజకీయాల్లోకి వస్తారని బలమైన చర్చ జరిగిన ఆయన మాత్రం రాజకీయాల్లోకి రాలేదు. 90వ దశకంలో డీఎంకేకి రజనీకాంత్ మద్దతు ఇచ్చిన సమయంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.. 2011లో రజనీకాంత్ ఏడీఎంకేకి ఓటు వేస్తూ ఉన్న దృశ్యాలు నిమిషాల్లో వైరల్ గా మారాయి.. ఆ ఎన్నికల్లో తన మద్దతు జయలలిత నేతృత్వంలోని ఏడీఎంకేకు ఇచ్చారన్న సంకేతాలు వెళ్లాయి.. అయితే రాజకీయంగా జయలలితతో నేరుగా రజనీకాంత్ కు ఎప్పుడూ విభేదాలు మాత్రమే చూసిన సందర్భాలు అనేకం ఉన్నాయి.. ఇద్దరి మధ్య చెప్పలేనంత వైరం అనేది ఎప్పుడు ఉండనే ఉండేది.. అవి తమిళనాడు మొత్తం తెలిసిన విషయమే.. 2017లో రజనీకాంత్ పొలిటికల్ ఎంట్రీ దాదాపు ఖాయమని వార్తలు వచ్చాయి అభిమానులతో వరుస సమావేశాలు కూడా జరిగాయి.. కానీ ఉన్నటువంటి రాజకీయాల్లోకి రావడం లేదని ఆయన ప్రకటించిన పరిస్థితిని కూడా చూశాం..రజనీకాంత్ రాజకీయాల్లోకి రావడం లేదన్న ప్రకటన తర్వాత విజయ్ రాజకీయాల్లోకి వస్తారని చర్చ జరిగింది.. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లోకి రావడమూ జరిగింది. నటుడు విజయ్ ఏర్పాటు చేసిన టీవీకె సొంతంగా కూటమిని ఏర్పాటు చేస్తుందా లేదా ఉన్న బలమైన పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తుందా అన్నది ప్రస్తుతానికి క్లారిటీ లేదు.. కానీ మొత్తానికైతే మాత్రం రాజకీయాల్లో తానేంటో చూపించాలన్న కసితో మాత్రం విజయ్ రాజకీయం చేస్తున్నట్టు తాజా పరిస్థితులు చెబుతున్నాయి. ఇక విజయ్ కంటే ముందే పార్టీని స్థాపించిన నటుడు కమలహాసన్ 2021లో పోటీ చేసి సత్తా చాటలేదు.. అయినా ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో డీఎంకె కూటమికి కమలహాసన్ మద్దతు ఇచ్చారు.. డీఎంకే ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసింది. కమల్ హాసన్ కు డీఎంకే రాజ్యసభ అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.. త్వరలో ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల్లో తొలి స్థానం కమల్ కు ఇచ్చేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.. దీంతో డీఎంకేకి కమలహాసన్ దగ్గరగా ఉండడం అనేది క్లారిటీగా ఉన్న అంశం. ఇక నటుడు రజనీకాంత్ ఒకప్పుడు డిఎంకెకి మద్దతు ఇవ్వడం ఆ తర్వాత తాను వేసిన ఓటు ద్వారా ఏటీఎం కేకే మద్దతుగా ఉన్నానన్న సంకేతాలు ఇవ్వడం ఒకసారి తీవ్రంగా చర్చ జరిగింది. రెండింటికి మించి ప్రధాని నరేంద్ర మోడీతో రజనీకాంత్ కు మంచి సాన్నిహిత్యం ఉంది. ప్రస్తుతం తమిళనాడులో జయలలిత మరణం తర్వాత మూడు ముక్కలుగా చీలిపోయిన ఏడిఎంకేని ఒక తాటిపైకి తెచ్చి కూటమిగా ఏర్పాటు చేసి ఎలాగైనా తమిళనాడులో అధికారం దక్కించుకోవాలనేది బిజెపి వ్యూహంగా ఉంది. ఈ క్రమంలోనే తాజాగా రజనీకాంత్ జయలలిత నివాసానికి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. జయంతి సందర్భంగా వెళ్లారని చెబుతున్నా.. జయలలిత భౌతికంగా ఉన్నప్పుడు ఎప్పుడూ ఇంటికి వెళ్ళని రజనీకాంత్ ఇప్పుడు వెళ్లడం.. జయలలిత మేనకోడలితో మాట్లాడి జయలలితకు నివాళులర్పించడం అనేది ప్రస్తుతం రాజకీయంగా తీవ్రంగా చర్చ జరుగుతోంది. బిజెపి వేసుకున్న ప్లాన్ లో భాగంగా ఏడిఎంకేలో వివాదాలను దూరం చేసి అందర్నీ కలిపి బిజెపికి కలిసోచ్చేలా రజనీకాంత్ వ్యవహరిస్తున్నారా..? అన్న చర్చ కూడా జరుగుతోంది. డీఎంకేకి సినీ పరిశ్రమ నుంచి కమలహాసన్.. ఇక నటుడు విజయ్ సొంతంగా పార్టీ ఏర్పాటు చేసుకోగా.. రజినీకాంత్ ను ఏడీఎంకే అనుకూలంగా మార్చుకుంటుందన్న డిస్కషన్ కూడా జరుగుతుంది.. తమిళనాడులో ముగ్గురు బడా సినీ హీరోలు తలోదిక్కుగా ఉంటున్న తాజా పరిణామాలు ఇటు తమిళనాడులో.. అటు జాతీయ రాజకీయాల్లో మోస్ట్ ఇంట్రెస్టింగ్ గా మారాయి.

## కల్పవృక్ష వాహనంపై శ్రీ కపిలేశ్వరస్వామి కనువిందు

తిరుపతి, 2025 ఫిబ్రవరి 25

తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన మంగళవారం ఉదయం 7 గంటలకు శ్రీ కపిలేశ్వరస్వామి వారు కల్పవృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు.

భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. వాహనసేవ ఆలయం నుండి మొదలై కపిలతీర్థం రోడ్, అన్నారావు సర్కిల్, వినాయక నగర్ క్వార్టర్స్, హరేరామ హరేకృష్ణ గుడి, ఎన్జిఓ కాలనీ, అలిపిరి బైపాస్ రోడ్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు.

అనంతరం అర్చకులు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు.

# బీఆర్ఎస్ లో మంత్రి పదవులు అమ్ముకున్నారు

మెదక్ ఫిబ్రవరి 25,

నర్సాపూర్ లో కాంగ్రెస్ నేతలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఏఐసిసి సెక్రటరీ విష్ణునాథ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, నీలం మధు తదితరులు పాల్గొన్నారు.

విష్ణునాథ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పని అయిపోయిందని చెప్పడానికి ఈ ఎన్నికలే నిదర్శనం. బలమైన నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత ఉన్న చోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను ఎందుకు పెట్టలేదు. బీజేపీని గెలిపించడానికే ఇక్కడ అభ్యర్థిని పెట్టలేదు. ప్రజలు బీఆర్ఎస్ చేసే పనులన్నీ గమనిస్తున్నారు. పదేళ్ళలో కేసీఆర్ ఇవ్వలేని ఉద్యోగాలు ఏడాదిలోనే రేవంత్ రెడ్డి ఇచ్చారని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ కేసీఆర్ ప్రజలను కులాలుగా విభజించి రాజకీయాలు చేశాడు. బీసీల కులగణన చేయడం మంచిది.. చాలా మంది వెనుకబడి ఉన్నారు. కానీ బీసీల్లో కులాలుగా విడిపోకుండా బీసీలందరు ఒక్కటై ఉండాలి. ఎంపీ ఎన్నికల్లో నీలం మధు ముదిరాజ్ పేరుతో ప్రచారం చేసుకుంటే మిగతా బీసీ కులాలు ఓటేయకుంటే ఓడిపోయారు. బీఆర్ఎస్ లో మంత్రి పదవులు అమ్ముకున్నారు. కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవులు అమ్మకానికి పెడితే ఫస్ట్ మల్లారెడ్డి మంత్రి అయ్యేవాడని అన్నారు.

# పోలీసు వాహనం బోల్తా.. నలుగురికి గాయాలు

సంగారెడ్డి ఫిబ్రవరి 25,

పటాన్చెరు ఓఆర్ఆర్ ఎగ్జిట్ 3 వద్ద పోలీసు వాహనం బోల్తా పడింది. పోలీస్ వాహనంలో ఉన్న నలుగురు సిబ్బందికి తీవ్ర గాయాలు అయ్యాయి. టైరు బ్లాస్ట్ కావడంతో వాహనం బోల్తా పడింది. వాహనం సైబరాబాద్ కమిషనరేట్ చెందింది. సైబరాబాద్ కమిషనరేట్ నుండి సంగారెడ్డి జైలుకు వెళ్తుండగా ఘటన జరిగింది.

======================

# వైసీపీ నేత వడిత్య శంకర్ నాయక్ పై వేటు

విజయవాడ ఫిబ్రవరి 25,

వైకాపా నేత వడిత్య శంకర్ నాయక్ పై పార్టీ వేటు వేసింది. నాయక్ ను వైఎస్ జగన్ పార్టీ నుంచి బహిష్కరించారు. రెండు రోజుల క్రితం విజయవాడ స్పా సెంటర్ లో శంకర్ నాయక్ దొరికిపోయిన విషయం తెలిసిందే. పోలీసుల రైడ్ సమయంలో శంకర్ నాయక్ మంచం కింద దూరాడు. ఆ వీడియో వైరల్ కావడంతో శంకర్ నాయక్ ను పార్టీ నుంచి వైకాపా బహిష్కరించింది. వైసీపీ హయాంలో ఎస్టీ కమిషన్ సభ్యుడుగా శంకర్ నాయక్ పని చేసాడు.

# గుండాల కోన ఘటన కలచివేసింది

విజయవాడ ఫిబ్రవరి 25,

అన్నమయ్య జిల్లా గుండాల కోన వద్ద ఏనుగుల దాడిలో వై.కోటకు చెందిన ఐదుగురు భక్తులు మృతి చెందారన్న వార్త నన్ను తీవ్రంగా కలచి వేసిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా జిల్లా యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు.

# వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి చక్రస్నానం

చెన్నై/ తిరుపతి, ఫిబ్రవరి 25

తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం ఉదయం 10.40 గంటలకు చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు అర్చకులు అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఎవరైతే బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకొంటారో వారు సమస్త పాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారు.

# ఆలపాటి కి బిజెపి మద్దతు

విజయవాడ ఫిబ్రవరి 25,

కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి పార్టీ లు బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కోరారు. పట్టభద్రులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం మండలిలో గళం విప్పగల అనుభవజ్ఞులైన నాయకులు రాజేంద్ర ప్రసాద్..గత ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి నెరవేర్చని పరిస్థితి చూశాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కల్పన కు ప్రాధాన్యత ఇస్తోంది. పట్టభద్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించి తమ హక్కుల సాధన కు బాటలు వేసుకోవాలని అన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు.

కమాన్ పూర్ కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ మనుమడు షాజన్ పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

# మద్యం సిండికేట్ చీకటి వ్యాపారం పై ధ్వజం ఉద్యమకారులను కొనేస్తున్నారు

భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 25,



భద్రాచలం కారు చీకట్లు కమ్ముకున్న మద్యం చీకటి వ్యాపారంపై మహాజన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం సిండికేట్ వ్యాపారుల ఆగడాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని ఆమె మండిపడ్డారు. ఏజెన్సీలో మద్యం సిండికేట్ చీకటి వ్యాపారం చట్ట విరుద్ధమని తక్షణమే విరమించుకోవాలని ఆమె మద్యం సిండికేట్ మాఫియా ను హెచ్చరించారు. మద్యం టెండర్లు తక్షణమే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం మద్యం టెండర్లు లైసెన్సు పొందిన ఆదివాసి వ్యాపారులు మద్యం నిర్వహించవలసిన గిరిజనేతర అగ్రవర్ణ ఆధిపత్య కులాలు చట్టాన్ని ఉల్లంఘించి మద్యం వ్యాపారం నిర్వహిస్తున్నదని ఇది సరైన విధానం కాదని ఆమె హితవు పలికారు. చట్ట ఉల్లంఘన వలన బడుగు బలహీన వర్గాల ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆమె ఉద్ఘాటించారు. పెస చట్టం ప్రకారం మద్యం వ్యాపారం గిరిజనులే చేయాలని గ్రామ సభ ఆమోదంతో మద్యం వ్యాపారం కొనసాగాలని అలా జరగకుండా ఆదివాసుల రక్షణ కవచం అయినా పీసా చట్టాన్ని తుంగలో తొక్కి తూట్లు పొడుస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి చట్టాలకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సిండికేట్ దందా వలన చిన్నాచితక కుటుంబాలు వీధిన పడుతున్నాయని యువకులు తాగి బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని దానికి కారణం మద్యం సిండికేట్ వ్యాపారమేనని ఆమె తెలిపారు. విచ్చలవిడిగా మద్యాన్ని బెల్ట్ షాపులు గా చేసి ప్రభుత్వ పాలసీకి విరుద్ధంగా వ్యవహరించడం దారుణమని ఆమె అన్నారు. మద్యం మాఫియాను అరికట్టాలని ప్రశ్నిస్తే బెదిరింపులకు గురి చేస్తున్నారని ఉద్యమకారులను డబ్బులు ఇచ్చి లొంగదీసుకుంటున్నారని ఆమె అన్నారు. అధికారుల అండదండలు రాజకీయ నాయకుల ప్రోత్సాహం వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్నాయని ఇప్పటికైనా మద్యం బెల్ట్ షాపులను రద్దుచేసి లైసెన్స్ దారులే మద్యం ప్రభుత్వ పాలసీకి అనుకూలంగా విక్రయించాలని బినామీల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# మంత్రపురిలో ప్రసిద్ధిగాంచిన పంచ శివాలయాలు

## -శివరాత్రికి ముస్తాబవుతున్న ఆలయాలు

మంథని ఫిబ్రవరి 25,



మహా శివరాత్రి పర్వదినమున పురస్కరించుకొని మంథని పట్టణంలోని శివాలయాలను అందంగా అలంకరిస్తున్నారు. ఈనెల 26న మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన మంత్రపురి లోని శ్రీ ఓంకారేశ్వర, శ్రీ భిక్షేశ్వర, శ్రీ శీలేశ్వర – సిద్ధేశ్వర, శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయాల్లో నిర్వహించబడే శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. పంచ ముఖాలు కలిగిన భోళా శంకరునికి మంత్రపురిలో ఐదు శివాలయాలు వందల సంవత్సరాలుగా ఎంతో ప్రసిద్ధిగాంచాయి. ముఖ్యంగా తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయంలో పశ్చిమ ముఖంలో వెలసిన శ్రీ భిక్షేశ్వర స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. కాశీ తర్వాత పశ్చిమ ముఖద్వారంగా వెలసిన ఏకైక శివ లింగంగా శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. శ్రీ భిక్షేశ్వర స్వామి భక్తులకు భిక్ష పెట్టేవాడుగా చెప్పబడుతుంది. గతంలో బోడగుడిగా పిలువబడే శ్రీ భిక్షేశ్వర దేవాలయానికి కీర్తిశేషులు మహావాది విస్సయ్య కుమారుడు నరసయ్య శిఖరాన్ని కట్టించారు. ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత సంతరించుకుంది. ఆలయ ముఖద్వారంలో ప్రవేశించగానే మొదట లింగ రూపంగా దక్షిణామూర్తి దర్శనమిస్తారు. అనంతరం భిక్షేశ్వర స్వామి, అన్నపూర్ణ అమ్మ వారు, నందీశ్వరుడు కొలువుతీరి ఉండడం విశేషం. గర్భగుడిలో ఎంతో పెద్దదిగా పశ్చిమ ముఖంగా శ్రీ భిక్షేశ్వర స్వామి కొలువు తీరి భక్తులకు దర్శనమిస్తుంటారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు వంటి ఎందరో ప్రముఖులు ఈ ఆలయంలోని శ్రీ భిక్షేశ్వర స్వామిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ సందర్భంగా చాగంటి తన అనేక ప్రవచనాల్లో ఈ ఆలయ ప్రాముఖ్యతను తెలుపుతూ ఎంతో మహిమాన్వితం కలిగిన ఈ ఆలయాన్ని భక్తులు దర్శించుకుంటే వారి జన్మ సార్థకం అవుతుందని తెలిపారు. శివరాత్రి పర్వదినం రోజున అర్ధరాత్రి నిషిదకాలం పెట్టడానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారికి "నిషి" దల్నాని సమర్పిస్తుంటారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఈ ఆలయంలో అర్ధరాత్రి 12 గంటలకు నిషిదలాన్ని సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. శివునికి పంచ ముఖాలు ఉన్నట్లు మంథనిలో కూడా పంచ శివాలయాలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. ప్రతి సోమవారం ఈ ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహిస్తారు. శ్రీ ఓంకారేశ్వర స్వామి, శ్రీ బిగ్గేశ్వర స్వామి, గోదావరి నది తీరంలో గల శ్రీ గౌతమేశ్వర స్వామి, శ్రీ శీలేశ్వర – శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయాల్లో నిత్యం పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అలాగే గోదావరి తీరంలో శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ సురాభాండేశ్వర స్వామి దేవాలయాల కూడా ఉన్నాయి. శివరాత్రి రోజున భక్తులు పూర్తిగా ఉపవాస దీక్ష ఆచరిస్తూ ఈ శివాలయాల్లోని స్వామివారికి నిషిదలాన్ని సమర్పిస్తూ పునీతులవుతారు.

# ఏనుగుల తొక్కిసలాట ఘటన మృతుల కుటుంబాలకు భరోసా ఇవ్వండి

విజయవాడ ఫిబ్రవరి 25,

అన్నమయ్య జిల్లా గుండాల కోన అటవీ ప్రాంతంలో ఏనుగుల తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు మృతి చెందిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారుగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అటవీ శాఖ ఉన్నతాధికారులు, అన్నమయ్య జిల్లా అధికార యంత్రాంగం నుంచి ఘటన వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మృతుల కుటుంబాలకి రూ.10 లక్షలు, క్షతగాత్రులకి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు. × మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా అటవీ ప్రాంతాల్లో ఉన్న ఆలయాలను దర్శించుకునే భక్తులకి తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించి భరోసా ఇవ్వాలని ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కు దిశానిర్దేశం చేశారు.

# నాయకన్ గూడెం రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించండి

కూసుమంచి : ఫిబ్రవరి 25,

కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నాయకన్ గూడెం గ్రామం నుంచి మిరపతోటకు కూలీలతో వెళ్తున్న ప్యాసింజర్ ఆటోను అదే ప్రాంతంలో అతివేగంగా వస్తున్న ఓ కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు అవ్వగా.... మరో పది మందికి స్వల్పగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. విషయం తెలుసుకున్న పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను మంత్రి ఆదేశించారు. ఘటన పై విచారణ చేపట్టాలని పోలీసులను ఆదేశించారు.

# గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకున్న వైయస్ జగన్ పై అనర్హత వేటు వేయాలి

విశాఖపట్నం: కేవలం అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శాసనసభకు హాజరయ్యారని .. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. మంగళవారం హోటల్ దసపల్లా లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.. గవర్నర్ అబ్దుల్ నజీర్ శాసనసభలో ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు నినాదాలు చేయడాన్ని రామ్ తప్పు పట్టారు. ఇటువంటి అప్రజాస్వామ్య చర్యకు మూల కారకుడైన వైయస్ జగన్మోహన్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని స్పీకర్ సి.హెచ్ అయ్యన్నపాత్రుడు ను బి.వి.రామ్ కోరారు. స్వయంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సోదరి.. వైయస్ షర్మిల కూడా అతని వైఖరిని తప్పుపట్టారన్నారు. 11 మంది ఎమ్మెల్యేలు పట్టుమని పదకొండు నిమిషాలు కూడా శాసనసభలో లేకపోవడం ఏమిటని అభ్యంతరం వ్యక్తం చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కొనసాగించిన ప్రజా వ్యతిరేక పాలన పై తాను ప్రజాస్వామ్యబద్ధంగా యుద్ధం చేశానన్నారు. ఈ క్రమంలోనే తొమ్మిది పాటలను విడుదల చేసి వైసిపి దుర్మార్గాలను ప్రజలలోకి తీసుకెళ్లానని తెలిపారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో కూడా జగన్ కు వ్యతిరేకంగా సమావేశాలు ఏర్పాటు చేశానని తెలిపారు.

# భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పదనం: శారదదేవి ఐఏఎస్

గుంటూరు, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25: భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పదనం అని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ యూత్ సర్వీసెస్ కమీషనర్ మరియు స్టెప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి కె శారదాదేవి ఐ ఏ ఎస్ అన్నారు. భారత ప్రభుత్వము, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర, గుంటూరు ఆధ్వర్యంలో మంగళవారం నుండి 5 రోజుల పాటు నందు జరుగు అంతరాష్ట్రీయ యువ సమ్మేళనం 2వ దశ లో భాగంగా గుంటూరు నెహ్రూయువకేంద్ర అధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ఎన్ ఎస్ ఎస్ భవన్ కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం లో ఒడిశా లోని 5 జిల్లాలైన మయూర్భంజ్, ఫుల్బాని, కలహండి, గంజాం మరియు నబరంగపూర్ జిల్లాల నుంచి మొత్తం 26 మంది యువతి యువకులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా శారదదేవి ఐ ఏ ఎస్ మాట్లాడుతూ మన దేశ ప్రజల మధ్య సాంప్రదాయకంగా ఉన్న భావోద్వేగ బంధాలను బలోపేతం చేయడం కొనసాగించడం ఇటువంటి యువ సమ్మేళనాల ద్వారా సాధ్యం అవుతుందని అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే గంగాధరావు మాట్లాడుతూ యువ అంతరాష్ట్ర సమ్మేళనాల ద్వారా వివిధ రాష్ట్రాలు %ు కేంద్రపాలిత ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు మరియు అభ్యాసాల పరిజ్ఞానం రాష్ట్రాల మధ్య మెరుగైన అవగాహన మరియు బంధానికి దారితీస్తుంది అని తద్వారా భారతదేశ ఐక్యత మరియు సమగ్రతను బలోపేతం చేస్తుంది అని అన్నారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ ప్రసాద్ దాస్ మాట్లాడుతూ నెహ్రూ యువకేంద్రాల ద్వారా రాష్ట్రాల మధ్య సంప్రదాయాలు, సంస్కృతి మరియు విలువల పరస్పర మార్పిడిని ప్రోత్సహించడానికి, 2024-25 సంవత్సరంలో 60 అంతర్ రాష్ట్ర యువజన మార్పిడి సమ్మేళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ కె రత్న షీలా మణి, రెక్టర్, ప్రొఫెసర్ దివ్యతేజ్ మూర్తి, కోఆర్డినేటర్, ఎన్ ఎస్ ఎస్, ప్రొఫెసర్ ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవి కుమార్ గౌరవ అతిథులుగా హాజరై ప్రసంగించగా, కార్యక్రమం లో సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో యువత అలరించారు.



## ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలి

చొప్పదండి ఫిబ్రవరి 25,

పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు సూచించిన ఒక ప్రణాళికతో చదివితే,ఒత్తిడిని అధిగమించి ఉత్తమ ఫలితాలు సాధిస్తారని సురభి కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ చిప్ప వీరేశం అన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలోని సురభి కాన్వెంట్ హై స్కూల్ లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ చిప్ప వీరేశం మాట్లాడుతూ బంగారు భవితకు పదో తరగతి అని, తదుపరి మీరు ఎంచుకునే విద్య కీలక మలుపునిస్తుందని అన్నారు.విద్యార్థులకు పలు విషయాలు చెప్పి విద్యార్థులలో చైతన్యం నింపారు. విద్యార్థులు పరీక్షలంటే ఒత్తిడికి లోను కాకుండా ఉపాధ్యాయులు చెప్పే ప్రణాళితో అన్ని సబ్జెక్టులపై కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలను సాధిస్తే పాఠశాలకు, మీయొక్క తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు వస్తుందని అలాగే మీ యొక్క బంధుమిత్రుల కుటుంబంలో మంచి గౌరవం లభిస్తుందని అన్నారు. మీరు చదివే ప్రతి అంశము పైతరవుతులకు ఉపయోగపడుతుందని గ్రహించి ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని శ్రద్ధతో విని ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలను సాధించగలుగుతారని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలను చూపరులను ఆకట్టుకొని ఆనందంపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిప్ప వీర నర్సయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాస్ పాటలకు పూజారుల బ్రేక్ డ్యాన్సులు

శ్రీకాకుళం ఫిబ్రవరి 25,

శ్రీకాకుళం జిల్లా మందసలో చారిత్రక శ్రీవాసుదేవ పెరుమాళ్ 16వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు రథయాత్ర నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భక్తి, భజనలకు బదులుగా మాస్ పాటలు పెట్టారు. వాటికి పూజారులు, అర్చకులు బ్రేక్ డ్యాన్సులు చేశారు. ఆలయంలో ఉండే పూజారులు ఈ డ్యాన్సులు చేశారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అవుతోంది.

## ఉపాధ్యాయులకు పెద్ద పీట

విశాఖపట్నం ఫిబ్రవరి 25,

టీడీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు.విద్య వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని,ఉపాధ్యాయులు పట్ల వైసీపీ ప్రభుత్వం దారుణంగా వ్యవరించిందని,మద్యం దుకాణాలు వద్ద ఉపాధ్యాయులను పెట్టిన ఘనత వైసీపీ కె దక్కుతుందని,విద్య రంగం అభివృద్ధి కోసం రఘువర్మ ను గెలిపించుకోవాలని,మొదటి ప్రాధాన్యత ఓటు తో రఘువర్మ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.11 సీట్లు ఉన్న జగన్ కు ప్రతిపక్ష హోదా అడిగే నైతిక హక్కు లేదని అన్నారు.

## సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

మేడ్చల్ ఫిబ్రవరి 25,

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూంకుంట పురపాలక పరిధి పోతాయిపల్లిలో ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలింది. శామీర్‌పేట పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక మహంకాళి ఆలయం వద్ద తిగుళ్ల గోపాల్ అనే వ్యక్తి ఇంట్లో బిహార్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు అద్దెకు ఉంటున్నారు. సాయంత్రం వారు టీ కాచుకునే క్రమంలో.. ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఇంట్లో నుంచి పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. అదృష్టవశాత్తు ఎవరికీ గాయాలు కాలేదు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి

కమాన్ పూర్,

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్,మెదక్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్, సీనియర్ నాయకులు మచ్చగిరి రాము, మట్ట శంకర్ కోరారు.కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత బిజెపి కార్యకర్తలపై ఉందన్నారు. బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలని సూచించారు. నిరుద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై మండలి సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారే ప్రశ్నించే గొంతుకగా మారుతారన్న విషయాన్ని విస్మరించవద్దని సూచించారు. బీసీ సంఘాల పేరుతో మద్దతు ప్రకటించడం ఓ డ్రామాగా మారిందన్నారు. అన్ని రాజకీయ పార్టీల్లో బీసీలు ఉన్నారన్నారు. ఎంత మంది బీసీలతో మాట్లాడి ఆ సంఘాలు మద్దతు తెలిపాయని ప్రశ్నించారు. ఓటు హక్కు స్వేచ్ఛతో కూడుకున్నాదని, విద్యావంతులు అభ్యర్థులను చూసి, వారి గురించి తెలుసుకుని ఎవరైతే తమ గొంతుకగా మారుతారని భావిస్తారో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. విద్యావంతుల పక్షాన బిజెపి బలపరచిన అభ్యర్థులు రాజీలేని పోరాటం చేసేందుకు ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటారన్నారు. అలాంటి బీజేపీ అభ్యర్థులకు విద్యావంతులు అముల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి -గోదావరిఖని ఏసిపీ మడత రమేష్

మంథని ఫిబ్రవరి 25,

విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాల సాధనకు మార్గం ఏర్పాటు చేసుకోవాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవ వేడుక, సీనియర్స్ వీడ్కోలు పార్టీలో ఏసీపీ మడత రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఏసీపీ మాట్లాడుతూ తల్లి తండ్రులు ఎంతో కష్ట నష్టాలకు ఓర్చి పిల్లలను ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరికను నిజం చేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. నేటి కాలంలో సెల్ ఫోన్లు మంచికి బదులు చేడుకే ఎక్కువ ఉపయోగిస్తున్నారాన్నారు. తప్పుఒప్పులు తెలుసుకొని మంచి వ్యక్తులుగా సమాజం గర్వించే విధంగా ఎదగలన్నారు. కళాశాలలో అధ్యాపకులు చెప్పిన ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. తప్పులు చేస్తేనే తమ దగ్గరకు వస్తారని, ఎలాంటి తప్పులు చేయకుండా ఉంటేనే పోలీస్ స్టేషన్ గడప తొక్కే అవసరం ఉండదన్నారు. నేటి విద్యార్థి దశలో చేసే కొన్ని అనవసర పనులు తాత్కాలికంగా ఆనందం ఇచ్చినా భవిష్యత్తును నాశనం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, మాజీ ప్రిన్సిపాల్ అంబరీష్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ వ్యవహారం..కేసీఆర్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

హైదరాబాద్ ఫిబ్రవరి 25,

మేడిగడ్డ అంశంపై కేసీఆర్ వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది ఈ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం. తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేసీఆర్, హరీష్ రావులు హైకోర్టులో సవాల్ చేశారు. లోయర్ కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తి చనిపోయాడని కోర్టుకు తెలిపారు కేసీఆర్ తరపు అడ్వకేట్. అయితే కేసు వేసిన పిటిషనర్ చనిపోయినా, పిటిషన్ మెయిన్‌టేనబుల్ అని పీపీ వాదించారు. పిటిషనర్ చనిపోయినా లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేసి మళ్లీ లోయర్ కోర్టుకు రిఫర్ చేయాలని ధర్మాసనాన్ని కోరారు పీపీ. అయితే, పీపీ వాదనలను వ్యతిరేకించారు కేసీఆర్ తరఫున లాయర్. లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేయడం అనేది సమన్స్ కేసుకకు మాత్రమే వర్తిస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది క్రిమినల్ పిటిషన్ కాబట్టి లీగల్ హైర్‌కు ఆస్కారం లేదన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

అసలేం జరిగింది:

మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో కేసీఆర్, హరీష్ రావులను బాధ్యులను చేస్తూ రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు కేసీఆర్, హరీష్ రావుకు నోటీసులు జారీ చేసింది. అయితే, జిల్లా కోర్టు తన పరిధికి మించి ఉత్తర్వులు జారీ చేసిందంటూ కేసీఆర్, హరీష్ రావు ఇద్దరూ హైకోర్టు ఆశ్రయించారు. భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరారు. దీనిపై హకోర్టులో విచారణ జరుగుతుండగానే, ఫిర్యాదుదారుడైన రాజలింగమూర్తి హత్యకు గురయ్యాడు. దీంతో పిటిషనరే చనిపోయాక పిటిషన్‌కు విచారణార్హత ఎలా ఉంటుందని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇటు పబ్లిక్ ప్రాసిక్యూటర్, అటు కేసీఆర్, హరీష్ రావు తరఫు న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మరి హైకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందా అని బీఆర్ఎస్ శ్రేణులతో పాటు సామాన్యుల్లోనూ ఉత్కంఠ నెలకొంది.

## 10వ తరగతి పరీక్షలకు పక్కా ఏర్పాట్లు చేయాలి.

జయశంకర్ భూపాలపల్లి,

10వ తరగతి పరీక్షలకు పక్కా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఆదేశించారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహణపై విద్యా, విద్యుత్, వైద్య, ఆర్టీసీ, తదితర శాఖల అధికారు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు పరీక్ష సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం కల్పనకు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో ఎస్.ఈకి సూచించారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి సౌకర్యం కల్పించాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారి కి సూచించారు.

కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు.

ఈ సమావేశంలో డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, కలెక్ట రేట్ ఏవో ఖాజా మొహినుద్దీన్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ సమన్వయ సమావేశం.

జయశంకర్ భూపాలపల్లి,

న్యాయవాదులు, బ్యాంకు మరియు ఇన్సూరెన్సు కంపెనీల మేనేజర్లు, ఆర్ టి సి సూపరింటెండెంట్ లతో నేషనల్ లోక్ అదాలత్ సమన్వయ సమావేశం మంగళవారం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ ఉ సెషన్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలనీ, సమన్వయము తో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకుంటే కలిగే లాభాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలు, ఆర్ టి సి లో పెండింగ్లో ఉన్నటువంటి ప్రీ లిటిగేషన్ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని జడ్జి గారు సూచించారు. మార్చ్ 8 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో అందరూ పాల్గొని పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేసుకోవాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, న్యాయవాదులు వేషాల రవీందర్, సంగేమ్ రవీందర్, రజినీకాంత్, ఇందరపు శివకుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి, ఎస్ బి ఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఐ సి ఐ సి ఐ, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్లు, టి జి ఎస్ ఆర్ టి సి బస్సు డిపో సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నాప్ కేసు సుఖాంతం బాలుడిని కాపాడిన పోలీసులు

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 25,

బాలనగర్ డిసిపి డివిజన్ పతేనగర్ లో ఈ నెల 23 వతేదీన 8 నెలల బాబు కిడ్నాప్ కేసు ను పోలీసులు ఛేదించారు. తల్లి గీత దగ్గర నిద్రిస్తున్న 8 నెలల బాలు డు శివం ను ఇద్దరు నిందితులు కిడ్నాప్ చేసారు. కేసు నమోదుచేసుకొన్న పోలీసులు కిడ్నాప్ కేసును చేదించి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితులు సత్యనారాయణ , సన్నీకుమార్ పాండేని రిమాండుకు తరలించారు.

## మిషన్ భగీరథ పైపు లీకేజీ కలుషితమైపోతున్న మిషను భగీరథ నీరు

జోగులాంబ ఫిబ్రవరి 25,

మిషన్ భగీరథ పైప్ వాల్ లీకేజీ తో డ్రైనేజీ గుంట గా మారింది. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం రైచూర్ రోడ్ రైల్వే బ్రిడ్జి ప్రక్కన మిషన్ భగీరథ పైపు వాల్ లీకేజై నీరు చేరి డ్రైనేజీ గుంట గా మారింది. అందులో పందులు, కుక్కలు పొర్లాడి డ్రైనేజీ గుంత గా మారిపోయింది. ఆ నీరు మిషన్ భగీరథ పైపులకు చేరి మంచినీరు కలుషితమై ప్రజలకు హాని కలిగించే ప్రమాదం ఉంది. వెంటనే మిషన్ భగీరథ జిల్లా అధికారులు , మున్సిపల్ కమిషనర్ స్పందించి చర్యలు చేపట్టగలరని ప్రజలు కోరుతున్నారు.

## బీర్ల పరిశ్రమలో కార్మికుడు మృతి

సంగారెడ్డి ఫిబ్రవరి 25,

మారేపల్లి యూబీ బీర్ల పరిశ్రమలో కార్మికుడు అనుమానాస్పద మృతి చెందాడు. మృతుడు రమేషక్ 15 రోజుల క్రితమే పనిలో చేరాడు. మృతదేహాన్ని సంగారెడ్డి జిల్లా ఆస్పత్రికి తరలించిన తర్వాత కుటుంబ సభ్యులకు సిబ్బంది సమాచారం ఇచ్చారు. పరిశ్రమలో ప్రమాదంలో చనిపోయాడంటూ కంపెనీ ముందు కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. రమేష్ ఎలా చనిపోయాడో చెప్పాలని డిమాండ్ చేసారు.

## హుస్నాబాద్ లో కలెక్టర్ మను చౌదరి పర్యటన

హుస్నాబాద్ ఫిబ్రవరి 25,

జిల్లా కలెక్టర్ ఎం.వ ను చౌదరి హుస్నాబాద్ పట్టణంలో పర్యటించారు. హుస్నాబాద్ పట్టణ ఎంట్రన్స్ లో హుస్నాబాద్ పట్టణం మీదుగా నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులను పరిశీలించారు. రహదారి ఇరువైపుల నిర్మిస్తున్న డ్రైనేజీ ని పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న నిర్మాణాల ప్రగతిని వివరించారు. అలాగే హుస్నాబాద్ పట్టణంలో జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ పనులను పది రోజులుగా పూర్తి చేయాలని, జిల్లాలో అక్కడక్కడ పెండింగ్లో ఉన్న మెదక్-ఎల్కతుర్తి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను మరియు నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు.

తరువాత ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు మరియు మహిళా శక్తి భవనం నిర్మాణానికి లెంకలగడ్డ మరియు ఉమ్మాపూర్ లలో స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, మరియు తాసిల్దార్ రవీందర్ రెడ్డి, ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ కు చూపించి వాటి విస్తీర్ణం తదితర వివరాలను అందించారు.

## శివస్వాముల ఇరుముడి కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ఫిబ్రవరి 25,

శివరాత్రి సందర్భంగా శివస్వాములు శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనం కోసం ఇరుముడులతో బయలుదేరుతున్న సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి వీడ్కోలు పలికారు. గురుస్వామి ధర్మయ్య యాదవ్,అంజి గురుస్వామి, తోటశ్రీను, బెంగాలీ.రఘు స్వాములు, సాదరంగా ఆహ్వానించి నిరంజన్ రెడ్డి ని సన్మానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దీక్ష చేసిన స్వాములు సురక్షితంగా స్వామి దర్శనం చేసుకోవాలని కోరారు. ఆ కార్యక్రమంలో గట్టు యాదవ్, నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్. తిరుమల్,నాగన్న యాదవ్,బండారు. కృష్ణ, దేవర్ల.నరసింహ,( పభాకర్,ఇమ్రాన్,చిట్యాల.రాము,ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

యాదాద్రియదాద్రి తిరుమల దేవస్థానం శ్రీ స్వర్ణగిరి మహాక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఆరవ రోజైన మంగళవారం ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సుప్రభాతం తో మేల్కొలిపి నిత్యారాధనలు పూర్తి చేశారు. అనంతరం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ద్వార తోరణ పూజ నిర్వహించి యాగశాల ప్రవేశం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభతో నయాజోష్

## తెలంగాణ రాష్ట్రంలో పట్టభద్రులు కీలకం

## ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరిన సీఎం

కరీంనగర్, ఫిబ్రవరి 25(భారత శక్తి):తెలంగాణ రాష్ట్ర సాధనలో పట్టభద్రులది కీలకపాత్ర అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నరేందర్ రెడ్డికి మీరిచ్చే ఒక్క అవకాశం తెలంగాణ విద్యావ్యవస్థలో మార్పుకు ముందడుగన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్, మంచిర్యాల, కరీంనగర్ పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారాస అధినేత కేసీఆర్, ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం కోసం పోరాడిన పట్టభద్రుల కోసం కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. సిఎం సభతో ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో మార్పు చోటుచేసుకుంది.కాంగ్రెస్ లో నయా జోస్ తో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది, నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని అంటున్నారు నాయకులు.

:: ఏమీ చేయలేదని మాపై దుష్ప్రచారం::

కేసీఆర్ అవసరం రాష్ట్రానికి లేదని ప్రజలు తీర్పు ఇచ్చారు. రాష్ట్రంతో పేగుబంధం తెంచుకుని పార్టీ పేరు కూడా మార్చుకున్నారు. చేసింది చాలు ఇక ఫామ్ హౌస్ లో విశ్రాంతి తీసుకోవాలని ప్రజలు ఆయనకు చెప్పారు. ప్రజలు తిరస్కరించినా కేసీఆర్లో మార్పు రాలేదు. ఫామ్ హౌస్లో కూర్చుని ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారు. పదేళ్లపాటు ఏమీ చేయని భారాస నేతలు ఇవాళ మమ్మల్ని తప్పుపడుతున్నారు. ఏడాదిలోనే మేం ఏమీ చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారు. పదేళ్లపాటు నోటిఫికేషన్లు ఇవ్వలేదు. ఇచ్చిన వాటి మీద వాళ్లే కేసులు వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చింది. 11వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. గత ప్రభుత్వం పదేళ్లపాటు టీచర్లకు పదోన్నతులు, బదిలీలు కల్పించలేదు. మా ప్రభుత్వం రాగానే వాటిని పూర్తిచేశాం.

::నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా 65 ఐటీఐలు::

చదువుతున్న యువతలో నైపుణ్యాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. టాటా సంస్థతో కలిసి 65 ఐటీఐలను నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా మార్చాం. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. క్రీడల్లో యువత రాణించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. నిజామాబాద్కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్ కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చి రూ.2కోట్ల ప్రోత్సాహక నగదు అందజేశాం. క్రికెటర్ సిరాజ్ కు ఎన్నో మినహాయింపులతో గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చాం..పారా అథ్లెట్ వరంగల్ బిడ్డ జివాంజీ దీప్తికి ఇంటిస్థలం తో పాటు 25లక్షల నగదు అంద జేశారు.కేసీఆర్ చేసిన అప్పులకు ప్రతి నెలా రూ.600 కొట్ల వడ్డీ కడుతున్నాం.26.50లక్షల మంది రైతులకు రూ.2లక్షల చొప్పున రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు రూ.500 బోనస్ వచ్చి ఉంటే కాంగ్రెస్కు ఓటు వేయండి. మిగులు బడ్జెట్తో ఉన్న తెలంగాణను కేసీఆర్ రూ.7లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశారు. ఆ అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. కేసీఆర్ పాలనలో ఏనాడూ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనజీతాలు రాలేదు. ఉద్యోగులు రిటైర్ అయితే వాళ్లకు బెనిఫిట్స్ ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కేసీఆర్ రూ.8వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు. దేశంలో ఎవరూ చేయని సాహసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. రాహుల్గాంధీ ఆశయం మేరకు రాష్ట్రంలో కులగణన



సర్వే పూర్తిచేశాం. వందేళు గా జరగని కులగణనను సమర్థంగా నిర్వహించాం" అని రేవంత్ అన్నారు.

తెలంగాణలో మోదీ ఉద్యోగాలు ఇచ్చింది ఇద్దరికే అని

తెలంగాణలో 8 మంది భాజపా ఎంపీలను గెలిపిస్తే కేంద్రం నుంచి వారు సాధించిందేటని సీఎం రేవంత్రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడ్డాక 55వేలకు పైగా ప్రభుత్వ ఉ ద్యోగాలు ఇచ్చామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాలలో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం మాట్లాడారు.

11 ఏళ్ల మోదీ పాలనలో రాష్ట్రానికి ఏం చేశారు?

ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు?2014, 2019 ఎన్నికల ప్రచారంలో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని చెప్పారు. ఆ లెక్కన 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. తెలంగాణలో రెండు ఉ ద్యోగాలు మాత్రమే ఇచ్చారు. ఒకటి కిషన్రెడ్డికి మరొకటి బండి సంజయ్కు వీరికి కాకుండా ఇంకెవరికైనా ఇచ్చారా? ఇన్ని వేలమందికి ఉద్యోగాలు ఇవ్వని భాజపాకు ఓటు అడిగే హక్కు ఎక్కడిది?

మా ప్రభుత్వం వచ్చాక మొత్తం 55,163 మందికి ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామకపత్రాలు అందజేశాం. డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు టెట్ నిర్వహించాం. 11 వేల మంది టీచర్ల నియామకం చేపట్టాం. పోలీసుశాఖలో 15 వేల మందికి ఉ ద్యోగాలు ఇచ్చాం. 6వేలకు పైగా పారామెడికల్ సిబ్బందిని నియమించాం. నేను చెప్పింది అబద్ధమైతే మాకు ఓటు వేయొద్దు. నిజమని నమ్మితే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించండి.

గొర్రెల స్కామ్, ఫార్ములా ఈ-రేసు కేసులు పెడితే

పేపర్లన్నింటినీ ఈడీ తీసుకెళ్లింది. ఫోన్ ట్యాపింగ్ కేసును అడ్డుపెట్టుకుని లోక్సభఎన్నికల్లో భాజా ప్రభాకర్రావు, కేసులో నిందితులుగా ఉన్న మంత్రి బండి సంజయ్ ఎందుకు భారత్కు రప్పించడం లేదు? వాళ్లని మన దేశానికి రప్పించండి. ట్యాపింగ్ కేసులో ఏం చేయాలో మేం అది చేస్తాం. ఆర్ఆర్ఆర్ భూసేకరణకు భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అడ్డంగా పడుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్రెడ్డి, ఈటల కలిసి రాష్ట్రం అభివృద్ధి కాకుండా కుట్రలు చేస్తున్నారు. హైటెక్ సిటీ కట్టింది మేమే. ఫ్యూచర్ సిటీ కట్టేది కూడా మేమే" అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# జర్నలిస్టుల దాడుల కమిటీ పునరుద్ధరణకి సహకరిస్తా : జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

## - జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద బీమా పత్రాలు అందజేత



ములుగు జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (భారత శక్తి) : జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని త్వరలో పునరుద్ధరిస్తానని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో టీఎస్ జె యూనియన్ అంద చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను ఆ యూనియన్ ములుగు జిల్లా సభ్యులకు మంగళవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందచేశారు. అనంతరం టీఎస్ జేయు ములుగు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను కలిసి జర్నలిస్టుల దాడుల కమిటీనీ పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు గల సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ నీ కోరారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్, గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్,ఉపాధ్యక్షుడు నగపురి హరినాథ్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, ఈసీ మెంబర్లు కవ్వంపల్లి అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు, గంద్రత్ విజయకుమార్, పెండెం భిక్షపతి,చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కవ్వంపల్లి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన జి ఎస్ ఆనంద్

## పార్టీలోకి స్వాగతం పలికిన టీ చిప్

కరీంనగర్, ఫిబ్రవరి 25(భారత శక్తి):కరీంనగర్ తెలంగాణ చౌక్ వ్యవస్థాపకులు, తెలంగాణ జి ఎస్ ఆనంద్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జి ఎస్ ఆనంద్ అనుచరులతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు. ఆనంద్ తో పాటు నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మ బషీర్, బీసీ సంఘాల నాయకులు సిహెచ్ లక్ష్మీరాజం. కే కుమార్ ఏ మల్లేశం డాక్టర్ రహీంలు చేరగా వారి పార్టీ కందువాలతో స్వాగతం పలికారు. ఈ



కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్, నాయకులు ఆకార భాస్కర్ రెడ్డి, వైద్యులు అంజన ప్రసాద్, ఎండి తాజ్, నాత శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి ఇవ్వని కాంగ్రెస్ కు ఓటు వేస్తే పట్టభద్రుల సమస్యలెట్లా?

## బీజేపీ అభ్యర్థులను గెలిపించాలన్న బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్




కరీంనగర్, ఫిబ్రవరి 25(భారత శక్తి):అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల్లో భాగంగా నిరుద్యోగుల కు ప్రతి నెల రూ 4 వేలు అందిస్తామని హామీ ఇచ్చి నేడు నిరుద్యోగులందరిని మోసం చేసిందని , నిరుద్యోగుల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 నెలలైనా నిరుద్యోగ భృతి ఇవ్వలేని దుస్థితిలో ఉందని, ఒక్కో నిరుద్యోగికి రూ.54 వేలు ప్రభుత్వం బాకీ పడిందని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ తెలిపారు. మంగళవారం కరీంనగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి ఇవ్వలేనోళ్లు నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, ఏటా జాబ్ క్యాలెండర్ లాంటి ప్రధాన అంశాలతో నిరుద్యోగ యువతీ యువకులను నిలువునా మోసం చేసిందన్నారు. పట్టభద్రుల సమస్యల పట్ల గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని , అందుకే నేడు మొఖం లేక ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి కి వచ్చిందన్నారు. గత సీఎంకెసిఆర్అడుగుజాడల్లోనేసీఎం రేవంత్ రెడ్డి నడుస్తున్నారని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు . కాంగ్రెస్ పాలనలో పట్టభద్రులకు ఏ లాంటి న్యాయం జరిగే పరిస్థితి కనబడడం లేదన్నారు. నిరుద్యోగ సమాజానికి అండగా నిలిచి , పట్టభద్రుల సమస్య పరిష్కారం కోసం గళం విప్పింది , కొట్లాడింది , ఉద్యమించింది, కేవలం బిజెపి, బీజేవైఎం మాత్రమేనన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. అందుకే జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఆనాడు 317 జీవో కు వ్యతిరేకంగా కొట్లాడి, ఉపాధ్యాయులకు అండగా నిలిచిన బిజెపికి నేడు ఉపాధ్యాయులు అందరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని , బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, రాష్ట్ర కార్యదర్శి యువ క్రాంతి, కార్యాలయం కార్యదర్శి అరవింద్,జిల్లా ఉపాధ్యక్షులు బోడ్డు అశోక్,గుండారపు సంపత్,తోట సాయి,అజయ్,సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పారపల్లి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి ఈసంపల్లి మహేష్,జోన్ అధ్యక్షులు పొన్నాల రామ్, శ్రీమంతుల అక్షయ్,తోట సతీష్ లు పాల్గొన్నారు.

# రామప్ప కు ప్రత్యేక బస్సు సర్వీసులు



ములుగు, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25:శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులకు సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ రామప్పకు ప్రత్యేక బస్సు సర్వీసులను

హనుమకొండ నుండి రామప్పకు ఉదయం 6.30 గంటల నుండి ప్రతి గంటకు ఒక బస్సును ములుగు నుండి రామప్పకు మధ్యాహ్నం 2.30 నుండి , 15 నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశామని వరంగల్ 2డిపో మేనేజర్ జ్యోత్స్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భక్తుల రద్దీని బట్టి మరిన్ని బస్సు సర్వీసులను నడుపడానికి సిద్ధముగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

## -ప్రెస్ మీట్ లో జేపీసీ ప్రకటన



సంగారెడ్డి(గుమ్మడిదల)భారతశక్తి ప్రతినిధి(ఫిబ్రవరి 25:): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోనీ ప్యారా నగర్ లో డంపు యార్డు ఏర్పాటు కు వ్యతిరేకంగా కొనసాగుతున్న నిరసనలకు రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. ఇప్పటికే జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన నిరసన కార్యక్రమాలు ఉధృతంగా కొనసాగుతుండగా ఎమ్మెల్సీ ఎన్నికలను జేఏసీ పిలుపుతో అఖిలపక్ష నాయకులు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఏకాభిప్రాయంతో బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికల్లో ఓటు వేయకూడదు అని వెల్లడించారు. ప్రభుత్వం తమ న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరించే వరకు ఈ పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేఏసీ కమిటీ నాయకులు సభ్యులు అఖిలపక్ష పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో శివరాత్రి క్రికెట్ టోర్నమెంట్

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25:సంగారెడ్డి జిల్లాగుమ్మడిదల మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి గురువారం ఉదయం 6 గంటల వరకు స్థానిక యువజన నాయకులు కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు మంగళవారం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల యువకులను ప్రోత్సహిస్తూ శివరాత్రి పర్వదినాన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక వెంకటేశ్వర టాకీస్ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్ల నడుమ పోటీలు జరుగుతాయన్నారు. టోర్నమెంట్లో పాల్గొనే జట్లు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. టోర్నమెంట్ ఆర్గనైజర్లుగా నరేష్ రాజశేఖర్ రాకేష్ రవి బికరం దాస్ అంజన్న గౌడ్ సురేష్ సాయి హరీష్ ఆశు జగదీష్ అరవింద్ కేతన్ దీపక్ వ్యవహరిస్తారని తెలిపారు. జాగరణ సందర్భంగా నిర్వహిస్తున్న పోటీలను క్రికెట్ అభిమానులు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# కాంగ్రెస్, బిజెపి లు దొందు దొందే కాంగ్రెస్ ఓటమి భయంతో సిఎం బహిరంగ సభలు:బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి



కరీంనగర్, ఫిబ్రవరి 25(భారత శక్తి):సిఎం రేవంత్ రెడ్డి కరీంనగర్ లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత కేసీఆర్ పై అసభ్య పదజాలంతో దూసించడాన్ని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు తీవ్రంగా ఖండించారు. సిఎం కెసిఆర్ ను దూషించి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నీ సోదరుడు అంటూ సంబోధించడాన్ని చూస్తే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటే నని ప్రజలకు అర్థం అయిందన్నారు..మంగళవారం కరీంనగర్ లో గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు పొన్నం అనిల్ కుమార్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తీవ్రమైన వ్యతిరేకత మొదలైందని, ప్రజా పాలన అంత మోసం తో కుడినదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం లో మొట్టమొదటి సారిగా ముఖ్యమంత్రి హోదాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో పాల్గొనడం చూస్తే ఓడిపోతామనే భయంతో సభలు నిర్వహించారని మండిపడ్డారు. సభల్లో కొద్ది మంది మాత్రమే పట్టభద్రులు ఉన్నారని, మిగితా వారు మంత్రం పార్టీ కార్యకర్తలు, కూలీలు అన్నారు. హుటాహుటిన బహిరంగ సభలు ఏర్పాటు చేయడాన్ని రామకృష్ణారావు తీవ్రంగా తప్పుబట్టారు. ఓటమి సిఎం ఒప్పుకున్నారని గుర్తుచేశారు..తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి ఏమిచేయకున్న తమ ప్రభుత్వం చేస్తుందని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సిఎం సభ నడిచినంత సేపు స్పందన ఏమి లేదని, పట్టభద్రులు తెలివైన వారని ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేసారు. 2023 సార్వత్రిక ఎన్నికల అంశాలు తీస్తారని గ్రాడ్యుయేట్లుకు ఇచ్చిన వాగ్దానాలు పరిష్కరిస్తారని ఆశించారని గుర్తుచేశారు. ఎప్పటిలాగా కెసిఆర్ కుటుంబం పై దాడి చేయడం తప్పా మరోటి లేదని ప్రజలకు అర్థం అయిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పట్టభద్రుల ఓట్లు గాంధీ పేరు చెబితే రావని గ్రహించి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చేసిన మంచి పనులను గుర్తు చేసుకున్నారని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ నాయకులు పాల్గొన్నారు.

# మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), పిబ్రవరి 25:

మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్. పై నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, టౌన్ ప్లానింగ్, సుడా, కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ప్రాసెస్ చేసి పరిష్కరించాలని, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల వద్ద అధికంగా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను 3 దశలలో స్క్రూటినీ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ భూములు, కోర్టు కేసులు, నీటి వనరుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. పరిధిలో లేకుండా క్లియర్ గా ఉన్న భూముల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ఆమోదించాలని తెలిపారు.

రెవెన్యూ శాఖ పరిధిలో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీకి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని అన్నారు. రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు వారి సిబ్బందికి ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ కోసం ప్రతిరోజు లక్ష్యాలు నిర్దేశించాలని అన్నారు. అవసరమైన సిబ్బందిని డిప్యూట్ చేసుకుని లక్ష్యం పూర్తి చేయాలని తెలిపారు.

మన దగ్గర ఉన్న సమయంలో పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ ఎలా పూర్తి చేయాలో పక్కా ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో 14 బృందాలు ఏర్పాటు చేయాలని, ప్రతి బృందానికి రోజుకు లక్ష్యాలు నిర్దేశించుకుని పని చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. కు అవసరమైన మేర లాగిన్ లు రెవెన్యూ , నీటిపారుదల శాఖ వారీగా చేయాలని, అవసరమైన సిబ్బంది డిప్యూటేషన్ కోసం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు.

నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీ చేసే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో నీటి వనరుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. లో ఉండవద్దని అన్నారు. పట్టణంలో నాలాల ఆక్రమణ కాకుండా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిశీలించాలని, లేఅవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అప్రోచ్ రోడ్డు, ప్లాట్ల మధ్య రోడ్డు సరిగా ఉండే విధంగా చూడాలని అన్నారు.

సమీక్ష లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో దరఖాస్తులను ఫాస్ట్ ట్రాక్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఆర్.ఐలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాల్లో భారత్ ను అగ్రగామిగా నిలిపిన ప్రధాని నరేంద్రమోది: నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ అధ్యక్షుడు వి. సత్యనారాయణగౌడ్



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25: ప్రపంచ దేశాల్లో భారత్ ను అగ్రగామిగా నిలిపారని ప్రధాని నరేంద్రమోది 11 ఏళ్లుగా దేశానికి అందిస్తున్న సేవలు రికార్డు సృష్టిస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే, భాజపా నాయకుడు నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, భాజపా నాయకుడు, నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ అధ్యక్షుడు వి. సత్యనారాయణగౌడ్ అన్నారు. నిర్మల్ గ్రామీణ మండలం మేడిపల్లి, నీలాయిపేట్, అనంతపేట్ గ్రామాల్లో మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత దేశ ఆర్థిక వ్యవస్థను ఐదో స్థానంలో నిలిపిన ఘనత ప్రధానిదని కొనియాడారు. అవినీతి లేని సమర్థవంతమైన పాలన అందిస్తూ, దేశం కోసం, ధర్మం కోసం అవిశ్రాంతిగా పాలన కొనసాగిస్తున్నారని,ఆయన అందిస్తున్న అత్యుత్తమ పాలనను ఆమోదించడం లో భాగంగా భాజపా బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సి. అంజిరెడ్డికి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓట్లను వేసి గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో అంకితభావంతో కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకట రమణారెడ్డి, సీనియర్ నాయకుడు జమాల్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు అనిల్, నాయకులు చింతలపల్లి సాయా రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, లవ కుమార్ గౌడ్, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

తుర్కపల్లి, ఫిబ్రవరి 25): పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యల దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని, లేదంటే చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. సోమవారం ఆయన తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది వివరాలు, హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి సిబ్బంది పని వివరాలను అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్ కల్పన కోర్టు కేసు రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించడం లేదని ఆగ్రహం వ్యక్తంచేస్తూ మెమో జారీ చేశారు. రిజిస్ట్రేషన్‌కోసం వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధరణిలో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ దేశ్యానాయక్‌ను ఆదేశించారు. సమయ



ఎాలన పాటించకపోతే అధికారులు, సిబ్బందికి చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యాలయం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మండల సర్వేయర్ వద్ద సర్వేకోసం ఉన్న దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని, కుల ధ్రువీకరణ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, మీ సేవలో ఉన్న దరఖాస్తులు, ఇతర సేవలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలన్నారు.

బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలి

మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 127 పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఎమ్మెల్సీ ఎన్నిక ల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన ఎనిమిదో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో తెలుగు చదివించారు. విద్యార్థులకు ఆయనే భోజనం వడ్డించి భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని మాదాపూర్ పల్లె దవాఖానాను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పేదలకు మెరుగైనా సేవలు అందించాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ దేశ్యానాయక్ ఉన్నారు.

బీబీనగర్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ హనుమంతరావు ఉపాధ్యాయులకు సూచించారు. బీబీనగర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. అదే విధంగా ఆధార్‌సెంటర్‌ను పరిశీలించి ప్రాథమి క పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 125వ పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహణ సిబ్బందికి, ఓటర్లకు అసౌకర్యాలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించా రు.ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్న మ ధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. ఆ యనవెంట తహసీల్దార్ శ్రీధర్, ఆర్ఐవెంకట్ రెడ్డి ఉన్నారు.బొమ్మలరామారం, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బాగా చదివి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్ పరిశీలించిన అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు ఇష్టంతో చదువుకోవాలన్నారు.

# అట్టహాసంగా బేబి సైనిక్ స్కూల్ 3 వ వార్షికోత్సవం తరంగ్ ఉత్సవాలు: కరస్పాండెంట్ తాళ్ళపెల్లి స్వామి గౌడ్



భారత శక్తి ప్రతినిధి, హనుమకొండ, ఫిబ్రవరి 25.గోపాలపూర్ రోడ్డులో గల శివాని విద్యాసంస్థల్లో ఒకటైన బేబి సైనిక్ హైస్కూల్లో పాఠశాల 3వ వార్షికోత్సవాన్ని మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు పాఠశాల కరస్పాండెంట్ తాళ్ళపెల్లి స్వామి,జ్యోతి దంపతులు ప్రజ్వలనతో ప్రారంభించారు.విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రతిభను చాటారు.సాయంత్రం వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ వేషధారణల్లో ముస్తాబై పాల్గొని ఆకట్టుకున్నారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా విద్యార్థుల చేత పలు నృత్య ప్రదర్శనలు,నాటక ప్రదర్శనలు జరిగాయి.అంతకు ముందే నిర్వహించిన క్విజ్, ముగ్గుల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు కార్యక్రమంలో బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ తాళ్ళపెల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ శివాని విద్యాసంస్థలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని, రేపటి పౌరులను తయారుచేస్తున్నాయని, విద్యతో పాటు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నాయన్నారు. విద్యార్థులను అభినందించారు.అనంతరం ప్రధానోపాధ్యాయురాలు సల్మ తబస్సుమ్ మాట్లాడుతూ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఉత్సవంలో పాఠశాల డైరెక్టర్లు జి.రవీందర్,జి.సురేందర్ రెడ్డి, వి.చంద్రమోహన్,టి. రాజు, ఎస్ రమేష్,ఏ.మురళీధర్, వి. సురేష్,ఎస్.సంతోష్ రెడ్డి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, బోధన-బోధనేతర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఎండ కాలాన్ని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య లేకుండ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి:సీపీఐ

ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), పిబ్రవరి 25:రోజు రోజుకి ఎండల తీవ్రత పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం డిమాండ్ చేశారు. స్థానిక లెనిన్ నగర్లో చాన అధ్యక్షతన ముఖ్యుల సమావేశం జరిగింది. సలాం మాట్లాడుతూ ఇప్పుడే 3రోజులకు 2రోజులకు ఒక సారి 20 నిమిషాలు మాత్రమే నీళు వస్తున్నాయని రానున్న రోజుల్లో పరిస్థితి ఏట్ల ఉంటుందో అర్థం చేసుకోవచ్చని అందుకోసమే అధికారులు ముందు జగ్రత్త చర్యలు తీసుకోవాలని గతంలో ఖమ్మం నగరం ఒకటే ఉండేది, ఇప్పుడు చుట్టు పక్క ప్రాంతాలు మొత్తం ఖమ్మం కార్పొరేషన్లో కలిసాయి. మనకు జనాభాకు సరిపడే అంత వాటర్ఫిల్టర్ బెల్ట్స్ సమధ్యం లేదు. రోజంతా ఫిల్టర్ అయితే రెండు రోజులకు ఒక సారి నీళ్లు వస్తున్నాయని అందుకోసమే ఖమ్మం లో స్టోరేజ్ ట్యాంక్ ని ఏర్పాటు చెయ్యాలని వాటర్ ఫిల్టర్ బెల్ట్ సమధ్యాన్ని పెంచాలని ముందు జాగ్రత్తగా జనరేటర్ ను ఏర్పాటు చెయ్యాలని స్పేర్ లో మోటార్స్ నీ పెట్టాలని ఇప్పుడే మోటర్స్ కలిపోతున్నాయని రెండు రోజులు నీళ్ళు రావట్లేదని అందుకోసమే మోటార్స్ నీ ముందు జాగ్రత్తగా ఏర్పాటు చేసుకోవాలని సీపీఐ డిమాండ్ చేస్తుంది. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్, జల నరసింహారావు, చాన,రెహమాన్,కలేశ, రఫీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసం

## కేంద్రాల నిర్వహణకు మరిన్ని సౌకర్యాలు

## విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా






కరీంనగర్, ఫిబ్రవరి 25(భారత శక్తి): భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగ చిన్నారుల్లో మనోవికాసం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని కేంద్రాలలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా అన్నారు.మానకొండూర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి మంగళవారం సందర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో, భవిత కేంద్రంలోని సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. భవితా కేంద్రాల నిర్వహణకు కావలసిన అవసరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి దివ్యంగా విద్యార్థులతో ముచ్చటించారు. టీచింగ్ మెటీరియల్ ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో గల రాష్ట్రంలోని అన్ని భవిత కేంద్రాల్లో ఒకే టైం టేబుల్, సిలబస్ ను నిర్ణయించి అమలు చేస్తామని అన్నారు. భవితా కేంద్రంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ప్రత్యేక డైరీని నిర్వహించాలన్నారు. అవసరమైన టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ సమకూరుస్తామని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున భవిత కేంద్రాల్లో రెయిలింగ్ తో కూడిన ర్యాంపులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి భవితా కేంద్రంలో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వివరాలతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైన కేంద్రంలో స్పీచ్ థెరపిస్టుని నియమించుకోవాలని, అవసరమైన సౌకర్యాలను సమకూర్చుకోవాలని తెలిపారు. భవిత కేంద్రం పరిధిలోని వి.వోలు సందర్శించి సేవలను పరిశీలించాలని అన్నారు. అన్ని భవిత కేంద్రాలకు రంగులు వేయించాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. అవసరమైన చోట స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లను నియమించాలని కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

::దివ్యాంగుల పునరావాస కేంద్రం పరిశీలన::

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి సందర్శించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఏయే కారణాలవల్ల పిల్లలను పునరావాస కేంద్రానికి పంపిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది బోధిస్తున్న అంశాలను, ఫీల్డ్ సిబ్బంది తీసుకుంటున్న చర్యలను ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

::లక్ష్యం దిశగా ముందుకు సాగాలి::

కరీంనగర్ లోని మల్కాపూర్ రోడ్ లో గల ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సందర్శించారు. పాఠశాలలోని కంప్యూటర్ గదిని, తరగతి గదులు, విద్యార్థుల హాస్టల్ సముదాయం, డైనింగ్ హాల్ పరిశీలించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఆత్మవిశ్వాసం ముందు వైకల్యం అడ్డురాదని అన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన తబలా వాయిద్యం పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, విద్యాధికారి జనార్ధన్, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సమస్యను పరిష్కరించకపోతే ఎమ్మెల్సీ ఎన్నికలు బహిష్కరణ

ఆదిలాబాద్ : దశాబ్ద కాలంగా ఎదురకొంటున్న రోడ్డు సమస్యను తీర్చకపోతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయమని భీంపూర్ మండల గ్రాడ్యుయేట్ జేఏసి ) హెచ్చరించింది. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ కమిటీ సభ్యులు నరేష్ రెడ్డి మాట్లాడారు. ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న తమ ప్రాంత రోడ్డు సమస్య ను ఎదుర్కొంటూనే ఉందన్నారు.

పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన పట్టించుకున్న నాథుడే కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఎన్నికల్లో పార్టీల నాయకులు హామీలు ఇస్తూ ఓట్లు దండు కుంటున్నారన్నారు. రోడ్డు సమస్య తీర్చడం ప్రభుత్వంతో కాకుంటే మండలాన్ని పక్కనున్న మహారాష్ట్రలో కలపాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో దశలవారీగా రోడ్డు సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు.

గ్రామాల్లో ఏ నాయకున్ని, అధికారులను తిరగనివ్వబోమని , తామే స్వయం పాలన చేసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో బొంత నితిన్, శైలందర్ యాదవ్, నితిన్ యాదవ్, లతీఫ్, శ్రీనివాస్ యాదవ్, ఆయా గ్రామాల గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు.



# పాక్ జట్టు.. అబ్బో ఘోరం : సీనియర్ల విమర్శలు

స్వయంగా ప్రధానమంత్రే వచ్చి మనం భారత్‌పై గెలవాల్సిందే అని చెప్పినా పాక్ ఓడిపోవడంతో ఆ దేశ మాజీ క్రికెటర్లు భగ్గుమంటున్నారు. ఆ దేశ లెజెండరీ ఆల్‌రౌండర్ వసీం అక్రమ్ స్పందిస్తూ దేశ క్రికెట్‌లో భారీ మార్పులు అవసరమన్నాడు. పీసీబీ, సెలక్టర్ల పనితీరు తీవ్రంగా తప్పుపట్టాడు. ఆడలేకపోతున్న సీనియర్లను జట్టు నుంచి నిర్దాక్షణ్యంగా తప్పించి కొత్తవారికి అవకాశం ఇవ్వాలన్నాడు. పాక్ బౌలింగ్ ఘోరంగా ఉందని మండిపడ్డాడు. "గత ఐదు మ్యాచ్‌ల్లో మా బౌలర్లంతా 60 నగటుతో 24 వికెట్లు మాత్రమే పడగొట్టగలిగారు. ఈ ఏడాది అమెరికా, ఒమన్ సహా వన్డేలు ఆడే 14 జట్లలో అత్యంత దారుణమైన బౌలింగ్ యావరేజీ ఉన్న రెండో జట్టు పాకిస్థానే. ఈ జట్టును చూసి పీసీబీ ఛైర్మనే నిరాశ చెందారు. అవసరమైతే మార్చాలని కోరాడంటే సెలక్షన్ ఎంత దారుణంగా ఉందో ఊహించుకోండి. ఆ సమయంలో వీరంతా కలిసి ఓ గంట సమావేశమై.. మళ్లీ అదే జట్టుతో వచ్చారు. ఓటమికి కెప్టెన్ కూడా బాధ్యత తీసుకోవాలి. పాక్ జట్టు 18 ఓవర్లు బౌలింగ్ చేయగానే పాక్ ఫ్యాన్స్ మైదానాన్ని వీడటం గమనించాను. దేశ చరిత్రలో ఇలాంటి దృశ్యాలు నేను చూడలేదు" అని వసీం అక్రమ్ మండిపడ్డాడు.

ఇది రాజకీయ సెలక్షన్..

పాక్ జట్టు సెలక్షన్ కమిటీని సీనియర్లు తప్పుపడుతున్నారు. తాజాగా అఫ్రిది స్పందిస్తూ.. ఒక రెగ్యులర్ ఓపెనర్‌ను పక్కనపెట్టి, ఒక స్పిన్నర్‌తో మెగా టోర్నీకి వెళ్లడమేంటని ప్రశ్నించారు. "గ్లోబల్ ఈవెంట్లకు వెళ్లే జట్టు సెలక్షన్ చాలా కీలకం. దీనిని చాలా ముందుగానే.. మెరుగ్గా నిర్వహించాలి. జట్టులోకి ఫహీమ్ అష్రాఫ్, కుష్‌దిల్ షా ఎంపిక పూర్తిగా రాజకీయం. ఉపఖండంలో స్పిన్నర్లు అవసరం. జట్టులో మరో స్పెషలిస్ట్ స్పిన్ బౌలర్‌ను ఎంపిక చేయాల్సింది" అని పేర్కొన్నారు.

ఇదేం బ్యాటింగ్: ఇజాజ్ అహ్మద్

పాక్ జట్టుపై మాజీ బ్యాటర్ ఇజాజ్ అహ్మద్ మండిపడ్డారు. కనీసం 50 ఓవర్లపాటు మైదానంలో నిలవలేని బ్యాటింగ్ ఉన్న జట్టు నుంచి విజయాన్ని ఏం ఆశిస్తామని ఎద్దేవా చేశాడు. తమ జట్టు బ్యాటర్లు నాణ్యమైన స్పిన్నర్లను ఎదుర్కోలేరు. అలాగే సీమర్లను తట్టుకోలేరని పేర్కొన్నాడు.

భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో పాక్ బ్యాటర్లు అమూల్యమైన పవర్‌ప్లే సహా తొలి 26 ఓవర్లలో చేయాల్సినంత నష్టం చేశారు. స్వేచ్ఛగా ఆడాల్సిన సమయంలో డాట్‌బాల్స్‌తో కాలయాపన చేశారు. తొలి 26 ఓవర్లలో పడిన 156 బంతుల్లో 100 డాట్‌బాల్స్ ఆడారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. భారత జట్టులోని అక్షర్, కుల్దీప్, హర్షిత్‌లు దాయాది బ్యాటర్లను బాగా కట్టడి చేశారు. స్వేచ్ఛగా ఆడే రిజ్వాన్ కూడా పరుగులకు అవస్థలు పడ్డాడంటే అర్థం చేసుకోవచ్చు.

# దుబాయ్‌లో భారత్ మ్యాచ్‌లు.. అక్కసు వెళ్లగక్కిన ఇంగ్లాండ్ మాజీలు



: ఛాంపియన్స్ ట్రోఫీ ()లో టీమ్‌ఇండియా వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచి సెమీస్‌కు చేరింది. టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తుండగా.. భారత మ్యాచ్‌లు మాత్రం దుబాయ్‌లో నిర్వహిస్తున్నారు. సెమీ ఫైనల్ మ్యాచ్ కూడా దుబాయ్‌లోనే జరగనుంది. ఒకవేళ భారత్ ఫైనల్ చేరితే ఆ మ్యాచ్ కూడా యూఏఈలోనే నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించారు. భద్రతా కారణాల వల్ల టీమ్‌ఇండియాను పాకిస్థాన్‌కు పంపడానికి భారత్ నిరాకరించిన విషయం తెలిసిందే. అయితే, టీమ్‌ఇండియా ఒకే వేదికలో మ్యాచ్‌లు ఆడుతుండటంపై ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్‌లు మైకేల్ అథర్టన్ నాజర్ హుస్సేన్ అక్కసు వెళ్లగక్కారు.

ఇతర జట్ల మాదిరిగా ఎక్కడికి వెళ్లకుండా ఒకే మైదానంలో మ్యాచ్‌లు ఆడటం భారత్‌కు కలిసొస్తుందని వ్యాఖ్యానించారు. 'టీమ్‌ఇండియా దుబాయ్‌లో మాత్రమే మ్యాచ్‌లు ఆడటం వల్ల ఎంతవేరకు ప్రయోజనం పొందుతుందో కచ్చితంగా చెప్పడం కష్టమైన పని. కానీ, ఎంతో కొంత బెనిఫిట్ జరుగుతుంది. భారత్ ఒకే వేదికలో మ్యాచ్‌లు ఆడుతుంది. ఇతర జట్ల మధ్య మాదిరిగా ఆ జట్టు ఎక్కడికి ప్రయాణించాల్సిన అవసరం లేదు. ఒకే స్టేడియంలో ఆడితే అక్కడి పరిస్థితులపై ఫోకస్ పెట్టవచ్చు' అని మైకేల్ అథర్టన్ అన్నాడు.

నాజర్ హుస్సేన్ (కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. 'ఒకే వేదికలో మ్యాచ్‌లు ఆడటం కలిసొచ్చే అంశం. యూఏఈ పిచ్‌లు స్పిన్‌కు అనుకూలిస్తాయనే అంచనాలతో టీమ్‌ఇండియా ఎక్కువ మంది స్పిన్నర్లను ఎంపిక చేసింది. ఇంగ్లాండ్, పాకిస్థాన్‌లాంటి టీమ్‌లు ఒకరిద్దరూ స్పిన్నర్లనే ఎంపిక చేశాయి. పాకిస్థాన్‌లో మ్యాచ్‌లు ఆడే జట్లు అక్కడి పరిస్థితులకు అనుగుణంగా ప్లేయింగ్ %శ×%లను ఎంచుకోవలసి ఉంటుంది. అంతేకాకుండా ఆ వాతావరణానికి అలవాటు పడాలి. కాబట్టి.. ఒకే వేదికలో మ్యాచ్‌లు ఆడటం ప్రయోజనం చేకూరుస్తుంది' అని నాజర్ హుస్సేన్ పేర్కొన్నాడు. ఆస్ట్రేలియా ఆటగాడు పాట్ కమిన్స్ కూడా ఈ విషయంపై స్పందించాడు. భారత్ ఇప్పటికే బలమైన జట్టని, భారత్ దుబాయ్‌లో మ్యాచ్‌లు ఆడటం ఆ జట్టుకు మరింత అడ్వాంటేజ్‌గా మారిందన్నాడు.

# ధోనీ లాంటి వ్యక్తి కూడా పాక్ జట్టుతో ఏమీ చేయలేడు: సనా మీర్



ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు పేలవ ప్రదర్శన ఇచ్చింది. దీంతో సొంత ఆటగాళ్లపై మాజీ క్రికెటర్లు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. తాజాగా పాక్ ఆటతీరుపై మాజీ మహిళా కెప్టెన్ సనా మీర్ (స్పందించారు. ఆటగాళ్ల ఎంపిక సరిగా లేదని వ్యాఖ్యానించారు.

"ప్రస్తుతం 15 మంది ఆటగాళ్లున్న పాక్ జట్టుకు.. ఎమ్ఎస్ ధోనీ లేదా యూనిస్ ఖాన్ లాంటి వ్యక్తులను కెప్టెన్‌గా నియమించినా ఈ జట్టుతో ఏమీ చేయలేరు. నేను మ్యాచ్ చూస్తుండగా నా స్నేహితుడి నుంచి ఒక మెసేజ్ వచ్చింది. భారత్ స్కోర్ 100/2.. ఇక మ్యాచ్ చేజారినట్టే అని రాసుంది. జట్టును ప్రకటించినప్పుడే నాకు తెలుసు ఈ మ్యాచ్ మన చేజారిపోయిందని బదులిచ్చా" అని సనా మీర్ తెలిపారు.

"నియమాలకు అనుకూలంగా జట్టు ఎంపిక జరగలేదు. 15 మందితో కూడిన ఆ జట్టును ప్రకటించినప్పుడే టోర్నీలో సగం మ్యాచ్‌లు ఓడినట్టే అని అనుకున్నా. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో జరిగిన గత రెండు సిరీస్‌లలో ఆడిన కీలక ఆటగాళ్లను సెలక్షన్ కమిటీ తొలగించింది" అని ఆమె విమర్శించారు. కాగా.. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా న్యూజిలాండ్, భారత్‌తో జరిగిన మ్యాచుల్లో ఆతిథ్య పాకిస్థాన్ పరాజయం పాలైన సంగతి తెలిసిందే. ఆ తర్వాత తదుపరి మ్యాచుల నుంచి ఆ జట్టు నిష్క్రమించింది.

# సమయం, సందర్భం ఉండవా?: వసీం అక్రమ్

అక్రమ్



దుబాయ్: ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లో భారత ఓపెనర్ శుభ్‌మన్ గిల్‌ను ఔట్ చేసినప్పుడు, పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ అతణ్ని సాగనంపుతున్నట్లుగా సంజ్ఞ చేయడాన్ని ఆ జట్టు మాజీ కెప్టెన్ వసీం అక్రమ్ తప్పుబట్టాడు. "అదో అద్భుతమైన బంతి. కానీ అబ్రార్ సంబరాల మీదే నా అభ్యంతరం. దేనికైనా సమయం, సందర్భం ఉండవా? జట్టు గెలుస్తున్నప్పుడు సంబరాలు చేసుకుంటే పర్వాలేదు. కష్టాల్లో ఉన్నప్పుడు వికెట్ లభిస్తే వినయంగా ఉండాలి. కానీ అలా జరగలేదు. అతనికి చెప్పడానికి ఎవరూ లేరు. ఆ సంబరం అన్నింటినీ చంపేసింది. అయిదు పరుగులకు ఏడు వికెట్లు తీసినప్పుడు నేను అర్థం చేసుకోగలను. అబ్రార్ వ్యవహరించిన తీరు సరిగా లేదు. టీవీలో చూస్తున్నప్పుడు అలాగే అనిపించింది" అని అక్రమ్ తెలిపాడు.


# ఇది బుర్ర లేని జట్టు: షోయబ్ అక్తర్



దుబాయ్: ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ చేతిలో ఓడిన పాకిస్థాన్ జట్టుపై ఆ దేశ మాజీ ఫాస్ట్‌బౌలర్ షోయబ్ అక్తర్ మండిపడ్డాడు. ప్రస్తుత పాకిస్థాన్ బుర్ర లేని జట్టు అని అతనన్నాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసిన కోహ్లిపై అక్తర్ ప్రశంసలు కురిపించాడు.

"పాక్‌తో మ్యాచ్ ఆడాలని చెప్పినప్పుడు కోహ్లి సన్నద్ధతతో వచ్చి సెంచరీ సాధిస్తాడు. కోహ్లీకి హ్యాట్సాఫ్. అతనో సూపర్ స్టార్. తెల్ల బంతి క్రికెట్ లక్ష్య ఛేదనలో ఎదురులేని మొనగాడు. ఆధునిక క్రికెట్లో గొప్ప ఆటగాడు. అతను నిజాయతీ కలిగిన వ్యక్తి. 14,000 పరుగులు మైలురాయిని అధిగమించాడు. అతను 100 సెంచరీలు చేస్తాడని ఆశిస్తున్నా. ఇక భారత్ చేతిలో పాక్ ఓటమితో నేను నిరాశ చెందలేదు. ఏం జరుగుతుందో నాకు ముందే తెలుసు. ప్రపంచమంతా ఆరుగురు బౌలర్లతో ఆడుతుంటే పాక్ అయిదుగురిని ఎంపిక చేయలేదా? బౌలర్లకు బదులుగా ఇద్దరు ఆల్‌రౌండర్లతో ఆడటం బుర్ర లేని, అర్థరహిత నిర్ణయం. దీనికి ఆటగాళ్లను మాత్రమే నిందించలేం. వాళ్లు కూడా జట్టు మేనేజ్‌మెంట్ మాదిరే తెలివి తక్కువాళ్లు.

# ఆర్సీబీకి ఎకిల్‌స్ట్రోక్



బెంగళూరు: యూపీ వారియర్స్‌కు అదిరే విజయం. ఒత్తిడిలో నిలిచిన ఆ జట్టు సూపర్ ఓవర్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఓడించింది. సోమవారం మొదట ఆర్సీబీ 6 వికెట్లకు 180 పరుగులు చేసింది. ఎలీస్ పెర్రీ (90 నాటౌట్‌బీ 56 బంతుల్లో 9ఐ4, 3ఐ6), డానీ వ్యాట్ (57బీ 41 బంతుల్లో 4ఐ4, 3ఐ6) మెరిశారు. ఛేదనలో యూపీ తడబడినా.. ఆఖర్లో సోఫీ ఎకిల్‌స్టోన్ (33బీ 19 బంతుల్లో 1ఐ4, 4ఐ6) మెరుపులతో స్కోరు సమం చేసింది. మొదట సూపర్ ఓవర్లో (కిమ్ గార్త్ బౌలింగ్) యూపీ వికెట్ నష్టానికి 8 పరుగులే చేసింది. ఛేదన ఆర్సీబీకి సులభమే అనిపించింది. కానీ ఎకిల్‌స్టోన్ అద్భుత బౌలింగ్‌తో ఆ జట్టుకు మళ్లీ అడ్డుపడింది. స్మృతి మంధాన, రిచా ఘోష్‌లకు కళ్లెం వేసిన ఆమె 4 పరుగులే ఇచ్చి యూపీని గెలిపించింది.

యూపీ తడబాటు: భారీ ఛేదనలో యూపీ ఆరంభంలో బాగానే ఆడింది. ఓపెనర్లు కిరణ్ నవ్‌గిరె (24), దినేశ్ వృంద (14) జంట 2.4 ఓవర్లలో 30 పరుగులు జత చేసింది. కానీ తర్వాత రేణుక, స్నేహ్‌రాణా విజృంభించడంతో యూపీ 72/4తో తడబడింది. కిరణ్, వృంద%రి%లను రేణుక పెవిలియన్ చేర్చగా.. కెప్టెన్ దీప్తి శర్మ (25), తాలియా మెక్‌గ్రాత్ (0)లను స్నేహ్‌రాణా ఔట్ చేసింది. ఈ స్థితిలో శ్వేత సెహ్రావత్ (31) నిలిచినా.. ఆమెకు మరో ఎండ్ నుంచి సహకారం కొరవడింది. శ్వేతతో పాటు షినెల్ హెన్రీ (8) కూడా ఔట్ కావడంతో యూపీ 134/8తో ఓటమి అంచున నిలిచింది. బెంగళూరు విజయం లాంఛనమే అనుకున్న దశలో.. ఎకిల్‌స్టోన్ చెలరేగిపోయింది. సైమా (14)తో కలిసి యూపీ ఆశలను సజీవంగా ఉంచింది.

భారత శక్తి
బుధవారం, 26 ఫిబ్రవరి 2025

# పశువైద్య శిబిరం లో మందుల పంపిణి

హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)ఫిబ్రవరి25:మంగళవారం పలు వేల్పుల గ్రామంలో వడ్డేపల్లి పశువైద్యాధికారి డాక్టర్ సి. హెచ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత పశు వైద్య శిభిరంలో చూడి పరీక్షలు నిర్వహించి, చూడి కట్టని పశువుల ఇబ్బందులను నిపుణుల ద్వారా పరిక్షించి తగిన మందులను పంపిణీ చేశారు, గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు, దూడలకు నట్టల మందులు అందచేశారు, నట్టల నివారణ వలన కలిగే లాభాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ విజయభాస్కర్, సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ బాలోజి, డాక్టర్ రఘు బాబు, డాక్టర్ ఎస్.పి.రెడ్డి, డాక్టర్ తిరుపతి, డాక్టర్ వెంకట్ రాజు, మామునూరులో ఉన్న ప్రాంతీయ పశుసంవర్ధక శాఖ శిక్షణ కేంద్రంనకు శిక్షణకొరకై విచ్చేసిన 25 నూతన పశు వైద్యాధికారులు,



సిబ్బంది రాకేష్ రెడ్డి, వంశీ, ఆకేష్, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపుకోసం ప్రచారం

## పాల్గొన్న మంత్రి పొన్నం, టీపీసీసీ చిప్ మహేష్ కుమార్



కరీంనగర్, ఫిబ్రవరి 25(భారత శక్తి):పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీ చైతన్య స్కూల్ లో మంగళవారం తిమ్మాపూర్ లో ఉపాధ్యాయులతో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ లు ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం తర్వాత కూడా మీ అందరి ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది లోన్ 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేసామని చెప్పారు.సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇచ్చామన్నారు.ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ అందిస్తున్నామని ఆలోచించి ఓటువేసి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.చదువుకున్న మేధావులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడాలని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించి, బిజెపి అభ్యర్థిని ఓడించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బలరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి సీరియల్ నెంబర్ 2 ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు



కరీంనగర్, ఫిబ్రవరి 25(భారత శక్తి):నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుక విద్యావేత్త, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి డీ వై ఎఫ్ ఐ జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. మంగళవారం డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వము సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి గత 11 సంవత్సరాల నుండి నిరుద్యోగులను ఉద్యోగ ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వము స్థానిక పరిశ్రమలు ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయకుండా బడా కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ నిరుద్యోగులను ఉద్యోగాలు కల్పించకుండా యువతకు నిరాశకు గురిచేసిన మోడీ ప్రభుత్వాన్ని స్థానిక పట్టభద్రుల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి శాసనమండలిలో యువత పక్షాన ప్రశ్నించే గొంతుక నరేందర్ రెడ్డిని శాసనమండలిలో పంపాలని ఆయన యువతను కోరారు. రాష్ట్రం నుండి బిజెపి8 గురు ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి యువతకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. యువతకు కేంద్ర ప్రభుత్వము ఓటు బ్యాంకింగ్ నే ఉపయోగించి వదిలేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం వల్ల నిరుద్యోగ యువత ఆత్మబలిదానాలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వాన్ని తగిన గుణపాఠం చెప్పాలంటే పట్టుభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. దేశంలో రోజురోజుకు మతోన్మాదం పెరుగుతుంది కానీ విద్య అందని ద్రాక్షల దేశవ్యాప్తంగా నిరుపేద విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం విద్యకు దూరం చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జి లక్పతి నాయక్ ఏ భాస్కర్ గిరిజన సంఘం నగర కార్యదర్శి జి రవీందర్ నాయక్ నాయకులు శివ సింహాద్రి రాజేష్ రమేష్ రాజేందర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో కేంద్ర మంత్రుల పాత్ర ఏమిటో చెప్పాలి: టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

## ఆల్ఫోర్స్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు తథ్యం

కరీంనగర్, ఫిబ్రవరి 25(భారత శక్తి):కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ వి దిగజారుడు వాఖ్యలు అని, తనకు ఓటేసిన మిత్రులు బాధపడుతున్నారని, ప్రతి ఎన్నికల్లో ఇండియా అంటే బిజెపి అని, పాకిస్థాన్ కాంగ్రెస్ అని పార్టీలను కలపడం అవగాహన రాహిత్యానికి అద్ధంపడుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఎంపీపై తీవ్రస్థాయిలో అనడం సరికాదన్నారు.స్వతంత్ర భారతదేశంలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కుల గణన సర్వే చేశామని, సమగ్ర కుటుంబ సర్వే ఆఫీసియల్ కాదు. ఆది ఒక్క రోజులో చేసిన తప్పుల తడక అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 56 శాతం బీసీ లు ఉ న్నట్లు చూపెట్టామని చెప్పారు.మంత్రి బండి సంజయ్ వాస్తవాలు తెలుసుకోకుండా వ్యాఖ్యానిస్తున్నా రని వాటిని ఖండించారు. కేసీఆర్,



మండిపడ్డారు. మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ బిడ్డ గా సంజయ్ కు కేంద్రంలో స్థానం రావడం మాకు సంతోషంమే కానీ కేంద్ర మంత్రిగా కొనసాగుతూ అర్ధ రహితమైన ఆరోపణలు చేయడం సరికాదని సిఎం పై చేసిన వాఖ్యలు ఖండించారు.ప్రతి అంశంలో భారతదేశాన్ని పాకిస్తాన్ ను హిందువు ముస్లిం లను ముడిపెట్టడం, ఏ ఎన్నికలైన సరే మత విద్వేషాలు రెచ్చగొట్టడం సంజయ్ కు పరిపాటిగా మారిందని, మతాల మధ్య చిచ్చుపెట్టే ధోరణి విడాలని, అది తనకు మంచిదన్నారు.దుబాయ్ లో జరిగిన ఇండియా పాకిస్తాన్ మ్యాచ్ లో భారత్ గెలువడాన్ని హర్శిస్తున్నమని చెప్పారు. ఇండియా పాకిస్థాన్ పై గెలిస్తే అదేదో బీజేపీ గెలిపించినట్టు క్రికెట్ అంశాన్ని రాజకీయాలకు ముడిపెట్టడం సిగ్గుచేటన్నారు.పట్టభద్రుల ఎన్నికలు రాష్ట్ర స్థితిగతులు రాష్ట్ర అంశాలను అవగాహనతో ఓటు వేసే అంశం అని దానికి క్రికెట్ కు ముడిపెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల పదేళ్లుగా చీకటి లోపాయికారి ఒప్పందం మరోసారి బయటపడిందనీ దానికి ఈ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని నిలపకుండ బీజేపీ కి మద్దతుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. సోమవారం ఉమ్మడి నిజామాబాద్ ,కరీంనగర్ లో జరిగిన సమావేశాలు విజయవంతం కావడంతో బీజేపీ పార్టీకి దిమ్మతిరిగి ఓటమి బయంతో కారుకూతలు కుస్తున్నారని ధ్వజమెత్తారు.

::ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం::

ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం అయిందని, ఈ విజయాన్ని ఎవరు ఆపలేరని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వం లో తీసుకుంటున్న అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు మీరు పది సంవత్సరాల్లో చేసిన దానిపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. ఒక సంవత్సర కాలంలో 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని,మీరు 10 ఏళ్లలో 50 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేని బిజెపి కా ఓట్లు వేసేది ఆలోచించి ఓటును నరేందర్ రెడ్డికి వేయాలని కోరారు.

ప్రజలు విజ్ఞత తో ఆలోచించి ఓటు కరాబు చేసుకుంటా ఓటు వేయాలని సూచించారు. కేటీఆర్ ఫార్ములా ఈ రేసు అవినీతి పై అంశం పై బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇవ్వలేదు. కేటీఆర్ హరీష్ రావు లాంటి వారికి కూడా 28 వరకు అవకాశం ఇస్తున్నామని సహకరించాలని కోరారు. గుజరాత్ గురించి మాట్లాడే బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడు ఎందుకు అభివృద్ధికి ఏమి చేసినావో, ఏమి తెచ్చావో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు, అలాగే బండి సంజయ్,కిషన్ రెడ్డి కేంద్రం నుండి రావాల్సిన నిధులు ,మెట్రో రైల్ నిధులు , ఫోర్త్ సిటీ, బడ్జెట్ లో అన్యాయం జరుగుతుంటే ఒక్కసారైనా మాట్లాడారా...?

ఈరోజు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారనీ మండిపడ్డారు. అడుగడుగున మత రాజకీయాలు చేస్తూ ఓట్లు అడగడమేనా, బండి సంజయ్,కిషన్ రెడ్డి లు రాష్ట్ర అభివృద్ధిలో మీ పాత్ర ఏంటి? చెప్పాలని కోరారు. దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా కుల సర్వే చేసి విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పుతే ఓర్వలేక అసత్యపు ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదు.బీసీ ను అధ్యక్ష పదవి నుండి తొలగించి కిషన్ రెడ్డి నీ చేస్తే బీసీ లకు అన్యాయం జరగలేదా.అని నిలదీశారు. దానిపై బీజేపీ ఎందుకు సమాధానం చెప్పలేదని, అప్పుడు ఎక్కడ పోయింది సిద్ధాంతమని విరుచుకుపడ్డారు.

రెడ్డి ముఖ్యమంత్రి అయిన బీసీ కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధం చేస్తుండడం హర్షించదగినదా కదా అని మండిపడ్డారు.

బీసీ లను అణగదొక్కుతున్న బీజేపీ కి ఓటేస్తారా...? బీసీ లకు సర్వం చేస్తున్న కాంగ్రెస్ కి ఓటేస్తారా పట్టభద్రులు ఆలోచించాలని కోరారు.

సోషల్ మీడియా లో అనైతికంగా అబద్ధపు ప్రచారానికి ,వీడియోలను మార్ఫింగ్ చేయడానికి బీజేపీ విచ్చలవిడగ వాడుతుందని, ప్రజలు గమనించి, బి ఆర్ ఎస్ అభ్యర్థిని ఎందుకు పెట్టలేదు పట్టభద్రులు గమనించాలి.. ఎవరికి సహాయానికి చేయడానికి అభ్యర్థిని పెట్టలేదని చెప్పారు. పట్టభద్రులు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయండి.

మీ అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి మంచి మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ, అయిల్ ఫేడ్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు బొమ్మ శ్రీరామ్, ఏంది తాజ్, విర దేవేందర్ లు పాల్గొన్నారు.

# మాది ఇండియా టీం....కాంగ్రెస్ ది పాకిస్తాన్ టీం

**14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా?**

**12.5 శాతం ముస్లిం జనాభాలో 10.8 శాతం మందిని బీసీల్లో కలుపుతామంటే ఎందుకు ఒప్పుకుంటాం?**

**దమ్ముంటే సీబీఐ విచారణ కోరండి...దోషులందరి సంగతి తేలుస్తాం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

కరీంనగర్, ఫిబ్రవరి 25(భారత శక్తి): బీజేపీది ఇండియా జట్టయితే పాకిస్తాన్ జట్టు గెలవకున్న సంబురాలు చేసుకునే ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్ ది పాకిస్తాన్ జట్టని, ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్ లోనూ గెలుపు బీజేపీదే. పాకిస్తాన్ ను చిత్తు చేసి తీరుతామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్ధమాని సవాల్ విసిరారు. తాము గతంలోనే సవాల్ చేస్తే సీఎం తోకముడిచిన విషయాన్ని గుర్తు చేశారు. మంగళవారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డిలతో కలిసి మంత్రి మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ గెలిస్తే పట్టభద్రుల, టీచర్ల ఆకాంక్షలను నెరవేరుస్తామన్నారు.కుల గణనకు మేం వ్యతిరేకం కానేకాదని, బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. తెలంగాణలోనూ ఎప్పటి నుండో దూదేకుల కులాలకు రిజర్వేషన్లు అమలుకు మేం ఏనాడూ అభ్యంతర పెట్టలేదని చెప్పారు. నూటికి 88 మందికిపైగా ముస్లింలను బీసీల్లో కలిపి నిజమైన బీసీల పొట్టకొడతారా?. ముస్లింలందరినీ బీసీల్లో చేర్చి బిల్లు పంపితే ఎందుకు ఆమోదించాలి? 60 లక్షల మంది బీసీల జనాభా ఎట్లా తగ్గిందో సమాధానం చెప్పాలి. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 56 శాతం జనాభా ఉందని నాటి మంత్రులు కేటీఆర్, హరీష్ అసెంబ్లీలో చెబితే ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పారిపోయారని, మీరు వాళ్లను అరెస్ట్ చేయకుండా పారిపోయేలా చేసిందే కాంగ్రెస్. మీరు విదేశాలకు పంపిస్తే వేం పట్టుకురావాలా? కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని పోలీసులు చెప్పిన తరువాత కూడా ఆయనకు కనీసం నోటీసు కూడా ఎందుకు ఇయ్యలేదని ఆరోపించారు.యమునా, గంగా, సబర్మతి ప్రక్షాళనకు అతి తక్కువ ఖర్చుతో చేశారని, కాంగ్రెస్ అగ్రనేత అల్లుడి కోసం రూ.15 వేల కోట్ల ఖర్చుయ్యే మూసీ ప్రక్షాళనను రూ.1.5 లక్షలకు పెంచి కమీషన్లు దొబ్బాలనుకుంటే కేంద్రం ఎందుకు సహకరించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రెవిన్యూలో అత్యధిక షేర్ హైదరాబాద్ దే.... కానీ ఆదిలాబాద్, ములుగు వంటి వెనుకబడిన జిల్లాలకు అధిక నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది? అట్లని హైదరాబాద్ కు అన్యాయం చేసిందని అనుకోవాలా? అని ప్రశ్నించారు.వరి వేస్తే ఉరేనని కేసీఆర్ అంటే రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి కూడా వరి వేయుద్దు.వేస్తే నష్టపోతారని రైతులను హెచ్చరిస్తున్నారు. మీకు, బీఆర్ఎస్ పాలనకు తేడా ఏముంది? ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు పడ్డా నీటి కటకట ఎందుకొచ్చింది? మీ అసమర్థత, పొరుగు రాష్ట్రానికి నీటిని దోచిపెట్టడంవల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రా రెడ్డి, మాజీ మేయర్ వై. సునీల్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి జే. సంగప్పలు పాల్గొన్నారు.



# అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల ఆక్రమణల క్రమబద్ధీకరణ: డిఆర్వో విశ్వేశ్వర నాయుడు

కడప, ఫిబ్రవరి 25(భారత శక్తి ): అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల ఆక్రమణల క్రమబద్దీకరణపై ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరుతో భూముల క్రమబద్ధీకరణకు మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వము జీవో నెంబర్ 30 ద్వార జారీ చేసిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. సదరు పథకము ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్ని క్రమబద్ధీకరిస్తారు. నివాస గృహాలు నిర్మించడం ద్వారా చేసిన ఆక్రమణలు మాత్రమే పరిగణనలోనికి తీసుకొనబడుతాయి. మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్లో నిర్దేశిత స్థలాలు, లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, ఇతర జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ చేయరు. ఆర్సీసీ రూఫ్/ఆల్బెస్టాస్ రూఫ్ను ఇటుక గోడలతో నిర్మించి ఉ ండవచ్చు. క్రమబద్ధీకరణకు రిజిస్టర్డ్ డాక్యుమెంట్, ఆస్తిపన్ను చెల్లింపు, విద్యుత్తు బిల్లు, వాటర్ బిల్లులను ఆధారముగా పరిగణనలోకి తీసుకుంటారు.రాష్ట్ర ప్రభుత్వం 2019 అక్టోబరు 15ను కటాఫ్ డేట్ గా తీసుకుంది. ఆ తేదీ కంటే ముందు ఆక్రమించిన ప్రభుత్వభూమిని నివాస గృహము నిర్మించుకున్నవారికి నిబంధనలు అనుసరించి భూముల్ని క్రమబద్ధీకరిస్తారు. ఈ క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేర్లపైనే జారీచేస్తారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తారు. 301 గజాల కంటే ఎక్కువ భూమి ఆక్రమణలో ఉంటే సాధారణ రిజిస్ట్రేషన్ విలువతోనే క్రమబద్ధీకరిస్తారు.ఈ క్రమబద్ధీకరణకు దరఖాస్తులను 2025 డిసెంబరు 31వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో స్వీకరిస్తారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అర్హులైన వారు ధరఖాస్తు చేసుకొని కంప్యూటరు జెనరేటెడ్ రశీదును పొందవలెను. వీటిపై గ్రామ వీఆర్వో, వార్డు అధికారులు విచారణ జరిపి ఆయా ప్రాంతాలను బట్టి తహసిల్దార్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లకు నివేదికలు ఇస్తారు. వాటిని సబ్ డివిజనల్ కమిటీలో చర్చించి ఆమోదిస్తారు. ఆ తర్వాత లబ్ధిదారుల ఎంపికపై ఆదేశాలు ఇస్తారు. వాటి ఆధారంగా తహసిల్దార్ కన్వేయెన్స్ డీడ్ల రూపంలో క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఇస్తారు. రెండేళ్ల తర్వాత లబ్ధిదారులకు ఆ భూములపై శాశ్వత హక్కులు ఇస్తారని డిఆర్వో ఆ ప్రకటనలో తెలిపారు.

# సూర్య భార్యగా లింగ వివక్షను ఎదుర్కొన్నాను : నటి జ్యోతిక

ప్రముఖ నటి జ్యోతిక గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తెలుగుతో పాటు తమిళం హిందీ సినిమాల్లో నటించి




మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో మాస్, ఠాగూర్, షాక్ వంటి సినిమాల్లో నటించి సూపర్ హిట్లు అందుకుంది. తమిళ హీరో సూర్యను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ భామ ఆ తర్వాత చెన్నైకి షిఫ్ట్ అయ్యింది. అయితే దాదాపు 26 ఏండ్ల తర్వాత మళ్లీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది జ్యోతిక. ఇప్పటికే రాజ్ కుమార్ రావు నటించిన శ్రీకాంత్ సినిమాతో పాటు షైతాన్ సినిమాలో హీరోయిన్‌గా నటించి ప్రశంసలు అందుకుంది. ఇక ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కిన తాజా వెబ్ సిరీస్ 'డబ్బా కార్టెల్()' ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 28 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది జ్యోతిక. తాజాగా ఒక ప్రమోషన్‌లో మాట్లాడుతూ.. తాను కూడా లింగ వివక్షను ఎదుర్కొన్నట్లు తెలిపింది.

లింగ వివక్ష( అనేది ప్రస్తుతం రోజువారిలో జరిగే ఒక విషయంగా మారిపోయింది. నేను సూర్యను పెళ్లి చేసుకున్నా కూడా సమాజంలో ఇప్పటికి లింగ వివక్షను ఫేస్ చేస్తూనే ఉన్న. నేను ఎప్పుడైన ఇంటర్వ్యూలలో సూర్యని పెళ్ళి చేసుకున్నందుకు అదృష్టవంతురాలిని అని చెబితే.. ప్రజలు సూర్య చాలా మంచి వాడు అంటారు. అదే విషయంలో సూర్య నన్ను పెళ్లి చేసుకుని అతడు సంతోషంగా ఉన్నాడని చెబితే.. సూర్య ఎంత మంచి వాడు భార్య గురించి ఇంతలా ఆలోచిస్తున్నాడు అంటారు. ఇందులో నేను ఎక్కడ కనిపించను. ఎందుకంటే సమాజం అలా చిత్రీకరిస్తుంది.

చివరికి వస్తువుల విషయంలో కూడా మేము లింగ వివక్షను ఎదుర్కొంటాం. నేను ఒక కారు లేదా ఇంకా ఏదైన వస్తువు కొన్నప్పటికి దాని ఫీచర్లు చూడాల్సింది వేరొకరు అనే ధోరణి ఉంది. ఎందుకంటే ఆడవాళ్లు బాగా నిర్ణయాలు తీసుకోలేరు అనే చిన్నచూపు ఉంటుంది. కొన్నిసార్లు అయితే ఇది మా గుర్తింపుకి కూడా సంక్షోభం కలిగించే స్థాయికి చేరుకుంటుందని ఆమె పంచుకుంది.

# తప్పుడు వార్తలను ప్రచారం చేయడం సిగ్గుచేటు.. కాంగ్రెస్ పార్టీపై ప్రీతి జింటా ఆగ్రహం

కాంగ్రెస్ పార్టీపై బాలీవుడ్ ప్రముఖ నటి ప్రీతి జింటా తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంక్‌లో ఆమె తీసుకున్న రూ.18 కోట్ల రుణం మాఫీ అయ్యేందుకు నటి తన సోషల్ మీడియా ఖాతాలను బీజేపీకి అప్పగించిందని కేరళ కాంగ్రెస్ పార్టీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలపై నటి తాజాగా స్పందించింది. ఈ మేరకు హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడింది.



%తన సోషల్ మీడియా ఖాతాలను తానే సొంతంగా నిర్వహించుకుంటున్నానని స్పష్టం చేసింది. ఎవరికీ ఇవ్వలేదని తెలిపింది. తన రుణాన్ని ఎవరూ మాఫీ చేయలేదని పేర్కొంది. పదేండ్ల కిందటే బ్యాంకు నుంచి తాను రుణం తీసుకొని తీర్చేశానని స్పష్టం చేసింది. కాంగ్రెస్ పార్టీ చేసిన పోస్ట్ చూసి తాను షాక్ అయ్యానని చెప్పింది. తనపై ఇలా తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది.

కాగా, సోమవారం కేరళ కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. నటి ప్రీతి జింటా తన సోషల్ మీడియా ఖాతాలను బీజేపీకి అప్పగించినందుకు న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంక్‌లో ఆమె తీసుకున్న రూ.18 కోట్ల రుణం మాఫీ అయ్యిందని ఆ పోస్ట్‌లో ఆరోపించింది. గత వారం ఆ బ్యాంకును మూసేయడంతో డిపాజిటర్లు రోడ్డున పడ్డారని పేర్కొంది. ఈ మేరకు ఈ పోస్ట్‌కు ప్రీతి జింటా ఫొటోను చూడా జత చేసింది. దీనిపై నటి తాజాగా స్పందించింది.

# కనికరం లేని క్రూరత్వం

'హిట్' ఫ్రాంచైజీలో ఇప్పటివరకూ వచ్చిన రెండు సినిమాలూ భారీ



విజయాలను అందుకున్న విషయం తెలిసిందే. తొలి భాగంలో విశ్వక్‌సేన్, మలిభాగంలో అడివి శేషు కథానాయకులుగా నటించగా, ఈ మూడో భాగంలో స్టార్ హీరో నాని హీరోగా నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. తొలి రెండు భాగాలను తలదన్నేలా మూడో భాగాన్ని దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కిస్తున్నారని చిత్ర బృందం చెబుతున్నది.

%సోమవారం హీరో నాని పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టీజర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. పోలీసులను కలవరపెట్టే వరుస హత్యల నేపథ్యంలో ఈ టీజర్ మొదలైంది. హంతకుల్ని పట్టుకోవడంలో పోలీసులు విఫలం అవుతున్నారు. చివరి ప్రయత్నంలో టెర్రిఫిక్, బ్రూటల్ ఇన్వెస్టిగేటర్ అర్జున్ సర్కార్‌ని పోలీసులు ఆశ్రయించారు. ఇలా ఆద్యంతం ఉత్కంఠగా టీజర్ సాగింది.

ఇందులో నాని అర్జున్ సర్కార్‌గా అత్యంత శక్తిమంతమైన పాత్రలో కనిపిస్తారని, కఠినత్వానికీ, కనికరం లేని తత్వానికి ప్రతీకగా ఆయన పాత్ర సాగుతుందని మేకర్స్ చెబుతున్నారు. టీజర్‌లో ఓ నేరస్థుడ్ని కసిగా పొడిచి, కత్తిని పైకి లాగడం.. ఆ రక్తం రూఫ్‌పై చిమ్మడం ఆ పాత్ర క్రూరత్వాన్ని వెల్లడిస్తున్నది. శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జె.మేయర్, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, నిర్మాణం: వాల్ పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్.



# సరసర వచ్చినాడు చిచ్చరపిడుగంటివాడు

. అగ్ర హీరో పవన్‌కల్యాణ్ నటిస్తున్న తొలి జానపద చిత్రం 'హరిహర వీరమల్లు'. చారిత్రాత్మక పాత్రలతో కూడిన ఈ ఫిక్షన్ డ్రామాలోని కొంతభాగాన్ని క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి ఈ సినిమాకు దర్శకుడు జ్యోతికృష్ణ.

అగ్ర హీరో పవన్‌కల్యాణ్ నటిస్తున్న తొలి జానపద చిత్రం 'హరిహర వీరమల్లు'. చారిత్రాత్మక పాత్రలతో కూడిన ఈ ఫిక్షన్ డ్రామాలోని కొంతభాగాన్ని క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి ఈ సినిమాకు దర్శకుడు జ్యోతికృష్ణ. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా పానిండియా స్థాయిలో విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా సోమవారం ఈ సినిమాలోని రెండో పాటను విడుదల చేశారు.

%'కొరకొర మీసాలతో కొదమ కొదమ అడుగులతో.. కొంటె కొంటె చెణుకులతో.. కొలిమి లాంటి మగటిమితో.. సరసర వచ్చినాడు చిచ్చరపిడుగంటివాడు.. ఏదో ఏదో తలచినాడు.. ఎవ్వరినో వెతికినాడు.. ఎవరంట.. ఎవరంట..' అనే కోరస్‌తో ఈ పాట మొదలైంది.. 'కొండపల్లి ఎండిబొమ్మా.. కోలకళ్లతో చూసిందమ్మా.. తీయతియ్యని తేనెలకొమ్మా.. తీయని తెరలే తీసిందమ్మా.. వజ్రాల జిలుగులున్నా.. రత్నాల ఎలుగులున్నా.. కెంపుల్లా ఒంపులున్నా.. మొహరీల మెరుపులున్నా.. నా పైడి గుండెల్లోన యేడి పుట్టించీ.. మరిగించి మరిగించి.. కరిగించి కరిగించి.. కొల్లగొట్టి నాదిరో.. కొల్లా గొట్టి నాదిరో..' అంటూ జానపద శైలి సాహిత్యంతో, మాస్ మెచ్చే బీట్‌తో పాట సాగింది.

చంద్రబోస్ రాసిన ఈ పాటను ఎం.ఎం.కీరవాణి స్వరపరచగా, మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా ఆలపించారు. ఇది పానిండియా సినిమా కావడంతో వివిధ భాషల్లో వివిధ గాయనీగాయకులు ఈ పాటను పాడగా, తమిళంలో పా.విజయ్, మలయాళంలో మంకొంబు గోపాలకృష్ణన్, కన్నడంలో వరదరాజ్, హిందీలో అబ్బాస్ టైరేవాలా సాహిత్యం అందించారు. పవన్‌కల్యాణ్, నిధి అగర్వాల్‌పై చిత్రీకరించిన ఈ పాట అభిమానుల్ని అలరించేలా కలర్‌ఫుల్‌గా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. అనసూయ భరద్వాజ్, పూజిత పొన్నాడ నృత్యాలు ఈ పాటకు అదనపు ఆకర్షణ. 17వ శతాబ్దపు మొగల్ సామ్రాజ్య నేపథ్యంలో భారీ ఫిక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రాబిన్‌హుడ్ తరహా పాత్రలో పవన్‌కల్యాణ్ కనిపిస్తారు. బాబీ డియోల్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వి.ఎస్, సమర్పణ: ఏ.ఎం.రత్నం.

# నోటితో విసిరి.. చేతులతో ఏరుకునేదేంటి?

సందేశం, వినోదం కలగలిపిన కథాంశంతో రూపొందుతోన్న చిత్రం 'అనగనగా'. సుమంత్ లీడ్‌రోల్ పోషిస్తున్నారు. కాజల్ చౌదరి కథానాయిక. సన్నీ సంజయ్ దర్శకుడు. రాకేశ్‌రెడ్డి గడ్డం, రుద్రా మదిరెడ్డి నిర్మాతలు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఉగాది కానుకగా ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కానుంది. ప్రమోషన్‌లో భాగంగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. ఈ టీజర్‌లో సుమంత్ ఉపాధ్యాయుడిగా కనిపించారు.

పిల్లలకు పాఠాలు ఎలా చెబితే అర్థమవుతాయో వివరిస్తూ ఆయన కనిపించారు. 'నోటితో విసిరి.. చేతులతో ఏరుకునేది ఏంటి?' అంటూ సుమంత్ సంధించిన పొడుపుకథ టీజర్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఈ సినిమాలో సుమంత్ క్లాస్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకుంటారని, కాజల్



చౌదరి, అవసరాల శ్రీనివాస్ పాత్రలు కూడా అలరిస్తాయని, మనసుల్ని హత్తుకునే కథాంశంతో దర్శకుడు సినిమాను మలిచారని నిర్మాతలు చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: పవన్ పప్పుల, సంగీతం: చందు రవి.

# సీక్వెల్‌గా 'డబుల్ మజాకా' చేస్తాం

'ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన పూర్తి వినోదాత్మక చిత్రం ఇది. ముఖ్యంగా ఇంటర్వెల్ ట్విస్ట్ అద్భుతంగా ఉంటుంది. అది సెకండాఫ్‌ని లీడ్ చేస్తుంది. అదే సినిమాకి హైలైట్. సందీప్‌కిషన్, రావురమేష్ సీన్స్ ఆడియన్స్‌ని ఓ రేంజ్‌లో నవ్విస్తాయి. అలాగే సందీప్, రీతూ లవ్‌స్టోరీ, రావురమేష్, అన్షూ లవ్ ట్రాక్ కూడా బాగా అలరిస్తాయి. ఇది సందీప్‌కి 'భైరవకోన' కంటే బెటర్ సినిమా అవుతుంది.' అని నిర్మాత రాజేష్ దండా నమ్మకం వ్యక్తం చేశారు.

సందీప్‌కిషన్ కథానాయకుడిగా, నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో ఆయన నిర్మించిన చిత్రం 'మజాకా'. రావురమేష్ కీలక పాత్ర పోషించిన ఈ చిత్రంలో రీతూవర్మ, అన్షూ కథానాయికలు. మహాశివరాత్రి కానుకగా రేపే సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం రాజేష్ దండా విలేకరులతో ముచ్చటించారు. 'ఒక సెలబ్రేషన్ వైబ్ ఉన్న సినిమా ఇది. అందుకే 'మజాకా' అనే టైటిల్ పెట్టాం.



దర్శకుడు నక్కిన త్రినాథరావుతో పనిచేయడం గొప్ప అనుభవం. సినిమాను అద్భుతంగా తీశారాయన. ఆయనతో మరో సినిమా చేస్తాం. ఇదే సినిమాకు సీక్వెల్ చేయాలని ఉంది. అందుకే ఎండింగ్‌లో 'డబుల్ మజాకా' అని టైటిల్ కూడా వేశాం.' అని తెలిపారు రాజేష్ దండా.

'తండ్రీకొడుకు మాత్రమే ఉండే ఓ ఇల్లు. ఎలాగైనా ఆ ఇంట్లో ఓ ఫ్యామిలీ ఫొటో పెట్టుకోవాలి. ఇదీ ఆ తండ్రీకొడుకుల తపన. ఇలాంటి బ్యూటిఫుల్ ఎమోషన్‌తో ఆద్యంతం కామెడీగా సినిమా సాగుతుంది. కొందరు శ్రేయోభిలాషులకు సినిమా చూపించాం. అందరూ బావుందని చెప్పారు. నేనేదైతే నమ్మానో అది కచ్చితంగా వర్కవుట్ అవుతుంది.' అని రాజేష్ దండా నమ్మకంగా చెప్పారు.

# ఈ నడుము నొప్పి ఎందుకు?



నా వయసు 37 సంవత్సరాలు. తొలిసారి గర్భం ధరించాను. సహజ గర్భమే. నెల తప్పి 20 రోజులు అయింది. అయితే బాగా నడుము నొప్పి వస్తున్నది. తొలి రోజుల్లో ఇలా జరగడం సహజమేనా. ఇలా నొప్పి ఎందుకు వస్తుంది. తొమ్మిది నెలలూ ఉంటుందా?

సాధారణంగా నెల తప్పగానే నడుము నొప్పి రావడం జరగదు. మీ విషయంలో ఇలా ఎందుకు అయింది అన్నదానికి కొన్ని పరీక్షలు చేస్తే తప్ప తేల్చలేం. ఇందుకోసం మంచి గైనకాలజిస్టుని సంప్రదించండి. బీపీ, షుగర్, థైరాయిడ్, పీసీఓఎస్‌లాంటి వాటికి సంబంధించిన పరీక్షలు చేస్తారు. అలాగే ఆస్టియోపోరోసిస్ ఏమైనా ఉందా నిర్ధారించుకోవాలి.

37 సంవత్సరాలకు తొలి గర్భం అంటున్నారు. ఎందుకు ఆలస్యం అయింది, ఇంతకు ముందు ఏమైనా మందులు వాడారా అన్నది తెలియాలి. బరువు ఎక్కువగా ఉన్నారా, ఎత్తుకు సరిపడా ఉన్నారా అన్నదీ చూసుకోవాలి. వీటి ఫలితాల ఆధారంగా మీ నొప్పికి కారణాలు తెలియవచ్చు. ఈ సమయంలో మీరు నొప్పి మాత్రలు మాత్రం వేసుకోకూడదు.

అలాగే గర్భం ఆలస్యం అయింది కాబట్టి, పిండం ఆరోగ్యం గురించి తెలుసుకునేందు జెనెటిక్ టెస్ట్ అని చేస్తారు. అది చేయించుకోండి. ఇక, మీ నొప్పి గర్భధారణ సమయం అంతా ఉంటుందా అన్నది ఇప్పుడే చెప్పడం కష్టం.

# ప్రేవుల ఆరోగ్యం మెరుగుపడేందుకు గట్ హెల్త్ డ్రింక్స్

ప్రేవుల ఆరోగ్యం మెరుగుపరచడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. గట్ హెల్త్‌కు కొన్ని డ్రింక్స్ అద్భుతంగా పనిచేస్తాయని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఫైబర్, ప్రొబయాటిక్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ పదార్థాలతో కూడిన ఆహారం ప్రేవుల్లో మంచి



బ్యాక్టీరియాను ప్రేరేపిస్తుంది. ఇలాంటి ఆహారం జీర్ణక్రియలు సజావుగా సాగేందుకు, పోషకాలను శరీరం గ్రహించేందుకు, రోగనిరోధక వ్యవస్థ చురుకుగా ఉండేందుకు అవసరం.

ప్రేవుల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు తీసుకునే ఆహారంతో జీవక్రియలు సవ్యంగా ఉండటంతో పాటు, కడుపుబ్బరం, వికారం వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలోనూ ఈ పానీయాలు అద్భుతంగా పనిచేస్తాయి. సులభంగా తయారుచేసుకునే వీలున్న ఈ గట్ ఫ్రెండ్లీ డ్రింక్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే మేలు.

ఈ పానీయాల్లో జింజర్ టీ అద్భుతంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, డైజెస్టివ్ ప్రాపర్టీలు అధికంగా ఉండే అల్లం టీలో జింజరాల్ అనే పదార్థం జీర్ణ క్రియను పెంపొందించే ఎంజైమ్‌లను ప్రేరేపిస్తుంది. తరచూ అల్లం టీ తీసుకోవడంతో ద్వారా గ్యాస్, కడుపుబ్బరం, వికారం వంటి సమస్యలను నియంత్రించవచ్చు. గట్ ఫ్రెండ్లీ డ్రింక్‌లను పరిశీలిద్దాం..

జింజర్ టీ

పెప్పర్‌మెంట్ టీ

యాపిల్ సైడర్ వెనిగర్ డ్రింక్

అలోవెరా జ్యూస్

టర్మరిక్ లాట్టె

# గర్భిణులు పొగ తాగితే ఇన్ని అనర్థాలు ఉన్నాయా?



ఆధునికత పేరుతో ఆడవాళ్లు కూడా ధూమపానం చేస్తున్నారు. ఈ అలవాటు ఎవరికైనా అనారోగ్యకరమే! అయితే, ఇది గర్భిణులపై తీవ్ర ప్రభావం చూపుతుందని చైనాకు చెందిన ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తున్నది. తాజాగా నిర్వహించిన ఓ సర్వేలో ధూమపానం వల్ల గర్భిణులకు కలిగే అనర్థాలను వెల్లడించింది.

సిగరెట్ పొగలో దాదాపు నాలుగు వేల రకాల రసాయనాలు ఉంటాయి. అవి గర్భిణుల రక్తంలో కలిసిపోయి.. ప్లాసెంటా ద్వారా కడుపులోని పిండాన్ని చేరుతాయి. అలా.. శిశువు ఎదుగుదలకు, మానసిక అభివృద్ధికీ తీవ్రమైన ఆటంకాలను కలిగిస్తాయి. అంతేకాదు.. ఇందులోని కొన్ని రసాయనాలు తల్లి హృదయ స్పందనల రేటుపై ప్రభావం చూపుతాయి. దానివల్ల కాన్పు సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

ముందునుంచే ఈ అలవాటు ఉండి, గర్భధారణ తర్వాత మానేసినా.. 27 శాతం మందికి ఈ సమస్య వచ్చే అవకాశం ఉంటుందట. అదే ప్రెగ్నెన్సీ సమయంలోనూ ధూమపానం చేస్తే.. ముప్పు అవకాశం 31 శాతం నుంచి 32 శాతం వరకు ఉంటుందని సర్వే చెబుతున్నది. పని ఒత్తిడిలోనో.. ఇంకేదో టెన్షన్‌లోనో రోజులో ఒక్క సిగరెట్ తాగినా.. పుట్టబోయే పిల్లలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని సర్వేకారులు చెబుతున్నారు. అందుకే తల్లితోపాటు పుట్టబోయే బిడ్డకూడా ఆరోగ్యంగా ఉండాలి అనుకుంటే.. స్మోకింగ్ తక్షణం మానేయాలని సర్వే సారాంశం.

# చిన్నారుల నవ్వులు చిరకాలం ఉండాలంటే?

చాలామంది తల్లిదండ్రులకు తమ పిల్లల నోటి ఆరోగ్యం గురించి ఆందోళన ఉంటుంది. చిన్నారులకు ఎప్పుడు బ్రషింగ్ మొదలుపెట్టాలి, ఏ టూత్‌పేస్ట్ వాడాలి, వాళ్ల నోటి ఆరోగ్యం గురించి ఎలా శ్రద్ధ చూపాలి? అనే సందేహాలు సహజంగానే ఉంటాయి. వాటిని నివృత్తి చేసుకుందాం!

చాలామంది పిల్లలకు దంతాలు వచ్చాకే నోటి ఆరోగ్యం పట్టించుకోవాలనే భావనలో తల్లిదండ్రులు ఉంటారు. కానీ దంతాలు రాకముందు నుంచే నోరు శుభ్రం చేయడం మొదలుపెట్టాలి.

చిట్టి చిగుళ్ల రక్షణ



ఆరు నెలలు వచ్చేటప్పటికి శిశువులు ఘనాహారం తినడం మొదలుపెట్టేస్తారు. కాబట్టి ఈ సమయం నుంచి చిగుళ్లను శుభ్రపర్చడం ఆరంభించాలి. దంతాలు లేనప్పటికీ ఆహార పదార్థాలు చిగుళ్లలో ఇరుక్కుపోతాయి. దీంతో ఆయా ప్రదేశాల్లో బ్యాక్టీరియా పెరుగుతుంది. అయితే, ఈ దశలో సాధారణ బ్రష్ వాడకూడదు. మృదువుగా, సాగుదలతో ఉండే సిలికోన్ ఫింగర్ బ్రష్‌ను ఉపయోగించి పిల్లల చిగుళ్లను సున్నితంగా

శుభ్రంచేయాలి.

మస్లిన్ గుడ్డతోనూ

ఫింగర్ బ్రష్ అసౌకర్యంగా అనిపిస్తే తెల్లటి మస్లిన్ గుడ్డను కూడా వాడొచ్చు. ముందుగా స్వచ్ఛమైన నీళ్లలో మీ వేలిని శుభ్రం చేసుకోవాలి. దానికి మస్లిన్ గుడ్డను చుట్టుకోవాలి. శిశువులు తిన్న తర్వాత ప్రతీసారి మస్లిన్‌తో వాళ్ల నోరు శుభ్రం చేయాలి. పిల్లలకు మూడు నాలుగు దంతాలు వచ్చేవరకు ఈ విధానం మంచిది.

టూత్‌పేస్ట్ వాడకం

దంతాలు వస్తున్న దశలోనే టూత్‌బ్రష్, టూత్‌పేస్ట్ పరిచయం చేయాలి. పిల్లలకు ప్రత్యేకించిన చిన్న టూత్‌బ్రష్ వాడాలి. ఇక టూత్‌పేస్ట్ విషయంలో అయితే, జీరో పీపీఎం ఫ్లోరైడ్ ఉన్నది ఎంచుకోవాలి. పరిమాణం విషయానికి వస్తే బియ్యం గింజంత సరిపోతుంది. అదే రెండు నుంచి ఆరేండ్ల పిల్లలకైతే 500 పీపీఎం ఫ్లోరైడ్ ఉన్నది ఎంచుకోవాలి. వీరికి బటానీ గింజంత ప్రమాణంలో పేస్టు తీసుకోవాలి. ఇది చిన్నారుల దంతాలు క్యావిటీస్ బారినపడకుండా కాపాడుతుంది.

మిశ్రమ దంతాల దశ

ఆరేళ్లు వచ్చేటప్పటికి పిల్లల్లో పాలదంతాలు ఊడిపోయి శాశ్వత దంతాలు వస్తుంటాయి. దీన్నే మిశ్రమ దంతాల దశ అంటారు. ఈ దశలో దంతాలను క్యావిటీల బారినపడకుండా సంరక్షించుకోవాలి. కాబట్టి, దంతాల ఆరోగ్యం కోసం 1000 పీపీఎం ఫ్లోరైడ్ ఉన్న టూత్‌పేస్ట్ వాడాల్సి ఉంటుంది.

టీనేజీ%ూ% ఆ తర్వాత

పిల్లలకు 12 ఏండ్లు నిండగానే పెద్దలు వాడే టూత్‌పేస్ట్‌కు మారిపోవాలి. 1000 పీపీఎం ఫ్లోరైడ్ టూత్‌పేస్ట్‌ను వాడాలి. ఇక పేస్ట్ పరిమాణం బ్రష్ వరకు తీసుకోవచ్చు. రోజుకు రెండుసార్లు రెండు నిమిషాలపాటు బ్రషింగ్ చేసే అలవాటును ప్రోత్సహించాలి. రెండో బ్రషింగ్ పడుకునే ముందు చేసుకోవడం మంచిది.

రెగ్యులర్ చెకప్స్

పిల్లల నోటి ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా దంతాల పరీక్ష చేయించాలి. దంత వైద్యులు పిల్లల దంతాలను సరైన పద్ధతిలో శుభ్రపరచడం, ఫ్లోరైడ్ ట్రీట్‌మెంట్, అవసరమైన సూచనలు ఇవ్వడం లాంటివి చేస్తారు. ఇలా పిల్లల రోజువారీ జీవితంలో నోరు, దంతాల సంరక్షణ వాళ్ల చిన్నతనంలోనే భాగం చేస్తే జీవితకాలంపాటు వారి చిరునవ్వులకు పునాది వేసినవాళ్లవుతామని గుర్తుంచుకోవాలి.

# ఈ డైట్‌తో మలబద్ధకానికి చెక్

ఆధునిక జీవితంలో ఇవాళ వయసుతో సంబంధం లేకుండాఎంతోమంది మలబద్ధకంతో బాధపడుతున్నారు. ప్రతిరోజూ విరేచనం సాఫీగా కాకుంటే అది మానసిక ఒత్తిడికీ దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొందరికి వైద్య చికిత్స కూడా అవసరమవతుండగా, ఆహార అలవాట్లలో మార్పులతో మలబద్ధకాన్ని నివారించవచ్చని సూచిస్తున్నారు.

ప్రముఖ న్యూట్రిషనిస్ట్ మామి అగర్వాల్ మలబద్ధకానికి చెక్ పెట్టేందుకు అనువైన ఆహారాలను ఇన్‌స్టాగ్రాం పోస్ట్‌లో వివరించారు. నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో సుఖ విరేచనం సాధ్యమవుతుందని ఈ పోస్ట్‌లో ఆమె రాసుకొచ్చారు. తాను సూచించిన ఆహారాన్ని ప్రయత్నిస్తే మీరిక మలబద్ధకాన్ని మరచిపోవచ్చని ఆమె తన పోస్ట్‌కు క్యాప్షన్ ఇచ్చారు.

మలబద్ధకాన్ని నివారించేందుకు ఎండు ద్రాక్షను మించింది లేదని ఈ స్మాల్ ఫ్రూట్స్ ఫైబర్‌తో నిండి జీర్ణక్రియ సాఫీగా సాగేందుకు సహకరిస్తాయని ఆమె చెబుతున్నారు. ఇందులో ఉండే సార్బిటాల్, ఫెనోలిక్ పదార్ధాలు గ్యాస్ట్రోఇంటెస్టినల్‌కు సహకరిస్తాయి. ఇక యాంటీఆక్సిడెంట్స్, ఫైబర్ పుష్కలంగా ఉండే చియా సీడ్స్ జీర్ణక్రియకు అద్భుతంగా పనిచేస్తుంది. ప్రేవుల్లో వాపును ఇవి



నివారించడంలో ఉపకరిస్తాయి. మలబద్ధకాన్ని నివారించే ఆహార పదార్ధాలివే.. ఎండు ద్రాక్షచియా సీడ్స్‌డేట్స్‌జిఅలోవిర జ్యూస్‌దాల్చిన చెక్క టీ

# గర్భిణులకు డెంగీ గండం.. నిర్లక్ష్యం చేస్తే ఇద్దరికీ ప్రమాదకరమే!

వర్షకాలం వచ్చిందంటే చాలు డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలు ప్రబలుతుంటాయి. అయితే, ఇతర జ్వరాలకంటే డెంగీ పేరు వినగానే ఆందోళన ఎక్కువగా కలుగుతుంది. నిజానికి డెంగీ సాధారణ సింప్టమాటిక్ ట్రీట్‌మెంట్‌తోనే నయమవుతుంది. కానీ, చికిత్స సకాలంలో అందించాల్సి ఉంటుంది. ఇకపోతే పిల్లలు, పెద్దలకు డెంగీ వస్తేనే తెగ భయపడిపోతాం. అలాంటిది గర్భిణులకు వస్తే పరిస్థితి ఏంటనేది మరింత కంగారుపెట్టే అంశం. డెంగీ బారినపడ్డప్పుడు గర్భిణులు సాధారణ రోగుల్లా ఏవో కొన్ని మందులు వాడటానికి వీలుండదు. పూర్తిగా వైద్యుల పర్యవేక్షణలోనే చికిత్స తీసుకోవాలి. పైగా గర్భిణులకు డెంగీ సోకితే అది తల్లీ బిడ్డలు ఇద్దరికీ కొంచెం ప్రమాదకరమే. కాబట్టి, గర్భిణులకు డెంగీ జ్వరం రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఒకవేళ వస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయి, చికిత్స ఎలా తీసుకోవాలో అవగాహన ఉంటే మంచిది.

వానాకాలంలో సీజనల్ వ్యాధులతోపాటు డెంగీ, మలేరియా, డయేరియా తదితర రోగాలు జనాలను చుట్టేస్తుంటాయి. ప్రతి ఇంటినీ ఏదో ఒక సీజనల్ వ్యాధి పలకరిస్తుంది. వాస్తవానికి డెంగీ, డయేరియా మినహా ఇతర సీజనల్ వ్యాధులు అంత ప్రమాదకరం కాదు. డెంగీ, డయేరియా కూడా సకాలంలో సరైన చికిత్స తీసుకుంటే సాధారణ జ్వరాల్లానే తగ్గిపోతాయి. వీటికి ప్రత్యేక చికిత్స అంటూ ఏదీలేదు. డాక్టర్లను సంప్రదిస్తే వారు సింప్టమాటిక్ ట్రీట్‌మెంటే ఇస్తారు. కాకపోతే ఇది సాధారణ రోగుల విషయంలో మాత్రమే వర్తిస్తుంది. గర్భిణులకు మామూలు చికిత్స పనికిరాదు. డెంగీ, డయేరియా వంటి సీజనల్ వ్యాధులు గర్భిణులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. వీటిని ప్రారంభ దశలో గుర్తిస్తే సాధారణ చికిత్సతో నయం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే అది తల్లీ బిడ్డలు ఇద్దరికీ ప్రమాదకరమే.

ఇమ్యూనిటీ తగ్గుతుంది

మహిళలు గర్భం దాల్చడంతో వారిలో రోగ నిరోధక శక్తి (ఇమ్యూనిటీ) తగ్గిపోతుంది. దీనివల్ల వీరికి ఇన్ఫెక్షన్స్, సీజనల్ వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువ. అందుకే గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి. విటమిన్ సప్లిమెంట్లు తీసుకోవడం మంచిది. అంతేకాకుండా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా వానాకాలం, చలికాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువ. వర్షకాలంలో ఎక్కువగా దోమల కారణంగా డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలు వస్తుంటాయి. కాబట్టి, దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వీటికితోడు వానలో తడవకుండా, చల్లటి వాతావరణం విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

ఈ జ్వరాలు ప్రమాదకరం

గర్భిణులపై డెంగీ, డయేరియా, కామెర్లు వంటి సీజనల్ వ్యాధులు తీవ్ర ప్రభావం చూపుతాయి. ఇవి తల్లీబిడ్డలు ఇద్దరికీ ప్రమాదకరం. డెంగీ వల్ల రక్తంలో ప్లేట్‌లెట్స్ పడిపోతాయి. ప్రసవం సమయంలో ఇది చాలా ప్రమాదకరం.



Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy